ISSN-0971-8397

మాస్క్-అప్ ఇండియా

# యోజన

సంపుటి : 49 సంచిక : 11 అభివృద్ధి మాసపత్రిక సెప్టెంబర్, 2021 ₹ 22

## "నారీ శక్తి"

ప్రధాన వ్యాసం

### మహిళల పై హింసను ఎదిరించడం ఎలా: ఉత్తమ పద్ధతులు, వ్యూహాలు

డా. రంజన కుమారి

విశిష్ట వ్యాసం

### మానవ సమస్యగా రుతుస్రావం

అన్షు గుప్తా

ప్రత్యేక వ్యాసం

### స్వయం సహాయక బృందాలు

డాక్టర్ కె.కె. త్రిపాఠీ,

ప్రత్యేక వ్యాసం

### మహిళా క్రీడాకారులు: మానసిక అంశాలు

ప్రొఫెసర్ ఆర్. సుబ్రమణియన్








# ఆత్మనిర్భర్ నారీ శక్తి

'ఆత్మ నిర్భం నారీశక్తి సే సంవాద్'లో పాల్గొన్న ప్రధాని 'దీన దయాళ్ అంత్యోదయ యోజన- జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డీఏవై-ఎన్ఆర్ఎల్ఎం)'లో భాగమైన మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు / కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌తో ముచ్చటించారు. వాళ్ళను స్వయం సమృద్ధం చేయటానికి 4 లక్షల స్వయం సహాయాల బృందాలకు రూ. 1625 కోట్ల మేరకు మూలధన సహాయ నిధులు విడుదల చేశారు. ఇది కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖ వారి పిఎంఎఫ్ఎంఈ (సూక్ష్మ ఆహారశుద్ధి వ్యాపారాల లాంఛనీకరణ) కింద 7500 మంది స్వయం సహాయక బృంద సభ్యులకు రూ. 25 కోట్ల సీడ్ మనీ, ఎఐ మిషన్ కింద వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రోత్సాహకంగా రూ. 4.13 కోట్ల నిధులు కూడా విడుదల చేశారు. దేశవ్యాప్తంగా విజేతలైన మహిళా స్వయం సహాయక బృంద సభ్యుల విజయగాథల సంకలనాన్ని, వ్యవసాయ జీవనోపాధుల సార్వత్రీకరణ మీద ఒక కరదీపికను ప్రధాని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కరోనా సంక్షోభ సమయంలో మహిళా స్వయం సహాయక బృందాలు చేసిన ఎనలేని సేవలను ప్రధాని ప్రశంసించారు. మాస్కులు, శానిటైజర్ల తయారీలోనూ, ఆపన్నులకు ఆహారం అందిచటంలోనూ, అవగాహన పెంచటంలోనూ వారి అనితర సాధ్యమైన పాత్రను ప్రధాని ప్రస్తావించారు. మహిళలలో వ్యాపార దక్షత పెంచటానికి, ఆత్మ నిర్భర భారత్‌లో భాగస్వామ్యం మరింత పెంచటానికి వీలుగా 4 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించామన్నారు. స్వయం సహాయక బృందాలు, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన గ్రామీణ భారతంలో సరికొత్త విప్లవం తెచ్చాయన్నారు. ఈరోజు దేశంలో మొత్తం 42 కోట్ల జన్ ధన్ ఖాతాలుంటే, అందులో దాదాపు 55% మహిళలవే అన్నారు. బ్యాంకుల నుంచి సులభంగా అప్పు తీసుకోవటానికి వీలుగా ఖాతాలు తెరిపించామన్నారు.

(తరువాయి 59వ పేజీలో..)





మూలం : ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి : https://www.facebook.com/pages/Yojana-journal e-mail: yojanatelugu@gmail.com e-mail: yojana.telugu@nic.in

సెప్టెంబర్, 2021 సంపుటి : 49 సంచిక 11 యోజన

ఆనోభద్రా క్రతవోయస్తు విశ్వతః
(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)

1973 నుండి

సీనియర్ సంపాదకులు : పి. కృష్ణ వందన
ఎడిటర్ (ఇంగ్లీష్) : సుచిత చతుర్వేది
సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడుతున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం : రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూఢిల్లీ-110003. ఫోన్: 011-24362971.
ఈ-మెయిల్ : yojanace@gmail.com:
వెబ్ సైట్ : www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in

యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూఢిల్లీ-110003.
ప్రొడక్షన్ ఆఫీసర్ : డి.కె.సి. హృదయనాథ్

మా ప్రతినిధులు : అహ్మదాబాద్ : జాహ్నవి పటేల్; బెంగుళూరు : బి.కె. కిరణ్మయి; చెన్నై : సంజయ్ ఘోష్; గువహటి హీరామణి దాస్; హైదరాబాద్ : పి. కృష్ణ వందన; కొల్‌కత్తా : శ్రీమతి రమా మండల్; ముంబై : ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం : రాయ్‌చాకో; జలంధర్ : శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భుబనేశ్వర్ : గిరీష్ చంద్ర దాస్.

**సూచన :** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాసకర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు. వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.

ఈ పత్రికలో వచ్చే ప్రకటలలోని నిజనిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలో ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా :**
యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ. 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.

**నూతన చందాలు, రెన్యూవల్, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూం.నం. 205, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 80. ఫోన్ 040-29550352 లేదా**
**ఈ-మెయిల్ : yojanatelugu@gmail.com; www.pdjucir@gmail.com**

## ఈ సంచికలో...


1. మహిళల పై హింసను ఎదిరించడం ఎలా: ఉత్తమ పద్ధతులు, వ్యూహాలు 5
   - డా. రంజన కుమారి
2. మానవ సమస్యగా రుతుస్రావం 10
   - అన్ను గుప్తా
3. స్వయం సహాయక బృందాలు 15
   - డాక్టర్ కె. కె. త్రిపాఠీ,
   - డాక్టర్ ఎస్.కె. వాద్కర్
4. మహిళా క్రీడాకారులు : మానసిక అంశాలు 20
   - ప్రొఫెసర్ ఆర్. సుబ్రమణియన్,
   - డాక్టర్ సి. కుబేంద్రన్,
   - డాక్టర్ ఎ. జయచిత్ర
5. వాస్తవ అనుభవాలు 23
   - అంజలి ఠాకూర్
6. ఎంఎస్ఎంఇల్లో మహిళలు 26
   - ఫియాజ్ అస్కరి
7. విజ్ఞాన విపంచి 27
8. స్వాతంత్ర్య సమర యోధురాలు... దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ 29
9. 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు' 30
10. మీకు తెలుసా? 32
11. బొమ్మల పరిశ్రమలో మహిళలు 33
    - రాయ్ సేన్ గుప్తా
12. వక్షోజాల కేన్సర్ పరీక్ష ఆవిష్కరణ 36
    - నిమిష్ కపూర్
13. యూనిఫాం సర్వీసులలో మహిళలు 39
    - రేఖా నంబియార్
14. మెరుగైన ప్రజా సేవకు సమర్థులైన అధికారులు 43
    - అమితాబ్ ఖరే
15. మహిళలకు 'న్యాయ' సాధికారత 46
    - డాక్టర్ సుభాష్ శర్మ
16. బాలికల సంరక్షణ 49
    - దీప్‌శిఖ సింగ్
17. బాలికల రక్షణ 53
    - డా॥ బొల్లేపల్లి సుదక్షణ
18. తెలంగాణం 57
19. వర్షపు నీటిని ఒడిసి పట్టండి 58
    - ఖూన్సీ రాణి


**పేజీల సంఖ్య : 60**

**Sales Emporia :** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi- 110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 201, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur- 400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone: 033- 22486696). Chennai: 'A' Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt.Press-695 001 (Phone: 0471- 2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, 'F' Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone: 080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: 4-C, Neptune Tower, 4th Floor, Nehru Bridge Corner, Ashram Road, Ahmadabad-380 009, (Phone: 079-26588669). Guwahati; House No. 4, Pension Para Road-781 003 (Phone: 030-2665090).



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad


ISSN : 0971-8729

యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

# మహిళాభివృద్ధికి అనుకూల పరిస్థితులు




యోజన ప్రస్తుత సంచిక కోసం వ్యాసం రాయాలని కోరుతూ ఓ మహిళా వ్యాసకర్తను కలిసినప్పుడు తనవృత్తి గురించి వివరించారు. మహిళ అయినప్పటికీ వృత్తిపరంగా సమర్ధవంతంగా విధులను నిర్వహించగలుగుతున్నానని సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణంగా మహిళలు తమ శక్తిసామర్ధ్యాలను 'నిరూపించుకోవాలనే' తపన కొద్దీ ఉద్యోగాలను ఎంపిక చేసుకోరు. మహిళలు ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ, పురుషులతో సమానంగా తమ ప్రతిభా సామర్ధ్యాలను, నైపుణ్యాలను ప్రదర్శిస్తుంటారు. కొన్ని వృత్తులను కేవలం పురుషులకు మాత్రమే ప్రత్యేకించడం వివక్షతో కూడుకున్నది. మరికొన్ని ఉద్యోగాలలో పురుషులకంటే మహిళలే ఎక్కువగా రాణిస్తారని భావించడం కూడా వివక్షపూరితమైనదే. అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, లేక పురుషులకన్నా మహిళలే గొప్ప అని రుజువు చేయాలనుకోవడం వంటివి మానవతావాదం, మహిళావాదంపై చర్చకు దారి తీస్తుంటాయి.

ఆడ శిశువును పుట్టుకలోనే తుంచేయాలనే దుర్మార్గపు ఆలోచనలు, బాలికలకు పౌష్టికాహారం అందకుండా చూడడం, ఆడపిల్లలను బడికి వెళ్లకుండా చేయడం లేదా అర్ధాంతరంగా చదువు మాన్పించడం, ఉన్నత విద్యనభ్యసించకుండా చేయడం, వాళ్లకిష్టమైన వృత్తిని చేపట్టకుండా నివారించడం, పురుషులతో సమానంగా జీవనం కొనసాగించడాన్ని అనుమతించకపోతే సమానత్వం ఎలా సాధ్యపడుతుంది? పైన తెలిపిన అంశాలలో వేటినైనా విస్మరిస్తే, మహిళలు సమాజంలో సమాన భాగస్వామ్యాన్ని కోల్పోవడం ఖాయం. అటువంటప్పుడు సమాజంలోని బలహీనవర్గాలకు సహాయం అందిస్తున్న మాదిరిగానే మహిళలకు కూడా 'సాధికారత కల్పించడం' అనివార్యమవుతుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, మహిళ అబలకాదు, కేవలం మనబలహీనమైన ఆలోచనల వల్ల మాత్రమే ఇలా జరుగుతోంది. పితృస్వామ్య వ్యవస్థలో లింగ అసమానత్వం సాధారణమైనప్పుడు, మహిళలు లింగ వివక్షకు గురైనప్పుడు వారిని కాపాడడానికి న్యాయపరమైన, సంస్థాగతమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం తప్పనిసరి అవుతుంది. మహిళలపై హింసకు పాల్పడే వారిని ఎదుర్కోవడానికి, మహిళల హక్కుల రక్షణకు, వారి గౌరవాన్ని, జీవనోపాధులను పరిరక్షించడానికి బలమైన వ్యవస్థ ఎంతో అవసరం.

పేదరికాన్ని పారద్రోలి మెరుగైన జీవితాన్ని సాధించాలనే లక్ష్యంతో క్రీడలను ఎంపిక చేసుకున్నామని ఇటీవల జరిగిన ఒలింపిక్ క్రీడా పోటీలలో పాల్గొన్న పలువురు మహిళాక్రీడాకారులు తెలియజేశారు. పతకాలను సాధించడంకన్నా మానసిక ఆరోగ్యమే తమకు ముఖ్యమని పలువురు మహిళా క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వాళ్ళ పడ్డకష్టాలకు గుర్తింపు లభించడంతో పాటు, జీవితంలో కఠినమైన నిర్ణయాలను తీసుకోవడం కూడా వారికున్న సాధికారతను తెలియజేస్తోంది. క్రీడా పోటీలలో ఎల్లప్పుడూ విజయం సాధించడమే కాదు, ఓటమిపాలైన ప్రతిసారి తిరిగి పుంజుకోవడం, మరింత పట్టుదలతో ముందుకు సాగడం గొప్పవిషయం. మహిళా క్రీడాకారులు నేర్చుకున్న ఈ పాఠాలు ఇతర వృత్తులలోని మహిళలకు ఆదర్శంగా నిలుస్తాయి.

మహిళలు వివిధ రంగాలలో సాధిస్తున్న విజయాలను వివరించాలనే లక్ష్యంతో యోజన ప్రస్తుత సంచిక మీముందుకు వచ్చింది. కరోనా మహమ్మారి చుట్టుముట్టిన ప్రస్తుత పరిస్థితులలో సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, పని ప్రదేశంలో వాళ్ళుపడుతున్న ఇబ్బందులను పేర్కొనడం జరిగింది. రుతుస్రావం సమయాలలో మహిళలకు కనీస అవసరాలైన పారిశుద్ధ్యం కల్పించడం వంటి సాధారణ అంశాలపై చర్చించాం. దీనిని 'కేవలం మహిళల సమస్య'గా మాత్రమే చూడకుండా మనుషుల సమస్యగా పరిష్కారించవలసిన అవసరమున్నది. మహిళలకు భద్రత, రక్షణ వంటి ప్రాథమిక అవసరాలను కల్పిస్తే వారు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతారు. దురదృష్టకర విషయమేమిటంటే, ఇప్పుడు అన్ని చోట్లా లింగవివక్ష నెలకొన్నది. అసంఘటిత రంగం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వేతనాలలో వ్యత్యాసం గురించి కానీయండి, ప్రసూతి సెలవులపై వెళ్లే మహిళల గురించి గానీ, లేదా పుట్టబోయే బిడ్డ సంరక్షణ కోసం పెట్టే సెలవుల గురించి ఇంటర్వ్యూలలో అడిగే ప్రశ్నలు వంటివి ఎన్నో అంశాలున్నాయి. ఇటువంటి పరిస్థితులలో, సమాన అవకాశాలను కల్పించడానికి తీసుకోవలసిన చర్యల గురించి మన విధానకర్తలు ఆలోచించవలసిన అవసరమున్నది. ఈ దిశగా మనవ్యవస్థలో ఎటు నుండి అయినా ఏచిన్నప్రోత్సాహం, మద్దతు లభించినా మహిళల వృద్ధి, సంక్షేమానికి అది ఎంతో దోహదపడుతుంది. ■



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



ప్రధాన వ్యాసం

# మహిళల పై హింసను ఎదిరించడం ఎలా: ఉత్తమ పద్ధతులు, వ్యూహాలు

డా. రంజన కుమారి

**లింగ వివక్ష, అసమానత్వం భారత దేశం అంతటా ఉన్నది. వందల, వేల మంది మహిళలు, కుటుంబంలో సమాజంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అసమానతలకు గురవుతున్నారు. ప్రస్తుతం ప్రపంచం అంతటా వ్యాపించిన కొవిడ్ మహమ్మారి ప్రభావం, అందరికంటే మహిళల మీదనే ఎక్కువగా ఉంది. కుటుంబ హింస(డొమెస్టిక్ వయోలెన్స్ – డీవీ), సన్నిహిత భాగస్వామి హింస (ఇంటిమేట్ పార్టనర్ వయోలెన్స్ –ఐపీవీ), లైంగిక, లింగ ఆధారిత హింస (సెక్సువల్ , జెండర్ – బేస్డ్ వయోలెన్స్ –ఎస్‌జీబీవీ), కొవిడ్ కాలంలో అన్నిరకాల హింసలు పెరిగాయి. అలాగే, ఆడ పిల్లలను చదువుకు దూరం చేయడం, బాల్య/ ముందస్తు వివాహాలు పెరిగాయి. అలాగే, ఆర్థిక సమస్యలు, ఉద్యోగ, ఉపాధి కోల్పోవడం, మహిళల కార్య క్షేత్రంలో పురుషుల ప్రవేశం, వర్క్ ఫ్రమ్ హోమ్ కారణంగా రెట్టింపైన పని గంటల భారం, కుటుంబ సంరక్షణ, ఇంటి పని ఇలా ఇదీ అదీ అని కాదు, అన్ని విధాల మహిళలపై మహమ్మారి ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. మహిళల పై హింస (వీఏడబ్ల్యూ), ప్రపంచ జనాభాలో ఐదింట ఒక వంతు నివశించే దక్షిణ ఆసియా, అంతటా ఉన్నదే. పుట్టుకల నుంచి చావు వరకు మహిళల జీవితంలోని ప్రతి ఘట్టంలోనూ హింస ఎదురవుతోంది, ఎక్కడిక్కడ పొంచి ఉన్న ప్రమాదంగా ఆందోళనకు గురిచేస్తోంది.**

ఒక అంచనా ప్రకారం దక్షిణ ఆసియా మహిళలల్లో మూడింట ఒక వంతు మంది మహిళలు తమ జీవితం పొడుగునా హింసకు గురవుతూనే ఉన్నారు. కుటుంబ వ్యవస్థ, విస్తృత సామాజిక, ఆర్థిక వ్యవస్థ, కుల, మత ఆచార సంప్రదాయాలలో మహిళ పై హింస, ఒక విధంగా వ్యవస్థీకృతం అయింది. ఇది వంచనతో కూడుకున్న హింస. మహిళలను అదుపులో ఉంచేందుకు సర్వామోదం పొందిన పద్ధతి. అందుకే చట్టాలను అమలు చేయ వలసిన సంస్థలు మహిళ పై జరిగే హింసను పట్టించుకోవు. చూసీ చూడనట్లు వదిలేస్తాయి. అలాగే, అధికారంలో ఉన్న వారు కూడా మహిళల పై హింసను మాములు వ్యవహారం గానే చూస్తున్నారు పట్టించుకోవడం లేదు.

ప్రతి ముగ్గురులో ఒక మహిళ (35) శాతం, అంటే ప్రపంచంలో ఒక బిలయన్ మందికి పైగా మహిళలకు తమ జీవిత కాలం అంటా ఎదో ఒక విధమైన హింసకు గురవుతున్నారు. కొవిడ్ 19 మహమ్మారి కాలంలో మహిళల పై హింస మరింతగా పెరిగింది. కోవిడ్ మహమ్మారి అన్ని జీవన రంగాలలో మహిళల పరిస్థితిని మరింతగా దుర్భరం చేసింది.

**మహిళల పై హింస నిర్వచనం**

మహిళల హత్యను మాత్రమే ఒకప్పుడు, మహిళల పై హింస (ఫెమిసైడ్) గా నిర్వచించారు. అయితే ఆ తర్వాత కాలంలో, ఒక మహిళ హత్యకు కేవలం ఆమె మహిళ కావడమే కారణం అయితే అలాంటి హత్యలను, మహిళల పై హింస, ఫెమిసైడ్ గా నిర్వచించారు. ఇలా చూసినప్పుడు, స్త్రీ ద్వేషం,ఈర్షలచే ప్రేరేపితమైన హింసను పెమిసైడ్' గా అర్థం చేసుకోవచ్చును. నేరానికి, బాధితురాలికి మధ్య లింగ సంబంధం విద్వేషం/ వ్యతిరేకత ఉన్నప్పుడు అది ఫెమిసైడ్ గా పేర్కొనవచ్చును. అంటే నేరానికి స్త్రీ ద్వేషమే ప్రేరణ, ప్రధాన కారణం అయినప్పుడు, అలాంటి చర్యను, మహిళల పట్ల హింస, ఫెమిసైడ్ గా పరిగణించవచ్చును. లైంగిక హింస, గృహ హింస, కుటుంబ హింస కారణంగా సంభవించే మరణాలు లేదా సంస్కృతీ, వ్యవస్థీకృత హింస కారణంగా సంభవించే మహిళా మరణాలు మొదలైన నేరలాను ఫెమిసైడ్'గా గుర్తించవచ్చు. **2020లో లాక్డౌన్ విధించిన తర్వాత మహిళలపై హింస నెలకు 1411 కేసుల నుంచి 2165కు, అంటే 53 శాతం పెరిగింది.** భారత దేశంలో కోవిడ్ మరణాల శాతం కూడా పురుషులలో కంటే మహిళలలోనే ఎక్కువగా ఉంది. పురుషులలో 2.9 శాతం మరణాలు సంభవిస్తే, మహిళలో కోవిడ్ మరణాలు 3.3 గా ఉన్నాయి. **గృహ హింస, పరువు హత్యలు, వరకట్నం మరణాలు, లింగ నిర్ధారణ, గర్భస్రావాలు, శిశు హత్యలు, గృహ హింస, చేతబడి వంటి చర్యలు అన్నీ కూడా భారత దేశం అంతటా మహిళలపై హింస, ఫెమిసైడ్ నిర్వచనం పరిధిలోకి వస్తాయి.** ఈ పేపర్'లో గృహ హింస, వరకట్న హత్యలు, లింగ నిర్ధారిత గర్భస్రావాలపై దృష్టిని కేంద్రీకరిస్తోంది.

---

రచయిత : డైరెక్టర్, సెంటర్ ఫర్ సోషల్ రీసెర్చ్, న్యూఢిల్లీ. వెబ్‌సైట్: www.csrindia.org, twitter:CSR_India



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

### గృహ హింస

భారత దేశం అంతటా, గృహ హింస ఉంది, అంతేకాదు, స్త్రీ, పురుషులు ఇద్దరూ కూడా కుటుంబ జీవనంలో గృహ హింస, ఒక భాగంగా, అది కూడా చట్టబద్ధమనే అంగీకరిస్తున్నారు. **దేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థలకు కేంద్ర బిందువుగా నిలిచే కుటుంబ వ్యవస్థకు భారతీయ సంస్కృతిలో చాలా ప్రాధాన్యత ఉంది. అయితే, చాలా వరకు మహిళలకు కుటుంబం సురక్షిత స్థావరం కాదు. సంరక్షణ కేంద్రమూ కాదు. విభిన్న వివక్షలకు కుటుంబం కేంద్ర బిందువుగా నిలుస్తోంది. మహిళలను అదుపులో ఉంచడం అనే పేరున, గృహ హింసకు సమాజం ఒక విధమైన ఆమోదం తెలుపుతోంది. చట్టబద్ధ నేరాన్ని, చట్టబద్ధమైన అభ్యంతరం లేని ఆచారంగా పరిగణిస్తోంది.** ఇటీవల దేశంలో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే, ప్రకారం, 15 సంవత్సరాలు నిండిన, 15-49 సంవత్సరాల వయసు గల మహిళలలో, 34 శాతం మంది ఏదో సందర్భంలో హింసకు గురయ్యారు. వివాహిత మహిళలలో 37 శాతం మంది హింసకు గురవుతున్నారని తేలింది. అలాగే, జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) నివేదిక ప్రకారం, లాక్‌డౌన్ సమయంలో గృహ హింస, సన్నిహిత భాగస్వామి హింసకు సంబంధించిన కేసులు రెట్టింపు అయ్యాయి. మహిళ పై జరిగే హింస, ముఖ్యంగా గృహ హింసకు సంబంధించి, సమోదయ్యే కేసుల సంఖ్య వాస్తవ సంఘటనల సంఖ్య కంటే చాలా తక్కువగా ఉంటుంది. మహిళలపై హింసకు సంబంధించిన కేసులో, 92.9 శాతం కేసులు కోర్టులలో పెండింగ్'లో ఉన్నాయి. భారత దేశంలో ప్రతి సంవత్సరం ఎంతమంది మహిళలు సన్నిహిత భాగస్వామ్య లేదా కుటుంబ సభ్యులు, బంధువుల చేతిలో హత్యకు గురవుతున్నారో ఎవరికీ తెలియదు. ఆ లెక్కలు ఎక్కడా లేవు. అయితే, నిస్సందేహంగా, మహిళలపై జరిగే హింసకు, మూలాధారం గృహ హింస అందులో సందేహం లేదు. అందుకే, మహిళా సంఘాల కార్యకర్తలు, మహిళల ఆత్మహత్యలకు సంబంధించిన కేసుల గురించి పోలీసుల స్పందన/ వివరణ కోరుతున్నారు. మహిళల ఆత్మహత్య కేసులలో, చాలావరకు కేసులను కుటుంబ సభ్యులు, పోలీసులు కప్పిపెడుతున్నారని, ఈ కారణంగా హత్యలు కూడా ఆత్మహత్యలుగా నమోదవుతున్నాయని మహిళా కార్యకర్తలు పేర్కొంటున్నారు.

### వరకట్న మరణాలు

వరకట్న వ్యవస్థ కూడా, మహిళల పట్ల వివక్షను మరింతగా పెంచి పోషిస్తోంది. భారత దేశంతో పాటుగా పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్ అంతటా విస్తరించిన వరకట్న వ్యవస్థ మహిళల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. **ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం భారత దేశంలో సగటున గంటకో వరకట్న మరణం సంభవిస్తోంది. ఆ విధంగా దేశంలో సంవత్సరానికి 7000 వరకట్న మరణాలు సంభవిస్తున్నాయి.** పెళ్ళికూతురు కుటుంబం, పెళ్లి కొడుకు కుటుంబానికి వరకట్నం పేరున నగదు, కానుకలు ఇవ్వడం ఒక సామాజిక ఆచారంగా వస్తోంది. నవ దంపతులు కొత్త కాపురం ఏర్పాటుకు సహాయ పడేందుకు అన్నట్లుగా మొదలైన వరకట్న వ్యవస్థ, రాను రాను వాణిజ్య వ్యాపకంగా మారిపోయింది. భారత దేశంలో వేళ్ళూనిన పితృస్వామ్య వ్యవస్థ, దానికి తోడు రోజురోజుకు పెరుగుతున్న ఆర్థిక అవసరాలు, వరకట్న వ్యవస్థను వాణిజ్య వ్యవస్థగా మార్చివేసింది. ఆ విధంగా సామాజిక - ఆర్థిక స్థోమత, మహిళల ఆర్థికంగా భర్తలపై ఆధారపడే స్థాయిని బట్టి, వరకట్నం నిర్ణయం జరుగుతోంది. వివాహం అయిన తర్వాత భర్త మరింత కట్నం డిమాండ్ చేయడం వలన లేదా వరకట్నం విషయంలో వారిలో అసంతృప్తి పెరగడం వలన మహిళలపై హింస పెరుగుతుంది. వరకట్నం చట్ట విరుద్ధం, ఇదొక నేరం అయినా దేశం అంతటా అమలవుతూనే ఉంది. అలాగే, దేశం అంతటా మహిళలపై వరకట్న సంబంధ హింస కొనసాగుతూనే ఉంది. వివాహ సమయానికి ఆడపిల్ల వయసు, ఆమె విద్యార్హతలు, మాస్ మీడియాలో ఆమెకు ఉన్న స్థాయి, సంబంధాలకు వరకట్న సంబంధ మరణాలకు మధ్య దగ్గర సంబంధం ఉంటుంది. భారత దేశంలో బాలికల అక్షరాస్యత శాతం తక్కువగా, బాల్య వివాహాల శాతం ఎక్కువగా, మాస్ మీడియా సంబంధాలు అంతగా లేని రాష్ట్రాలలో వరకట్న మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మహమ్మారి (కోవిడ్ - 19) కాలంలో బాల్య వివాహాలు, ముదస్తు వివాహాలు బాగా పెరిగి పోయాయి. లాక్డౌన్ కాలంలో 'చైల్డ్ లైన్' (CHILDLINE) (1098) సంస్థ సుమారు 898 బాల్య వివాహాలు ఆపివేసింది.

### లింగ నిర్ధారిత గర్భస్రావాలు

దక్షిణ ఆసియా అంతటా, ముఖ్యంగా భారత దేశంలో జరుగుతున్న లింగ నిర్ధారిత గర్భస్రావాలు,(అబార్షన్లు) ఈ ప్రాంతంలో పితృస్వామ్య వ్యవస్థ, స్త్రీ ద్వేషం, వివక్ష ఎంతగా వేళ్ళూనిందో తెలియచేస్తోంది. గర్భస్థ పిండం ఆడ పిండం అని తెలియగానే, ఆ కారణంగా పుట్టకుండానే, గర్భస్థ శిశువుని హతమార్చే అబార్షన్, కంటికి కనిపించని హేయాతి హేయమైన హింస. అయినా, దక్షిణ ఆసియా అంతటా లింగ నిర్ధారిత గర్భస్రావాలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. **భారత దేశంలో ప్రతి సంవత్సరం లింగ నిర్ధారణ గర్భస్రావాల కారణంగా, ఆరు లక్షల మంది ఆడ శిశువులు పుట్టకుండానే, పోతున్నారు. లింగ ఎంపిక గర్భస్రావాలు ఇలాగే కొనసాగితే, 2030 నాటికి, భారత దేశంలో పుట్టే ఆడపిల్లల సంఖ్య 6.8 మిలియన్ల మేర తగ్గుతుందని, పరిశోధకులు అంచనా వేస్తున్నారు.** గర్భస్థ పిండం లింగ నిర్ధారణ నదుపాయాలు మరింతగా అందుబాటులోకి రావడంతో, లింగ నిర్ధారణ పరీక్షలు పెరిగిపోయాయి. ఫలితంగా ఆడ



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పిండాల గర్భ స్రావాలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరిగిపోతున్నాయి. గత రెండు దశాబ్దాల కాలంలో 10 మిలియన్లకు పైగా గర్భస్థ పిండాలను గర్భస్రావం ద్వారా చిదిమేయడం జరిగింది. ఆశ్చర్యకరంగా లింగ వివక్ష గర్భస్రావాలకు పాల్పడుతున్న వారిలో, చదువుకున్న, మధ్యతరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటున్నాయి. అయితే లింగ నిర్ధారణ సాంకేతిక విజ్ఞానం మరింతగా అందుబాటులోకి రావడంతో, దిగువ స్థాయి, గ్రామీణ సమాజాలలోనూ బలవంతపు గర్భస్రావాల సంఖ్య పెరుగుతోంది.

**మహిళలపై జరుగతున్న హింసకు స్పందన**

పెరుగతున్న వరకట్న మరణాలు, లింగ నిర్ధారిత గర్భస్రావాల సంఖ్య భారత దేశంలో మహిళలపై హింస ఏ స్థాయికి చేరుకుందో, ఎలా ఒక బలమైన సంప్రదాయంగా స్థిరపడిందో తెలియచేస్తోంది. మరో వంక దేశంలో లింగ ఆధారిత హింసను, బలవంతపు గర్భస్రావాలను నిరోధించేందుకు తద్వారా స్త్రీ, పురుషుల మధ్య లింగ సమానత్వాన్ని సాధించేందుకు, అన్ని వర్గాలలో ఒక గట్టి ప్రయత్నం జరుగుతోంది.

**నూతన చట్టాలు, విధానాలకు తోడు చట్టాలను అమలు చేసే సంస్థలు, పౌర సమాజ సంస్థల నుంచి అందుతున్న అండతో మహిళలలో సాధికారిత కొత్త పుంతలు తొక్కుతోంది. తమపై ఎవరైనా హింస పాల్పడినా, దుర్భాషలాడినా మహిళలు ముందులా మౌనంగా భరించడం లేదు. చట్టాల సహాయం తీసుకుని ఎదురు నిలుస్తున్నారు. అంతేకాకుండా, శిక్షల సంఖ్యను పెంచి సమాజంలో మహిళల పై జరుగుతున్న లింగ సంబంధిత నేరాలను తగ్గించేందుకు సహకరించే చట్టాల అమలును మరింతగా మెరుగు పరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

వరకట్న నిషేధ చట్టం 1961, వివాహానికి ముందస్తు షరతుగా వరకట్నం కోరడం, చెల్లించడం రెండూ కూడా నిషేధమే. అలాగే, ప్రీ కన్సెప్షన్, ప్రీ - నాటల్ డైయాగ్నస్టిక్ టెక్నాలజీస్ (పీసీ & పీఎన్డీటీ) ఆక్ట్, 1994 గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం విధించింది. అలాగే, చాలా వరకు రాష్ట్రాలు భ్రూణ హత్యలను నిరోధించేందుకు ప్రత్యేక విజిలెన్సు సెల్స్'ను ఏర్పాటు చేశాయి. పరువు హత్యలను ప్రత్యక్షంగా విచారించే చట్టాలు ఇప్పటికైతే లేవు. పరువు హత్యలను ప్రస్తుతం భారతీయ శిక్షా స్మృతి, లేదా నేర శిక్షా స్మృతి పరిధిలోనే విచారిస్తున్నారు. మహిళలకు మహిళా హక్కుల పై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాలు కృషి చేస్తున్నాయి. అలాగే, హింసకు గురైన బాధిత మహిళలకు మహిళా సఘాలు సహాయం అందిస్తున్నాయి. దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు, బాధిత మహిళలకు, న్యాయ సహాయం అందించడంతో పాటుగా, జీవనోపాధి కార్యక్రమాల ద్వారా, ఆర్థిక స్వావలంబన, సాధికారిత కల్పించే ప్రయత్నం చేస్తున్నాయి. మహిళలకు సామాజిక, రాజకీయ సాధికారిత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు, కార్యక్రమాలకు సమాంతరంగా ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం వలన మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరిగింది. ఫలితంగా లింగ వివక్ష లేని స్నేహ పూర్వక పరిపాలన సాధ్యమైంది. గోవా రాష్ట్రంలో చేసిన మరింత సకారాత్మక చట్టం రాష్ట్ర ప్రతినిధి మండలిలో మహిళలకు సగం సీట్లు దక్కేలా చేసింది. ఫలితంగా ఢిల్లీ, ముంబై కంటే గోవా మహిళలకు మరింత సురక్షిత ప్రాంతంగా పరిగణించ బడుతోంది. అయితే, పార్లమెంట్ 'లో మహిళల ప్రాతినిధ్యం విషయంలో, 2020లో ప్రపంచంలోని 193 దేశాలలో మన దేశం 142వ స్థానంలో నిలిచింది. 2019లోక్ సభ ఎన్నికలలో 78 మంది మహిళా పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే మొత్తం సభ్యులలో 14.4 శాతం మంది మహిళలకు పార్లమెంట్‌లో స్థానం దక్కింది. 2014లో 47 శాతంగా ఉన్న మహిళా ఓటర్ల సంఖ్య, 2019 నాటికి 48 శాతానికి పెరిగింది. అయితే, దేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు దాటినా, 16 వ లోక్‌సభలో మహిళా ఎంపీల సంఖ్య 11.2 శాతంగానే మిగిలింది. ఇలా అనేక ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, దేశవ్యాప్తంగా మహిళలపై హింసకు సంబంధించిన నేరాలు, బాలికల భ్రూణహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. హింసకు గురైన మహిళలకు చట్టాలు సైద్ధాంతికంగా రక్షణ కలిపిస్తున్నట్లు కనిపించినా, వాస్తవంలో చట్ట పరిధిలో నిర్దేశించిన అవరాధ రుసుములు, జరిమానాలు చాలా చాలా బలహీనంగా ఉన్నాయి. అదలా ఉంటే చట్టాలు అమలు అంతంత మాత్రంగానే ఉంది. మహిళలపై హింసను నిరోధం లేదా హింసకు పాల్పడిన వారిని విచారించి శిక్షించే విషయంలో చట్టాల సమర్ధవంతంగా పనిచేయడం లేదు. మహిళల పై హింస (వీఏడబ్ల్యూ)ను రూపుమాపేందుకు అవసరమైన రాజకీయ చిత్తశుద్ధి లోపించిండం వలన చట్ట నిర్మాణ స్థాయిలో, విధాన నిర్ణయాల విషయంలో, కార్యక్రమాల అమలులో ఎక్కడా కూడా గట్టి చర్యలు లేకుండా పోతున్నాయి. అవరోధాలు ఏర్పడుతున్నాయి. మహిళలపై నేరాలను నిరోధించడంలో, మహిళల హక్కుల పరిరక్షణలో వైఫల్యానికి ప్రభుత్వాలే బాధ్యత వహించవలసి ఉంటుంది. అంతే కాదు, భ్రూణ, స్త్రీ హత్యల నిరోధానికి. సమర్ధవంతమైన సమగ్ర విధానాల రూపకల్పనకు ప్రభుత్వాలను ప్రోత్సహించే, సమర్ధించే ప్రయత్నాలు జరగవలసి ఉన్నది.

**స్త్రీ హింస సమస్య పరిష్కార విధానాలు**

మహిళా పై జరుగతున్న హింస, హత్యల సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించడం అంత సులభంగా అయ్యే పని కాదు. చాలా కష్టం. ముఖ్యంగా, లింగ వివక్ష, మహిళల



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పై హింస దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వ్యవస్థలలో అంతర్లీనంగా సమ్మిళితమై పోయిన పరిస్థితులలో మహిళలపై హింసను నిరోధించడం చాలా చాలా కష్టం. **అందుకు పటిష్టమైన సమగ్ర చట్టాలు అవసరం. అదే విధంగా, లింగ సున్నితత్వాన్ని అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా చట్టాలను అమలు చేసే విధానాలను, నియమాల రూపొందించు కోవడం. క్రింది స్థాయిలో అవగాహన కలిపించడం, హింసను అనుభవిస్తున్న వ్యక్తులు, కుటుంబాలకు సహాయ, సహకారాలు అందుబాటులో ఉంచడం, మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను సాకారం చేయడం వంటి అనేక చర్యలు అవసరం.**

భారతీయ మహిళలు, భారతీయ సమాజంపై మహిళల పై హింస ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ఇటు మహిళలను రక్షించడంలో అటు హింసాత్మక సంఘటలు పునరావృతం కాకుండా నిరోధించడంలోనూ ప్రతిస్పందన చర్యలు, ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు.

### పటిష్ట చట్టాలు

మహిళలపై హింస, స్త్రీ హత్యలను నిరోధానికి పటిష్ట చట్టాలతో పాటుగా చట్టాలను పక్కాగా, అమలు చేసే వ్యవస్థను పకడ్బందీగా అభివృద్ధి చేస్కోవడం అవసరం. హింసకు పాల్పడే వారిని శిక్షించే కఠిన చట్టాలు, పటిష్ట న్యాయవ్యవస్థ నిర్మాణం కానంత వరకు హింసను నిరోధించడం సాధ్యం కాదు. అంతే కాదు వ్యవస్థీకృత లింగ వివక్షతో పాటుగా మహిళల పై జరుగుతున్న హింసకు సామాజిక, సాంస్కృతిక చట్టబద్ధత కల్పించకుండా నిరోధించే చట్టాల అవసరం కూడా చాలా వుంది. అయితే కేవలం చట్టాలు చేస్తే సరిపోరు. మహిళల అనుకూల స్నేహ చట్టాలను ఒక మొక్కుబడి వ్యవహారంలా కాకుండా సమర్థవంతంగా అమలు చేయవలసిన అవసరం వుంది. అలా చేసినప్పుడే మహిళలకు రక్షణ లభిస్తుంది.

అదలా ఉంటే, చట్టాల అమలుకు నిధుల కొరత ఒక ప్రధాన ప్రతిబంధకం అవుతోంది. మహిళలను అన్ని రకాల హింసల నుంచి రక్షించేందుకు, మహిళ హక్కులను సాకారం చేసేందుకు, బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు, చాలా తక్కువగా ఉంటున్నాయి. నిధుల కొరత కారణంగా, చట్టాలను అమలు చేసే బాధ్యత గల సంస్థలు, చట్టాలను అమలు చేయడంతో పాటుగా ఇతర విధులను సమర్థవంతంగా నిర్వర్తించలేక పోతున్నాయి. అలాగే, మహిళలపై జరిగే హింస నిరోధించేందుకు ఉద్దేశించిన కార్యక్రమాలను అమలుకు నోచుకోవడం లేదు. అంతేకాకుండా, ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన పెంచి, శిక్షణ ఇచ్చే సేవా సంస్థలకు ప్రభుత్వ సంస్థలు నిధులు కేటాయించక పోవం వలన, సామాన్య ప్రజల్లో, అదే విధంగా చట్టాలను అమలు చేసే సంస్థలలోనే చట్టాల పట్ల అవగాహనాలోపం కనిపిస్తోంది. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఉద్దేశించిన, ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీనాటల్ డైయాగ్నస్టిక్ ఆక్ట్ అమలుకు నిరంతర పర్యవేక్షణ చాలా కీలకం. పర్యవేక్షణలోపం కారణంగా ప్రీనాటల్ డైయాగ్నస్టిక్ టెక్నిక్స్/స్కాన్స్ ఉపయోగించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భస్థ పిండాలను తీసివేసే జెనిటిక్ క్లినిక్స్, సెంటర్స్ యదేచ్ఛగా చట్ట వ్యతిరేక బలవంతపు గర్భస్రావాలు చేస్తున్నాయి. ఇందులో చాలా వరకు క్లీనిక్కులు పేషెంట్ రికార్డులను సక్రమంగా ఉంచవు. ఈ కారణంగా క్లినిక్'లో గర్భస్రావాలలో లింగ నిర్ధారణ కారణంగా, ఆడ పిండాలను తీసేసుకున్న అనుమానితులను గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవడం కష్టమవుతోంది. అదలా ఉంటే, మొబైల్ క్లీనిక్స్, లింగ నిర్ధారణ చేసే కేంద్రాల విషయంలో చట్టాన్ని అమలు చేయడం మరింత కష్టమవుతోంది. అందుకే, పీసి & పీఎన్డీటీ చట్టం ప్రభావం మొబైల్ క్లినిక్కులపై ఏ మాత్రం ఉండడం లేదు.

### పోలీసు సిబ్బంది సంవేద్వీకరణ

మహిళలపై హింస చట్టం అమలులో, మహిళలపై జరిగే నేరాల విషయంలో పోలీసుల స్పందన చాలా కీలకమైనది. అయితే, **చాలా సందర్భాలలో చట్టాన్ని అమలు చేసే సిబ్బందికే చట్టం ఏమిటో, ఏమి చెపుతోందో తెలియకపోవడం, చట్టం అమలుకు సంబంధించిన శిక్షణ లేక పోవడం వలన, పోలీసులకు, మహిళలపై హింసకు సంబంధించిన కేసుల్లో తమ విధులు ఏమిటో, ఏమి చేయాలో తెలియక, సమాజంలో పాతుకుపోయిన లింగ వివక్ష ప్రభావానికి లోనవుతున్నారు.** మహిళలపై హింసకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో పోలీసులు సర్వసాధారణంగా స్పందించవలసిన విధంగా స్పందించరు. చివరకు, గృహ హింస, వరకట్న వేధింపులు, వరకట్న మరణాల కేసుల విషయంలోనూ ఎఫ్ఐఆర్ నమోదుకు కూడా పోలీసులు నిరాకరించడం సర్వసాధారణం. ఇది చాలదు అన్నట్లుగా ఫిర్యాదు చేసిన మహిళలను పోలీసు అధికారులు మరింతగా వేధింపులకు గురిచేయడం కూడా సర్వసాధారణ విషయంగా మారిపోయింది. ఈ అంశాలతో పాటుగా, పోలీసు స్పందన పట్ల మహిళలకు విశ్వాసం లేకపోవడం, మహిళలపై హింస సంఘటనలు, మహిళల హత్యలు పెరిగిపోతున్నాయి. అంతేకకుండా హింసకు పాల్పడిన వారిని అందుకు బాధ్యులను చేయడం లేదు. ఈ నేపధ్యంలో, మహిళలపై హింసకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసులకు అవగాహన కలిగించే గట్టి ప్రయత్నాలు జరగవలసిన అవసరం ఉంది. పోలీసు అధికారులకు అవగాహన కల్గించేందుకు మహిళలపై జరిగే హింసకు సంబంధించిన నేరాల విషయంలో స్పందన, కేసుల పర్యవేక్షణకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలను రూపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేయడం



Downloaded From : www.ourstudycircle.in

వలన, పోలీసు అధికారులకు అవగాహన ఏర్పడుతుంది. అలాగే, పోలీసు సిబ్బంది లింగ వివక్ష చట్రం నుంచి బయటపడేందుకు, మహిళా అనుకుల సంస్కృతి అలవరచుకునేందుకు, అదే విధంగా మహిళల హక్కులు, హింస నుంచి మహిళలను రక్షించేందుకు ఉద్దేశించిన చట్టాల పట్ల పోలీసు సిబ్బంది, అధికారులకు తగిన శిక్షణ తప్పనిసరి చేయవలసి ఉంది. పోలీసు శిక్షణలో దీనిని అంతర్భాగం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**మహిళా సహాయ సేవలు**

హింసకు గురైన మహిళలకు, అవసరమైన సహాయం అవసరమైన మేరకు అందడంలేదు. అలాగే, చాలావరకు కేసులలో, హింసకు గురవుతున్న మహిళలు వనరులు లేక హింసను మౌనంగా భరిస్తున్నారు. ఇలాంటి నిస్సహాయకులకు సహాయం అందించేందుకు చేపట్టే సహాయ సేవల ద్వారా వసతి గృహాలు, వైద్య సేవలు, సామాజిక సహాయ సేవలు వంటి మౌలిక సేవల వలన బాధిత మహిళకు భరోసా లభిస్తుంది. అంతే కాకుండా, సహాయ సేవలు మహిళలలకు తమ హక్కుల పట్ల, మహిళా రక్షణకు చేసిన చట్టాల పట్ల అవగాహన కల్పిస్తాయి. అదే విధంగా మహిళలు తమ జీవితాలలో సానుకూల మార్పుల తెచ్చుకునేందుకు, హింసను సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు, సహకరిస్తాయి. గృహ హింసకు మూల కారణాలను గుర్తించి, పరిష్కారాలు సూచించేందుకు, మహిళా హక్కుల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు చాలా అవసరం. ప్రస్తుతం కేవలం ఒక శాతం మహిళలు మాత్రమే హక్కుల ఉల్లంఘన సంఘటనలకు సంబంధించి ఫిర్యాదులు చేస్తున్నారు. మహిళలలో చాలా మందికి, తమ హక్కుల గురించి గానీ, తమ హక్కుల రక్షణకు ఉన్న చట్టాల గురించి గానీ, అవగాహన లేదు.

**పితృ స్వామ్య వ్యవస్థ**

సమాజంలో విస్తృతంగా వ్యాపించిన పితృస్వామ్య వ్యవస్థ, స్త్రీ ద్వేషం మహిళా వివక్ష సమస్యల పరిష్కారం జరగకుండా, మహిళలపై జరుగతున్న హింసను, లింగ వివక్ష, వేధింపులు పూర్తిగా తొలిగిపోవు. మహిళా సమస్యలు వేటికీ పరిష్కారం సాధ్యం కాదు. ఇందు కోసంగా, స్థానిక సమూహాల సహాయ, సహకారాలు అవసరం. అదే విధంగా, స్థానిక సామాజిక వర్గ పెద్దలతో సంబంధాలు ఏర్పపర్చుకుని, మహిళల హక్కులకు సంబంధించి అవగాహన కలిగించే కార్యకమాలు ఏర్పాటు చేయడం అవసరం. ఇలాంటి కార్యక్రమాలు మహిళలకు తమ హక్కుల గురించి, హింసకు గురైన సమయం అందుబాటులో ఉన్న సేవల గురించి అవగాహన కలిపిస్తాయి. అవగాహన కార్యక్రమాల ద్వారా హింసకు పాల్పడితే ఎదురయ్యే పరిణామాల పట్ల పురుషులకు కూడా అవగాహన ఏర్పడుతుంది. అలాగే, తమ ప్రవర్తన సమాజ నియమాల ప్రకారమే కాదు, చట్టపరంగానూ ఆమోదయోగ్యం కాదనే అవగాహన పురుషులలో ఏర్పడుతుంది. ఇలా దిద్దుబాటు చర్యలలో భాగంగా కార్యక్రమాలను రూపొందించే సమయంలో, బలంగా నాటుకుపోయిన పితృస్వామ్య వ్యవస్థ ప్రభావాన్ని తప్పక పరిగణనలోకి తీసుకోనవలసి ఉంటుంది. అలా చేయడం వలన, ప్రచారంలో బాలికల విద్య, మహిళా విద్యకు సముచిత స్థానం లభిస్తుంది. మహిళల పట్ల కాలం చెల్లిన దృక్పథం తొలగి పోతుంది. మహిళల పట్ల గౌరవం, లింగ సున్నితత్వం సముచిత స్థానాన్ని పొందుతాయి. భారత దేశం వేగంగా ఆధునిక పద్ధతులను అలవరచుకుంటోంది. సంప్రదాయ సంస్కృతీ, ఆచారాల స్థానంలో నూతన, ఆర్థిక, సామాజిక విధానాలను అనివార్యంగా అవలంభించవలసిన అవసరం ఏర్పడుతోంది. భారతీయ మహిళలు, మరింతగా ఉన్నత విద్యావంతులుగా, స్వతంత్ర మహిళలుగా ఎదిగివస్తున్నారు. లింగ వివక్ష లేని నవయువత స్నేహ భారత నిర్మాణానికి బాటలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలపై హింస సంఘటనలు, స్త్రీ హత్యల పెరుగుదలను అనివార్య మార్పుకు ప్రతిస్పందనగా, సాంప్రదాయ అధికార వ్యవస్థల పునః నిర్మాణానికి జరుగతున్న ప్రయత్నంగా చూడవలసి ఉంటుంది. అయితే, మహిళా హక్కుల రక్షణ వలన సమాజానికి జరిగే ప్రయోజనాల గురించి సామాజిక వర్గాలలో అవగాహన కల్పించేందుకు చాలా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరో వంక ఎన్జీఓల నుంచి, చట్టాన్ని అమలు చేసే ప్రభుత్వ సంస్థల నుంచి సహాయం కోరే మహిళా సాధికారిత స్థాయి పెరుగుతోంది. ఇటు ప్రభుత్వం నుంచి అటు పౌర సమాజం నుంచి మహిళ హక్కుల సంరక్షణకు మద్దతు చర్యలు మరింతగా ముందుకు సాగడం వలన పెరుగుతున్న హింసని అధిగమించి, సమాజంలో మహిళలు మరింత ప్రభావశీల భాగస్వాములు అవుతున్నారు. ■

**యోజన చందా ఆన్‌లైన్‌లో**

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్‌సైట్‌లో Publicatios' Division వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చేయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ.230/-, రెండు సంవత్సరాలకు రూ.430/-, మూడు సంవత్సరాలకు రూ.610/- లు

– సీనియర్ ఎడిటర్



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




# మానవ సమస్యగా రుతుస్రావం

అన్ను గుప్తా

**మహిళలు సమానత్వం కోసం నిరంతర పోరాటం చేస్తూనే ఉన్నారు. గృహిణులుగా, వ్యవసాయదారులుగా, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా, రచయితలుగా, విద్యాప్రదాతలుగా వారు మన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందువల్ల రుతుస్రావం స్త్రీల సమస్యా లేక మానవ సమస్యా? స్త్రీ గౌరవాన్ని ఆమె రుతుస్రావంతో ముడిపెట్టి ఎందుకు చూడలేక పోతున్నాం? మహిళల పోషకావసరాలు లేదా లోదుస్తుల అలభ్యత, ఆమె రుతుస్రావ అవసరాల మధ్య సంబంధం మాటేమిటి? 'రుతుస్రావ సంబంధ పరిశుభ్రత నిర్వహణ (menustrual hygiene management)' గురించి మన అవగాహన లోపాలు సరిదిద్దుకునే అవకాశాన్ని ఈ మహమ్మారి మనకు కల్పించింది.**

కోవిడ్- 19 ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీవ్రమైన సాంఘిక, మానసిక, ఆర్థిక వ్యత్యాసాలని బహిర్గతం చేసింది; మన సమాజంలో ఇప్పటికే నిర్లక్ష్యానికి గురి అవుతున్న లక్షలాది మంది స్త్రీలు తమ 'మనుగడ', 'గౌరవం' కోసం మరింత గట్టిగా పోరాడవలసి ఉంటుందని స్పష్టమైంది. మురికి వాడల్లో, సుదూర గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో, ఘర్షణలు చెలరేగే ప్రాంతాల్లో చాటు ప్రదేశాలుండని చిన్న ఇళ్ళల్లోనే సర్దుకుపోయి బతకాల్సి ఉన్నందున దీన స్థితిలో మగ్గే సెక్స్ వర్కర్లు, గిరిజన స్త్రీలు, వలస కూలీ కుటుంబ మహిళలు, అంగవైకల్యం వున్న స్త్రీలు ..తదితరుల ఆరోగ్యక్షేమాలు కోవిడ్ మూలంగా బాగా దిగజారి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. విపత్తులు, రుతుస్రావ సమస్య మీద గత రెండు దశాబ్దాల నుంచి'గూంజ్' తరఫున పని చేస్తున్న మేము ప్రపంచ వ్యాప్త కోవిడ్ - 19 మహమ్మారి కాలంలో ఈ రెండు సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చడం గమనించాం.



### మానవ హక్కు సమస్యగా రుతుస్రావం

సమానత్వం గుర్తింపు కోసం మహిళలు నిరంతర పోరాటం చేస్తూనే - గృహిణులుగా, వ్యవసాయదారులుగా, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా, రచయితలుగా, విద్యాప్రదాతలుగా వారు మన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందువల్ల రుతుస్రావం స్త్రీల సమస్యా లేక మానవ సమస్యా? స్త్రీ గౌరవాన్ని ఆమె రుతుస్రావం తో ముడిపెట్టి ఎందుకు చూడలేక పోతున్నాం? మహిళల పోషకావసరాలు లేదా లోదుస్తుల కొరత, ఆమె రుతుస్రావ అవసరాల మధ్య సంబంధం మాటేమిటి? ఇలాంటి పలు ప్రశ్నలు భారత్‌లో ఇంకా 'రుతుస్రావ సంబంధ పరిశుభ్రత నిర్వహణ' ('మెనుస్ట్రువల్ హైజీన్ మేనేజ్‌మెంట్') విస్తృత చర్చలోకి రాలేదు. రుతుస్రావం విషయంలో స్త్రీలు ఎదుర్కొంటున్న బహుముఖీన సవాళ్ళను సమగ్రంగా మదింపు చేసేందుకు 'మెనుస్ట్రువల్ హైజీన్ మేనేజ్ మెంట్ (ఎంహెచ్ఎం)' సరైన పదబంధమేనా? 'రుతుస్రావ సంబంధ పరిశు

రచయిత : మెగసెసె అవార్డు గ్రహీత, ఢిల్లీ ప్రధాన కేంద్రంగా గల స్వచ్ఛంద సంస్థ 'గూంజ్' వ్యవస్థాపకురాలు.
ఈ-మెయిల్: mail@goonji.org



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad


Pix By Goonj

భ్రత నిర్వహణ' గురించి మన అవగాహన లోపాలు సరిదిద్దుకునే అవకాశాన్ని ఈ మహమ్మారి మనకు కల్పించింది. రుతుస్రావం విషయంలో పాలిసి ఫ్రేంవర్క్ భారత్‌లో ఇంకా రూపు దిద్దుకునే క్రమంలో వుంది; లోపాలు ఎక్కడ వున్నాయో, ఎలా సరిదిద్దాలో, మార్పు బీజాలు ఎక్కడ చల్లాలో... కోవిడ్-19 మనకు తెలియజేసింది. మనం ఎంతో దూరం చూడనక్కర లేదు, మహాత్మా గాంధీ ఉపదేశించిన -**"నీవు చూసివున్న అతి పేద, బలహీన పురుషుని/స్త్రీ ముఖం గుర్తుకు తెచ్చుకో ..నీవు సంకల్పించిన పని అతనికి /ఆమెకు ఏమైనా ఉపయోగపడుతుందా లేదా అని నిన్ను నీవు ప్రశ్నించుకో. దాని వల్ల అతడు/ఆమె ఏదైనా లబ్ధి పొందుతున్నారా? అతడు/ఆమె తన జీవితాన్ని, తలరాతను మార్చుకునేందుకు అది సాయ పడుతుందా?"-అనే సూక్తి ఇక్కడ చక్కని మార్గదర్శి.**

ఈ సమస్య పరిష్కారానికి పని చేస్తున్నసంస్థలు స్త్రీల రుతుస్రావ అవసరాల గురించి లోతుగా శోధించాలి, వాటిని సానుభూతితో అర్థం చేసుకోవాలి. వాస్తవాలను విధాన నిర్ణేతల దృష్టికి తీసుకు వెళ్లేందుకు వారి దృఢ నిశ్చయం, మనో నిబ్బరం , తోడ్పాటుకు సంబంధించిన వృత్తాంతాలు శ్రద్ధగా వినాలి.

పట్టించుకోని అవసరాలకు, మహిళల గౌరవంతో దానికున్న సంబంధానికి ప్రతీకగా బట్ట(క్లాత్)ని గూంజ్ స్వీకరించి ప్రధాన దృష్టి పెట్టింది. మన సమాజంలో రుతుస్రావాన్నిఒక మానవ సమస్యగా గుర్తించి, ఆహారం, మందులు మొదలైన వాటిలాగే దానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

**బట్ట, రుతుస్రావంతో గూంజ్ ప్రయాణం**

అందరికీ తెలిసిన, అందరూ వాడ దగిన ఒక పర్యావరణ హిత ఉత్పత్తి చాలామంది గ్రామీణ మహిళలకు అందుబాటులో లేదని గమనించినప్పుడు- సుమారు రెండు దశాబ్దాల క్రితం ఈ సమస్యపై మేం పని ప్రారంభించాం. తమిళనాడు, చెన్నైలో 100 ట్రక్ లోడ్లకు మించిన సునామి వ్యర్థాలపై గూంజ్ పనిలోకి దిగినప్పుడు మొదటి అడుగు పడింది. సమీపంలోని మురికివాడల 40 మంది స్త్రీలు గుట్టలకొద్దీ పోగుపడిన బట్టను వేరు చేయడంలో నిమగ్నమయ్యారు, క్లాత్ ప్యాడ్స్ తయారు చేయడానికి ఏ రకం గుడ్డ వాడాలన్న విషయంలో వారి నిశిత పరిశీలన కీలకమైనది. మొదట వీరు స్వయంగా పలురకాల శాంపిల్స్ వాడారు. ఈ చిన్న ఆచరణాత్మక ప్రయోగశాల నుంచే మొట్టమొదటి క్లాత్ ప్యాడ్- ఎంవై ప్యాడ్- పొడవు, వెడల్పు, మందం నిర్ధారించడం జరిగింది. నగరాల్లో వున్న మనలో చాలా మందికి శానిటరీ ప్యాడ్‌కి నమూనాగా వెంటనే మార్కెట్ లో దొరికే ప్యాడ్ స్ఫురిస్తుంది, కానీ ఈ మహిళలకు బాగా పరిచితమైన ఒక ప్రాథమిక ప్యాడ్ సిద్ధమై పోయింది.

అప్పటినుంచి గత రెండు దశాబ్దాలుగా మా 'నాట్ జస్ట్ పీస్ ఆఫ్ క్లాత్ (ఎన్‌జెపిసి)' కార్యక్రమం కింద పట్టణ టెక్స్టైల్ మిల్లుల మిగులు నూలుగుడ్డను ఎంవై ప్యాడ్స్ తయారీకి వినియోగించనారంభించాం. పట్టణ మిగులు



Downloaded at : www.ourstudycircle.in



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



నూలుగుడ్డ సరైన క్లాత్‌ప్యాడ్‌కు అనువైన పర్యావరణ హిత, పునర్ వినియోగానికి గుడ్డముక్కగా మారడానికి పలు దశల్లో ప్రాసెసింగ్ చేయ బడుతుంది. రుతుస్రావానికి సంబంధించిన అనేక సమస్యల గురించి మహిళలు చెప్పగా మేం విన్నాం. మా 'ట్రిపుల్ -ఏ' అవగాహన, అందుబాటు, కొనుగోలుశక్తి (అవేర్నెస్, ఆక్సెసిబిలిటి, అఫోర్డబిలిటి) పరిష్కారమార్గం రూపొందించడంలో ఇది ఎంతో ఉపయోగపడింది. కనీస అవసరాలు తీరక చాలా బాధపడే గిరిజనులు, ప్రకృతి విపత్తు బాధితులు, సెక్స్‌వర్కర్లు, వలస కూలీలు ..మొదలైన వారి విషయంలో ఎంవై ప్యాడ్స్‌ని ఆలోచన, ప్రవర్తనా సరళి ని మార్చే పరికరంగా ఉపయోగిస్తాం. మా ('చుప్పి తోడో బైటక్') మౌనాన్ని వీడడం గురించి సమావేశం. సమావేశాలు శ్రద్ధగా వినే, మనసు విప్పి మాట్లాడే, కార్యాచరణ చేపట్టే వేదికలైనాయి. అపరిశుభ్రపు అలవాట్ల పట్ల వున్ననమ్మకాలు తొలగించేందుకు, ఇంట్లోనే బట్టతో స్వయంగా సానిటరీ ప్యాడ్ తయారు చేయడమెలాగో స్త్రీలకు నేర్పించేందుకు వేలాదిగా నిర్వహించిన ఈ సమావేశాలు ఉపయోగపడ్డాయి. 2005 నుంచి ఇప్పటి వరకు 1.8 మిలియన్ చ.మీ. మిగులు నూలువస్త్రంతో ఎంవై ప్యాడ్స్ తయారైనాయి; 7 మిలియన్లకు పైగా ఎంవై ప్యాడ్స్ బహిష్టవుతున్నవారికి అందించారు (వీరిలో యుక్తవయసు బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్ పురుషులు, నాన్ బైనరి వ్యక్తులున్నారు). ఇవి 2-3 సార్లు పునర్వినియోగానికి పనికొస్తాయి, గనుక వీటి సంఖ్య 35 మిలియన్లు మించిపోయింది. 2015 నుంచి గత రెండు సంవత్సరాలలో 2 లక్షల 26వేల మంది భాగస్వాములను (3 లక్షలు మించి లోదుస్తులతో పాటు) ఈ సమావేశాల ద్వారా కలవ గలిగాం.

ప్యాడ్‌గా ఒక గుడ్డముక్క సులువైన, చవకైన పరిష్కారం; మారుమూల ప్రాంతాల్లోని ఎంతో మందికి వాడకందారులకు అందుబాటులో వున్నది. ఇది కాకపోతే వాళ్ళు ఆవుపేడ, ఇసుక, బూడిదకు పరిమితం కావాల్సి వుంటుంది. దరింగ్బడి (ఒడిశా)లో కోయ్ తెగకు చెందిన ఒక మహిళ మౌనాన్ని వీడండి (చుప్పీ తోడో బైఠక్) సమావేశంలో ఇలా చెప్పింది:" ఇప్పటికీ మేము పొలాల్లో పని చేస్తున్నప్పుడు గుడ్డముక్క దొరక్క పోతే స్థానిక సాల్ చెట్ల ఆకులు ఉపయోగిస్తాం". మరిన్ని వివరాలు అడగ్గా ఆమె ఇంకా ఇలా చెప్పింది -"ప్రతి స్త్రీ దగ్గర వాడకానికి సగటున రెండు గుడ్డ ముక్కలుంటాయి. వాటిని మేము నెలల తరబడి వాడతాం, ఒక్కొక్కసారి సంవత్సరం పాటు అవి చిరిగిపోయేదాకా వాడతాము." చాలామంది మహిళలు సంవత్సరానికి ఒకసారి గుడ్డ కొంటారు, చాలా కుటుంబాలవాళ్ళు ఇప్పటికీ ఈ గుడ్డ ముక్క కొనడానికి స్థానిక షావుకార్ల దగ్గర అప్పు తీసుకుంటారు.

రుతుస్రావమవుతున్నవాళ్ళు తమ సొంత మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకునేలా గూంజ్ నమూనా వారికి ప్రేరణనిస్తుంది , చైతన్యం అందిస్తుంది, శుభ్రపరచడం గురించిన అంశాలు చర్చిస్తుంది. బాత్ రూమ్ ల నిర్మాణం, సానిటరీ ప్యాడ్ ల పరిష్కరణకు ఉమ్మడి చెత్త కుండీలు లేదా కూరగాయ తోటల పెంపకం ..తదితర ప్రజల నిర్ణయంతో చేపట్టిన స్థానిక మౌలిక వసతుల ప్రాజెక్టులు ప్రజల్లో ప్రవర్తనాపరమైన మార్పుకు గట్టి పునాది వేసి కార్యక్రమం అమలుకు దోహదం చేస్తాయి.

**రుతుస్రావం, విపత్తు స్పందన కార్యక్రమం**

భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, తుఫానులు, అగ్ని ప్రమాదాలు, హిమపాతాలు.. తదితర పెను







Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

విపత్తులపై గత రెండేళ్లుగా పని చేస్తూ మేము, అశేష ప్రజానీకానికి ప్రాథమికావసరమైనా, ఎవరూ పట్టించుకోని, బట్టపై నిరంతరం ప్రచారం చేస్తూ వస్తున్నాం. మా విపత్తు స్పందన కార్యక్రమం ఫలితంగా అధిక సంఖ్యాక ప్రజానీకం పాలిట పేదరికమే అన్నింటినీ మించిన పెద్ద విపత్తు అని తెలుసుకున్నాం. ప్రజలకు దన్నుగా నిలబడడానికి విపత్తుల కొరకే వేచి ఉండాల్సిన అవసరం లేదు. సంవత్సరం పొడవునా బట్ట చాలా మందికి అవసరం, అయినా విపత్తుల సమయంలోనే పెద్ద ఎత్తున బట్టను సేకరించి పంచవల్సి రావడం దురదృష్టకరం. విపత్తు సమయంలో బట్ట అవసరం అనేక రెట్లు పెరుగుతుంది. ధరించడానికే సరిపడా బట్ట లేనప్పుడు రుతుస్రావమవుతున్న వారికి -ఇప్పటికే వీరు పలు అవసరాల కొరకు సతమతమవుతున్నారు -ఈ అవసరం కోసం తగినంత శుభ్రమైన గుడ్డ సంపాదించడం చాలా కష్టమవుతుంది. రుతుస్రావ సంబంధిత ఆరోగ్యం, పరిశుభ్రత ల గురించిన అవగాహన లోపం పరిస్థితిని ఇంకా దిగజారుస్తున్నది. మా పని ఆరంభించిన తొలినాళ్ళలో విపత్తు అనంతర కఠిన వాస్తవాలను గమనించాక, ఎం హెచ్ ఎం ని మా రిలీఫ్ కిట్ లో అంతర్భాగం చేసి దానిని పునరావాస ప్రయత్నాల్లో చేర్చాము కూడా. **అలా లక్షల సంఖ్యలోని మా 'డిజాస్టర్ రెస్పాన్స్ కిట్స్' లో సానిటరీ ప్యాడ్స్ అత్యవసర సహాయంలో ముఖ్య భాగమైనాయి.** నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే-4 ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 15-24 ఏళ్లవయసు బాలికలు, స్త్రీలు 42% క్లాత్ ప్యాడ్స్ పైనే ప్రతి నెల ఆధార పడుతున్నారు. కోవిడ్ -19 లాక్ డౌన్ సందర్భాల్లో సరఫరా గొలుసు అంతటా అస్తవ్యస్తమైనందున సాధారణ బట్ట ముక్క రుతుస్రావమవుతున్నవారికి ఎంత భద్రంగా కాపాడుకోవాల్సిన వస్తువైనదో మేము గమనించాం. ఇంటిలో సులువుగా దొరికే గుడ్డ రుతుస్రావ సమయం లో ఎలా సరైన ఎంపిక అవుతుందో ఇది సూచిస్తున్నది.



దాదాపు 70% ఆరోగ్య కార్యకర్తలు మహిళలే (ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం), కానీ వ్యక్తిగత భద్రతా పరికరాల కిట్ డిజైన్ మాత్రం రుతుస్రావ అవసరాలకు అనుకూలంగా లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఐసోలేషన్ కేంద్రాలు..తదితర చాలా ప్రదేశాల్లో రోగులకు కానీ రోగులను పర్యవేక్షించే వారికి గానీ రుతుస్రావ సంబంధిత ఉత్పత్తులు అందుబాటులో లేవు. మహమ్మారి కాలంలో మందులు, ఇతర పరికరాల సరఫరాలో రుతుస్రావ ఆరోగ్య ఉత్పత్తులను కూడా చేర్చాలి.




**రుతుస్రావం - వినపడని గొంతులు, చూడని సమస్యలు**

రుతుస్రావం గురించి మనం మాట్లాడుతున్నప్పుడు, నెలసరి సంబంధిత పరిశుభ్రత నిర్వహణ (మెనుస్ట్రువల్ హైజీన్ మేనేజ్ మెంట్) విస్తార చిత్రపటంలో చోటుదక్కని అశేష ప్రజానీకపు రుతుస్రావ సవాళ్లు ఇంకా మిగిలే ఉంటున్నాయి. 18 మిలియన్ల దివ్యాంగ మహిళలు, 5 మిలియన్లు పైగా గిరిజన స్త్రీలు, 65 మిలియన్ల వలస కూలీ స్త్రీలు, 2 మిలియన్ల సెక్స్ వర్కర్లు...ఇంకా చాలామంది ఇతరులు భారత్ లో, అంతకన్నా పెద్ద సంఖ్యలో ప్రపంచవ్యాప్తంగా వున్నారు; పరిగణన లోకి తీసుకోని వీరి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక పరమైన రుతుస్రావ సవాళు అనేకం, వాటిని అభివృద్ధి కార్యక్రమ లక్ష్యాల్లో భాగం చేయడం సమగ్ర పరిష్కారానికి దోహదపడుతుంది. **దివ్యాంగులైన బాలికల తల్లిదండ్రులు తమ కూతురి గర్భసంచి వైద్యుల చేత తీసేయించాలని భావిస్తారు; ఋతుస్రావం వల్ల వచ్చే పరిశుభ్రత సమస్యలు, ఒకవేళ ఆమె లైంగిక అత్యాచారానికి గురైతే గర్భం దాల్చే అవకాశాన్ని నివారించడం తల్లిదండ్రుల ఉద్దేశం.** విపత్తు అనంతరం -ప్యాడ్స్, చాటు ప్రదేశాలు, ఆరోగ్య సౌకర్యాలు కొరవడ్డప్పుడు- రుతుస్రావమవుతున్నవారికి ఆ కొరత రెండో విపత్తుగా పరిణమిస్తుంది. మరో వైపు గిరిజన స్త్రీలు పోషకాహారం, చదువు లేకపోవడం వల్ల పిన్న వయసులోనే పిల్లల్నికంటారు, ఫలితంగా ప్రత్యుత్పత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తి జీవితమంతా బాధలు పడుతూనే వుంటారు. పొలాల్లో లేదా నిర్మాణ పనుల్లో కాయకష్టం చేసే భూమిలేని వలస కూలీ స్త్రీల దీనావస్థలు వర్ణనాతీతం-క్రిక్కిరిసిన, అపరిశుభ్రమైన



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



పరిసరాల్లో నివసిస్తూ మురికిగా, చీకటిగా వుండే ఉమ్మడి మరుగు దొడ్లు వాడతారు లేదా బహిరంగ మలవిసర్జన చేస్తారు. గౌరవ ప్రదమైన ఋతుస్రావం దిశగా సాగే పని సమగ్రంగానూ, సమ్మిళి తంగానూ వుండాలి; మన సమాజంలోని వివిధ భాగాలకు చెందిన స్త్రీల నుంచి సమాచారం గ్రహించాలి.

**రుతుస్రావం-పర్యావరణం పై ప్రభావం, సుస్థిరత**

సిగ్గుపడే, నిశ్శబ్దం పాటించే సంస్కృతి, 'వాష్' (WASH)మౌలిక వసతుల నిర్మాణంపై ఆలోచనలు చేయడం మొదలుకుని... పోషకావసరాలు, మట్టిలో కలిసిపోయే సాధారణ గుడ్డ ముక్క వాడకం గురించి బోధించడం వరకు- రుతుస్రావ సంబంధ పరిశుభ్రత నిర్వహణని గూంజ్ ఒక సమగ్రమైన, సుస్థిరమైన పద్ధతిలో చేపట్టింది. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం రిపోర్టుల ప్రకారం ఒక జత జీన్స్ తయారు చేయడానికి 2000 గాలన్ల నీరు అవసరమవుతుంది; దుస్తులు, చెప్పుల ఉత్పాదన 8% గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలకు కారణమవుతున్నది. అంతేకాదు, 2000- 2014 మధ్యకాలంలో దుస్తుల ఉత్పత్తి రెట్టింపైంది, సెకండ్‌కి ఒక గార్బేజ్ ట్రక్ లోడుకి సమానమైన బట్టలు భూస్థాపితమవుతున్నాయి లేదా కాల్చి వేయబడుతున్నాయి. జౌళి పరిశ్రమ ఉత్పత్తి చేసే మిగులు గుడ్డ కాలుష్యానికి, వాతావరణ మార్పులకు ప్రధాన కారణమవుతున్నది. అయితే ఈ గుడ్డ నుంచి భారీ ఎత్తున క్లాత్ ప్యాడ్స్ తయారు చేసే అవకాశం వుంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, గ్లోబల్ ఫ్యాషన్ అజెండా అభివృద్ధి చేసిన పల్స్ రిపోర్ట్ -2017 ప్రకారం పారేసే వస్త్రం నుంచి 10% మాత్రమే రీసైకిల్ అవగా, 8% సెకండ్ హ్యాండ్ క్లాతింగ్‌గా పునర్వినియోగమవుతున్నది, 57% భూమిలో కలిసి పోతున్నది . ఇంకో సంగతి ఏమిటంటే డిస్పోజేబుల్ ప్యాడ్ మట్టిలో శిథిలం కావడానికి 400 నుంచి 800 సంవత్సరాల కాలం పడుతుంది. రుతుస్రావ ఉత్పత్తుల అందుబాటుకు ఇచ్చే ప్రాధాన్యం వాటి డిస్పోజేబిలిటికి ఇవ్వకపోయినట్లయితే, 50 ఏళ్లలోపే భారత్ గుట్టలకొద్దీ పేరుకుపోయే వ్యర్థ పదార్థాలను పరిష్కరించుకోవడమెలా అని తల పట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని మాంచెస్టర్ యూనివర్సిటీ, యుకే, నిర్వహించిన ఒక పరిశోధన వెల్లడించింది. వాణిజ్య మార్కెట్ శక్తులు సమస్యకు జవాబుగా ప్రముఖ సానిటరీ ఉత్పత్తులను అందించాయే కాని వేల ఏళ్ల నుంచి రుతుస్రావానికి, సంబంధిత సవాళ్ళకు పరిష్కారం చూపిస్తున్న గుడ్డని పక్కకు తోసేశాయి. ఫలితంగా, ఒక దేశంగా మనం రుతుస్రావ ఉత్పత్తులను అందుబాటులో వుంచడం ద్వారా సమస్యని పరిష్కరించాలని చూస్తూనే వ్యర్థాలకు సంబంధించిన మరో పెద్ద ఆపదను ఆహ్వానిస్తున్నాం. క్లాత్ ప్యాడ్ లేదా తిరిగి ఉపయోగించే సానిటరీ ప్యాడ్ వినియోగాన్ని ప్రోత్సహించడం వాస్తవానికి సాంస్కృతిక పునరుద్దీపన మాత్రమే కాదు అది మరింత సహజమైన, ప్రజాహితమైన ఎంపిక కూడా.

**ముగింపు**

భారత్‌లో గత రెండు దశాబ్దాలలో రుతుస్రావం, రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ (Menstrual Hygiene Management)పై అవగాహన బాగా పెరిగింది. విధాన నిర్ణయ స్థాయిలో గుర్తింపు, తన గొంతు వినిపించే అర్హతలతో పాటు ప్రధాన స్రవంతి బాలీవుడ్ ఇతివృత్తం సినిమాకి అయ్యే యోగ్యతనూ ఎంహెచ్ఎం సాధించింది. అది ఇప్పటికీ రుతుస్రావమయ్యే స్త్రీల శారీరక ధర్మంగానూ, ఆ కోణంలో వ్యక్తిగత సమస్యగానూ మామూలు మనిషికి కనపడుతుంది. రుతుస్రావ ఉత్పత్తులను అందుబాటులను పెంచడమేకాక మరింత సమగ్రమైన దృష్టి ఈ సమస్య వైపు సారించాలని రుతుస్రావం విషయంలో ఉన్నత స్థాయి విధానానికి, క్షేత్రస్థాయి సంస్కృతి నిర్మాణానికి మధ్యనున్న అంతరం సూచిస్తున్నది. ఋతుస్రావం మూఢనమ్మకం/ అపోహతో కూడుకున్న అంశమనీ, తమ రుతుస్రావాన్ని ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన పద్ధతిలో నిర్వహించుకోలేని బాలికలు, మహిళలు పెంచి పోషించిన సిగ్గుతోకూడిన, నిశ్శబ్ద భరిత సంస్కృతిలోంచి ఆ నమ్మకాలు ఏర్పడ్డాయని మనకు తెలుసు. **అధిక సంఖ్యలో ప్రజలకు సంబంధించిన ఈ సంక్లిష్ట సమస్యకు పరిష్కారాలు కనుగొనాలంటే రుతుస్రావాన్ని మహిళల సమస్యగా కాక మానవ సమస్యగా చూడాలి; పేదరికం, లింగ అసమానత, ప్రజారోగ్యం, విపత్తులు, వాతావరణ మార్పు, అభివృద్ధి, మౌలికవసతులతో సంబంధం వున్నఅంశంగా దీనిని పరిగణించాలి. ఇది ముఖ్యంగా మనిషి గౌరవం, సేవాదృష్టి, నెలసరి సంబంధిత బాధలు చెప్పుకోలేని అసంఖ్యాక మహిళల వేదనతో ముడివడివున్న మానవ సమస్య అని మనమంతా అంగీకరించాలి.** ■

**విజ్ఞప్తి**

**పాఠకులు, చందాదారులకు మనవి యోజన (తెలుగు) ఆఫీస్ ఫోన్ నంబర్ మారినది. కొత్త నంబర్**

**040-29550352**

**- సీనియర్ సంపాదకులు**



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



ప్రత్యేక వ్యాసం

# స్వయం సహాయక బృందాలు

✍ డాక్టర్ కె. కె. త్రిపాఠీ,
డాక్టర్ ఎస్. కె. వాడ్కర్

**ఎప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి మీద.. మరీ ముఖ్యంగా మహిళల అభివృద్ధిమీదనే భారత ఆర్థిక విధానాలు దృష్టిసారిస్తూ వచ్చాయి. పథకాల ద్వారా ప్రభుత్వం తీసుకునే చొరవ ఎప్పుడూ సామాజిక సమీకరణ, సామాజిక మూలధనం సమకూర్చటం, సమూహ వ్యాపార దక్షత, ఉమ్మడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు ద్వారా పౌరుల ఆదాయం పెంచటాన్ని లక్ష్యంగా పెట్టుకుంటూ వచ్చింది. ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర భారతదేశంలో విధాన నిర్ణేతలకు అత్యంత ప్రధానంగా మారింది.**

"లింగ సమానత్వం", "లింగ సాధికారత" సాధించేందుకు భారత ప్రభుత్వం అనేక విధానపరమైన చర్యలు తీసుకుంది. అందులో ఒకటి - స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించి ఆర్థికంగా చైతన్యపరచటం. సాధారణంగా ఒకే రకమైన సామాజిక, ఆర్థిక నేపథ్యానికి చెందిన, ఆర్థికంగా పేదవారైన వారితో కూడిన స్వచ్ఛంద సంఘాలే ఈ స్వయం సహాయక బృందాలు. వీరందరి లక్ష్యం స్వయం సేవ ద్వారా సామూహిక కార్యాచరణతో సమస్యలను పరిష్కరించుకోవటమే.

**స్వయం సహాయక బృందాల సారధ్యంలో మహిళా సాధికారతకు కృషి**

ప్రొఫెసర్ యూనస్ "గ్రామీణ్ బాంక్" నమూనా ఆధారంగా 1984 లో మొట్టమొదటిసారిగా స్వయం సహాయక బృందాల ద్వారా సామాజిక సమీకరణ, వ్యాపారాభివృద్ధి భావనను ప్రవేశపెట్టారు. మొదట్లో జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బాంక్ (నాబార్డ్) తోబాటు ప్రభుత్వ జాబితాలో చేర్చిన స్వచ్ఛంద సంస్థలు ఈ వ్యవస్థకు రూపకల్పన చేశాయి. ఇందులో భాగంగానే స్వయం సహాయక బృందాలు, బ్యాంకుల అనుసంధాన కార్యక్రమం జరిగింది. 1990 లో భారతీయ రిజర్వ్ బ్యాంక్



(ఆర్బిఐ) స్వయం సహాయక బృందాలను ప్రత్యామ్నాయ రుణప్రవాహ నమూనాగా గుర్తించింది. దీంతో దేశంలో అభివృద్ధి బాంకింగ్ లో సమూలమైన మార్పు వచ్చింది. అటు డిపాజిట్లకు, ఇటు ఋణాలకు, హామీరహిత రుణాలకు, ప్రాజెక్ట్ /అవసరంతో నిమిత్తం లేని విధంగా స్వయం సహాయ బృందాలు సమూహ ఆధారిత ఖాతాదారులయ్యాయి. ప్రొఫెసర్ ఎస్. ఆర్. హషీమ్ (1997) కమిటీ భారత ప్రభుత్వపు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన, ఉపాధి సృష్టి పథకాలను సమీక్షించింది. వ్యక్తిగత లబ్ధిదారు విధానం స్థానంలో సమూహ ఆధారిత వ్యాపారాభివృద్ధి విధానం అమలు చేయాలని ఈ కమిటీ సిఫారు్స చేసింది. ఫలితంగా సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం (ఐఆర్‌డీపీ), దాని అనుబంధం పథకాలను విలీనం చేసి వాటి స్థానంలో స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన (ఎస్‌జిఎస్‌వై) ప్రారంభించారు. స్వయం సహాయక బృందాల ఏర్పాటు ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించి 1999-2011 కాలంలో వారిని పేదరికం నుంచి పైకి తీసుకురావటం దీని లక్ష్యం.

ప్రొఫెసర్ ఆర్. రాధాకృష్ణ (2009) కమిటీ ఎస్ జి ఎస్ వై పనితీరును సమీక్షించి దాని నిర్మాణంలో మార్పులు సూచించింది. పేదరిక నిర్మూలన ప్రక్రియ పైనుంచి కిందికి సాగటం అనే నమూనా కాకుండా ఒక సమూహ యాజమాన్యంలో జీవనోపాధి అనే నమూనాను సిఫార్సు చేసింది. అలా జరగాలంటే జాతీయ, రాష్ట్ర స్థాయి మొదలు తాలూకా, బ్లాక్ స్థాయిదాకా ఒక సున్నితమైన వ్యవస్థ ఏర్పడి అండగా నిలవాల్సి ఉంది. అప్పుడే సామాజిక సమీకరణ, బలమైన క్షేత్రస్థాయి సంస్థల నిర్మాణం జరిగి అవిచ్ఛిన్నంగా 6-8 సంవత్సరాలపాటు అవి వెన్నంటి ఉంటాయి. దీనివలన వివిధ నగదు అందుబాటు విధానాలు, సీజన్లవారీ కార్యకలాపాలు, అవసరమైన మద్దతు నేపథ్యంలో

రచయితలు : డాక్టర్ త్రిపాఠి, ఎరువుల శాఖలో ఆర్థిక సలహాదారు,
డాక్టర్ వాడ్కర్, పూణేలోని వామ్నికామ్ విద్యాసంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్. ఇందులో అభిప్రాయాలు వారి వ్యక్తిగతం.
ఈ -మెయిల్: tripathy123@rediffmail.com



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పేదలు రకరకాల కార్యకలాపాల ద్వారా జీవనోపాధి పొందగలుగుతారని అంచనావేశారు. స్వయం సహాయక బృంద సభ్యులను సామాజిక భద్రత/సంక్షేమ పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేయటానికి కూడా ప్రాధాన్యమిచ్చారు. స్వయం సహాయక బృందాల ఉద్యమాన్ని సంస్థాగతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఆ విధంగా ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ సిఫార్సుల ఆధారంగా ఎస్‌జిఎస్‌వైని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎం)గా పునర్నిర్మాణం జరిపింది. సునిశితంగా దృష్టి సారించటానికి, పేదరిక నిర్మూలన పనులను వేగవంతంచేయటానికి 2010 డిసెంబర్ 9 న ఇది ప్రారంభమైంది. ఎన్ ఆర్ ఎల్ ఎం మిషన్ 2011జూన్ 3 నా మొదలైంది. ఎస్ జి ఎస్ వై సంపూర్ణంగా మార్పు చెంది 2013 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఇదే ఆ తరువాత దీన్ దయాళ్ అంత్యోదయ యోజన- జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డీఏవై- ఎన్‌ఆర్‌ఎల్‌ఎం)గా పేరు మార్చుకుంది.

**డీఏవై- ఎన్‌ఆర్‌ఎల్‌ఎం : మహిళాసాధికారత**


2011 నుంచి అమలులో ఉన్న డీఏవై- ఎన్‌ఆర్‌ఎల్‌ఎంను జంట లక్ష్యాలతో చేపట్టారు. అందులో గ్రామీణ పేద మహిళలను స్వయం సహాయక బృందాలుగా సమీకరించటం ఒక లక్ష్యమయితే, వారు ఆర్థిక కార్యకలాపాలు చేపట్టేలా అదే పనిగా తోడ్పాటు అందించటం రెండోది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ కింద ప్రస్తుతం నడుస్తున్న డీఏవై- ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకం దేశంలోని వివిధ రాష్ట్రాలలో స్వయం సహాయక బృందాలను పెద్ద ఎత్తున వ్యవస్థాగతం చేయటం మీద ప్రధానంగా దృష్టి సారించింది. నిరుపేద కుటుంబాలకు ఆదాయం తెచ్చిపెట్టే స్వయం ఉపాధి మార్గాలకు, వారి నైపుణ్యాధారిత వేతన పెంపుకు ప్రోత్సహించటం ద్వారా పేదరిక నిర్మూలన దీని లక్ష్యం. దీనివలన పేదలకోశం బలమైన సంస్థలు రూపు దిద్దుకొని వారి జీవనోపాధిలో చెప్పుకోదగిన, సుస్థిరమైన పురోగతి కనిపిస్తుంది. దాదాపు 9 కోట్ల గ్రామీణ పేద కుటుంబాలలో కనీసం కుటుంబానికో మహిళా చొప్పున నిర్దిష్ట సమయంలోగా స్వయం సహాయక బృందంలో చేరాలన్నది ఈ పథకం లక్ష్యం. 2013-14 నుంచి మహిళా స్వయం సహాయక బృందాలు ఆదాయం తెచ్చిపెట్టే కార్య కలాపాల కోసం బాంకులనుంచి మొత్తం రూ. 3.56 లక్షలకోట్ల రుణం పొందగలిగారు.

సార్వత్రిక సామాజిక సమీకరణ మీద దృష్టిపెట్టి లక్షిత గృహాలన్నీటినీ చేర్చటం; మూడంచెల సంస్థాగత నిర్మాణం దీని ప్రాధాన్యాలు. వార్డు స్థాయిలో స్వయం సహాయక బృందాలు, గ్రామ స్థాయిలో గ్రామ సంస్థలు (వివోలు), క్లస్టర్/బ్లాక్ స్థాయిలో క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సిఎల్ఎఫ్ లు) ఉండటమే ఈ మూడంచెల విధానం. సార్వత్రిక ఆర్థిక భాగస్వామ్యం; స్వయం సహాయక బృందాల సభ్యులకు ఇప్పుడున్న ఉపాధి అవకాశాల పెంపు, విస్తరణబీ వ్యాపార దక్షత పెంపు ద్వారా మానసికంగా, సామాజికంగాయం ఆర్థికంగా, రాజకీయంగా వారిని బలోపేతం చేయటం దీని లక్ష్యాలు.

స్వయం సహాయ బృందాల ఉద్యమం ఐదు(పంచ)సూత్రాలను పాటిస్తుంది. అవి: క్రమం తప్పని సమావేశాలు, క్రమం తప్పని పొదుపులు, క్రమం తప్పని అంతర్గత రుణాలు, సకాలంలో రుణాల చెల్లింపు, ఎప్పటికప్పుడు ఖాతా పుస్తకాలు రాయటం. వీటికి తోడు మరో ఐదు సూత్రాలను కూడా ఇప్పుడు పాటిస్తున్నారు. అవి: ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత; విద్య; పంచాయితీరాజ్ సంస్థలలో చురుకైన భాగస్వామ్యం; హక్కులు, పథకాలను అందుకోవటం, సుస్థిర జీవనోపాధులకోసం అవకాశాలు సృష్టించుకోవటం. వీటన్నిటినీ ఉమ్మడిగా డీఏవై- ఎన్‌ఆర్‌ఎల్‌ఎం కింద దశసూత్రాలుగా పిలుస్తారు.

**మహిళల వ్యాపార దక్షత, ఆర్థిక పురోగతి**

వ్యాపారాభిలాష సంస్కృతి కొరవడటం, సమూహాధారిత వ్యాపార విభాగాలకు అప్పు దొరకకపోవటంలాంటి సమస్యలు అనేక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలకు దారితీసాయి. ప్రజలను సమీకరించి ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తే ఆర్థిక ప్రక్రియలో వారు చురుగ్గా పాల్గొనటమే కాకుండా తమ సంక్షేమానికి, మొత్తం సమాజ సంక్షేమానికి దోహదపడతారు. కొత్త వ్యాపార సంస్థలు లాభదాయకం కావాలంటే సరైన అవకాశాన్ని లేదా ప్రాజెక్టును ఎంచుకోవటమన్నది చాలా కీలకం. అవకాశాలను, వనరులను (భౌతిక, మానవ) విజయవంతంగా వాడుకోవాలంటే అందుకు తగిన వ్యవస్థ సిద్ధమై ఉండాలి. స్వయం సహాయక బృందాలు తమ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన వనరులు సృష్టించుకోవటానికి తమలో తావే అప్పులిచ్చుకోవటం మీద, బాంకులతో అనుసంధానం ద్వారా వచ్చే అప్పులమీద ఆధారపడతాయి. అయితే, వారి వృత్తిపరమైన






Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అవకాశాలు అనేక సందర్భాలలో వారి నిర్వహణా సామర్థ్యానికి తగినట్టుగా ఉండటంలేదు. అందుకే వారి కార్యకలాపాలు సుస్థిరంగా ఉండేట్టు చేయలేకపోతున్నాయి. వ్యాపార దక్షత విషయంలో ఆర్థిక వేత్తలు గుర్తించిన మూడు అంశాలు ఇలా ఉన్నాయి: (ఎ) అనిశ్చితి, రిస్క్ (బి) నిర్వహణాసామర్థ్యం (సి) నవకల్పనలను సృజనాత్మకంగా వాడుకోవటం. దీనికోసం లక్షలాది స్వయం సహాయక బృందాలు సాధికారత సంపాదించుకోవాల్సి ఉంది. అందుకే, స్వయం సహాయక బృందాల ఆధీనంలో, యాజమాన్యంలో ఉన్న సమూహ ఆధారిత వ్యాపార సంస్థలను బలోపేతం చేస్తే, అవి స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వాడుకుంటూ, వాటితో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్థానిక అవసరాలకు తగిన లాభదాయకమైన ఉత్పత్తులు తయారు చేస్తూ స్థానికుల ఆమోదం పొందగలుగుతాయి. స్వయం సహాయక బృందాల ద్వారా తగిన వృత్తి అవకాశాలతో సమూహ ఆధారిత చర్యలతో తక్కువ వనరులున్నా ఆదాయమిచ్చి ఆర్థిక పురోగతికి, పేదరిక నిర్మూలనకు దోహదం చేస్తూ ఉపాధి కల్పించటాన్ని 1 వ నమూనా వివరిస్తుంది. అందుకే, చేపట్టదలచుకున్న ఆర్థిక కార్యకలాపం గురించి ముందుగానే సరైన పద్ధతిలో మంచిచెడ్డలు విశ్లేషించి లాభదాయకతను అంచనా వేయటంతోబాటు సరికొత్త మార్గాలను ఎప్పటికప్పుడు అన్వేషిస్తూ ఉండటం చాలా అవసరం.

### డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం ద్వారా సాధికారత ప్రక్రియ

తన విలువను తాను అనుభూతి చెందటం, స్వయం సహాయం ప్రాధాన్యాన్ని గుర్తించటం అనే మానవ స్వభావపు ప్రాథమిక మానసిక సూత్రమే డీఏవై- ఎన్ఆర్ఎల్ఎంకు ఆధారబిందువు. చిన్నవే అయినా, సామాజిక సమీకరణ ద్వారా ఏర్పడిన స్వయం సహాయక బృందాల ద్వారా ఆర్థికంగా అణగారిన వర్గాలకు సుస్థిరమైన ఆర్థిక సంస్థల ద్వారా ఋణ సౌకర్యం కల్పించాల్సిన అవసరాన్ని ఈ పథకం బాగా గుర్తించింది. ఈ బృందాలలోని మహిళా



సభ్యులను సాధికారం చేసే ప్రక్రియలో నాలుగు స్తంభాలు పనిచేస్తాయి.

అలాంటి స్తంభాలలో మొదటిది – సామాజిక సమీకరణ, సమూహనిర్మాణం, పేదల కోసం సుస్థిర సంస్థలను ప్రోత్సహించటం. ఇప్పటిదాకా 5.6 కోట్ల మంది గ్రామీణ మహిళలను సమీకరించి 68 లక్షల స్వయం సహాయక బృందాలుగా చేశారు. ఎన్ఆర్ఎల్ఎం కింద ప్రాథమిక స్థాయిలో 2.93 లక్షల వివో లు, ద్వితీయ స్థాయిలో 25,467 మంది సిఎల్ఎఫ్‌లు తయారయ్యారు. ఈ సమూహ ఆధారిత సంస్థలు కీలక సూత్రాలైన ప్రజాస్వామిక పాలన, ఆర్థిక జవాబుదారీతనం పాటిస్తూ స్థానికపాలనలోనూ, అభివృద్ధిలోనూ పాల్గొనటం, జీవనోపాధి అంశాలను చర్చించటంలో కీలకపాత్ర పోషిస్తాయి. పేద సభ్యులమీద ప్రభావం చూపే సామాజిక సమస్యల మీద కూడా రేయింబవళ్ళు దృష్టి పెడుతూ వారి హక్కులు వారికి దక్కేలా, ప్రభుత్వ సేవలు అందేలా చూస్తాయి.

ఆ తరువాత స్తంభం ఆర్థిక భాగస్వామ్యం కల్పించటం. ఇది డిమాండ్, సప్లై జోక్యాల మీద దృష్టి సారిస్తుంది. డిమాండ్ వైపు జోక్యాలు సమర్థవంతంగా ఖాతాల నిర్వహణకు, స్వయం సహాయక బృందాలకు మూలధనం సమకూర్చటానికి, సకాలంలో అప్పు తీర్చే సంస్కృతిని ప్రోత్సహించటానికి, ఆర్థిక అక్షరాస్యతకు, కౌన్సిలింగ్‌కు, మళ్ళీ అప్పు ఇవ్వటానికి వీలుగా సూక్ష్మ పెట్టుబడి ప్రణాళికల తయారీకి, సమూహ ఆధారిత వసూళ్ళ యంత్రాంగాన్ని వ్యవస్థీకృతం చేయటంలో దోహదపడతాయి (2 వ బొమ్మ). ఇక సప్లై వైపు జోక్యాల విషయానికొస్తే, అన్నీ రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి బాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి)కి సబ్‌కమిటీల ఏర్పాటు, స్వయం సహాయక బృందాల భావన, వాటి ఆచరణ విధానాలు, అవసరాలు బాంకర్లకు అర్థమయ్యేలా వారికి క్షేత్రస్థాయి పర్యటనలు, వర్క్ షాపులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం, అన్నీ బాంకు శాఖల్లో బాంక్ సఖిల నియామకం, మారుమూల ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ బాంకింగ్ సేవలు అందించే నమూనాల రూపకల్పన, బ్లాక్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా క్రమం తప్పకుండా క్రెడిట్ కమిటీ సమావేశాలు జరిగేట్టు చూడటం, బీమా చేయటం ద్వారా రిస్క్ తగ్గించటం లాంటివి చేపట్టాలి.

మహిళా సాధికారతలో మూడో స్తంభం జీవనోపాధులు. అందుకు కారణం పేద కుటుంబాలు ఎప్పుడూ అప్పులభారం, ఆహార అభద్రత, అత్యవసర ఆరోగ్య సమస్యలు, వలసలు లాంటి సమస్యలతో సతమతమవుతూ ఉంటాయి. వ్యవసాయం, వ్యవసాయేతర ఆదాయాన్ని సుస్థిరం చేసుకోవటం కష్టం కాబట్టి జీవనోపాధికి ప్రాధాన్యముంది. ఇప్పుడున్న ఆదాయవనరులను పటిష్టపరచుకోవటం, చిన్న చిన్న వ్యాపారాల ద్వారా కొత్తగా వస్తున్న మార్కెట్లలో అవకాశాలు పెంచుకోవటం, స్వయం ఉపాధి, నైపుణ్యాధారిత ఉపాధి చాలా అవసరం. ఈ కార్యకలాపాలు సుస్థిర వ్యవసాయం మొదలుకొని సేంద్రియ వ్యవసాయం, కలపేతర అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించటం, సామర్థ్యం పెంపు ప్రక్రియ దాకా రకరకాల చర్యలున్నాయి ఎన్ఆర్ఎల్ఎంలో ఒక ఉప అంశమైన మహిళా కిసాన్ సశక్తీకరణ్ పరియోజన (ఎంకెఎస్‌పి) కింద దాదాపు 35.88 లక్షల మహిళారైతులకు రసాయనేతర వ్యవసాయం, పర్యావరణ కార్యకలాపాలలో అండ లభించింది. కలపేతర అటవీ ఉత్పత్తుల విషయంలో చొరవలు, వివిధ రాష్ట్రాలలో మొక్కజొన్న, మామిడి, ఉద్యానవన ఉత్పత్తులు, పాడి, గొర్రెల వంటి అనేక వస్తువుల మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

సదుపాయాల కల్పన జరిగింది. ఈ కృషి సుస్థిరంగా కొన సాగుతూ ఉండాలనే లక్ష్యంతో ఎన్ఆర్ఎల్ఎం 31,889 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సాయంతో సమూహ ఆధారిత జీవనోపాధి విస్తరణ సేవలను రూపొందించింది. ఈ పథకం మహిళా స్వయం సహాయక బృందాలను వ్యవసాయేతర జీవనోపాధులు చేపట్టేలా చేసింది. గ్రామీణ అంకురసంస్థల వ్యాపారదక్షత పథకం (ఎస్‌విఇపి) ద్వారా వ్యవసాయేతర రంగంలో అంకుర సంస్థలకు ప్రోత్సాహం లభించింది. ఈ చొరవ వల్ల 2015 నుంచి ఇప్పటిదాకా 125 బ్లాక్‌లలో 1.82 లక్షలమంది వ్యాపారాభిలాషులకు లబ్ధి చేకూరింది. 30,352 వ్యాపార సంస్థలు ఏర్పాటయ్యాయి.

సాధికారతలో నాలుగో స్తంభం సామాజిక భాగస్వామ్యం, సంలీనం. స్వయం సహాయక బృందాలు నెలకొల్పిన వేదికలు అనేక ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు మరింత మెరుగ్గా అమలుచేయటానికి దోహదం చేశాయి. స్థానిక అధికారులు ప్రభుత్వ పెట్టుబడులను అర్థవంతం చేసి మన్నికైన, ఉత్పాదక, సుస్థిర ఆస్తుల సృష్టికి దోహదం చేసి గ్రామీణులకు జీవనోపాధులు కల్పించగలిగే అవకాశం కలిగింది. డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం కింద స్వయం ఉపాధి కార్యకలాపాలను, పంచాయితీరాజ్ సంస్థలు, గ్రామీణాభివృద్ధి, జిల్లా/బ్లాక్ స్థాయి విభాగాల ఇతర పథకాలు, కార్యకలాపాల వనరులతో ఫలితాలు రాబట్టే వీలు కలిగింది.

**సమస్యలు, సవాళ్ళు**

స్వయం సహాయక బృందాల ఉద్యమం 1980 లలో పొదుపుతో మొదలై 2000 నుంచి జీవనోపాధి ఆధారిత ఆర్థిక సాధికారత విధానంలోకి మారటానికి డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం దోహదం చేసింది. ఫలితంగా, 70 లక్షల స్వయం సహాయక బృందాలు భారతదేశంలో అనధికార సంస్థలుగా రూపుదిద్దుకొని 3.27 లక్షల వీవోలతో, క్లస్టర్/ బ్లాక్ స్థాయిలో 28,000 మంది క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్స్ (సిఎల్ఎఫ్‌లు) గా పటిష్టపడ్డాయి.




ఈ ఉద్యమాన్ని సుస్థిరం చేసి పోటీకి తట్టుకునేట్టు చేయటానికి దీన్ని అత్యాధునికం చేసి రాష్ట్రాలన్నీటిలో పెద్ద ఎత్తున ఇలాంటివి సృష్టించాల్సి ఉంది. ఇది జరగాలంటే సంస్థాగత నిర్మాణం కోసం ఇప్పుడున్న సిఎల్ఎఫ్ లకు చట్టబద్ధత కల్పించాలి. దీనికి కూడా ప్రణాళికారచన జాగ్రత్తగా జరగాలి. రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్‌లలో అత్యధిక భాగం మార్పు దశలో ఉన్నాయి. స్వయం సహాయక బృందాల సమాఖ్య మూడంచెల నిర్మాణానికి అండగా నిలిచే ఎలాంటి చట్టాలు సరిపోతాయో, ఇంకా ఎలాంటి కొత్త చట్టాలు అవసరమో పరిశీలిస్తున్నాయి. ఎక్కువ రాష్ట్రాలు సిఎల్ఎఫ్ లకు చట్టపరమైన చట్రం ఎలా ఉండాలో ఆలోచిస్తున్నాయి. పట్టిక-1 అంశాలవారీ అవరోధాలు వాటి పరిష్కార మార్గాలను సూచిస్తోంది.

సమూహ స్థాయిలో మహిళల వ్యాపారా దక్షతాభివృద్ధి వారు సామాజిక, ఆర్థిక కోణంలో ఎంతమేరకు సాధికారమయ్యారనే దానిమీద ఆధారపడి ఉంటుంది. మహిళల స్వయం సహాయక బృందాల ద్వారా లభించే వంటి సామూహిక సాధికారత నాలుగు బలమైన స్తంభాలమీద నిలబడి ఉంటుంది. అవి

(i) సామాజిక సమీకరణ, పేదల కోసం సుస్థిరమైన సంస్థల ఏర్పాటు;

(ii) సార్వత్రిక ఆర్థిక భాగస్వామ్య కల్పన;

(iii) ఋణవిముక్తి, ఆహార భద్రత, ఆరోగ్య వ్యయాలు, వలసలనుంచి కాపాడగలిగే జీవనోపాధి;

(iv)అనేక అభివృద్ధి పథకాలలో సామాజిక భాగస్వామ్య కల్పన

డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం అనుసరించే గ్రామ వ్యాపార దక్షతాభివృద్ధి విధానం స్థానికుల వ్యాపారాభిలాషకు ప్రేరణశక్తిగా నిలుస్తుంది. ఆ విధంగా గ్రామీణ నిరుద్యోగ యువతను స్వయంగా స్థానిక వ్యాపారాలు చేపట్టేలా ప్రోత్సాహిస్తుంది. మరిన్ని స్వయం సహాయక బృందాల సమీకరణమీద దృష్టి పెట్టటం, గ్రామీణ వ్యవసాయ, వ్యవసాయేతర మౌలికసదుపాయాల సృష్టిలో వారి సాయం అందుకోవటం ద్వారా గ్రామీణ జీవనోపాధులు మెరుగు పడతాయి. ఇప్పుడు డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం కింద చేపట్టే సరికొత్త, ఆలోచనాత్మక గ్రామీణ వ్యాపారాల సామర్థ్యం ఇలా ఉంటుంది:

(ఎ) స్వయం సహాయక బృందాలు, రైతుల ఆర్థిక భాగస్వామ్యానికి హామీ;

(బి) ఇంటి ఆదాయం పెరుగుదల;

(సి) లక్షలాది గ్రామీణ యువతకు శిక్షణ, ఉద్యోగావకాశాల హామీ;

(డి) సమూహ స్థాయిలో వ్యవసాయ, వ్యవసాయేతర రవాణా సదుపాయాల కల్పన.

ఈ సామర్థ్యం వాస్తవరూపం ధరించాలంటే సామాజిక సమీకరణ, పేదల సంస్థలను ప్రోత్సహించటం, శిక్షణ, సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక భాగస్వామ్య కల్పన, వైవిధ్యమతో కూడిన జీవనోపాధులు, వివిధ పథకాల ఫలితాల విలీనం లాంటి అనేక కీలకమైన అంశాలు పరిగణిస్తూ, డీఏవై- ఎన్ఆర్ఎల్ఎంలోని భాగస్వాముల అభిప్రాయాలు స్వీకరిస్తూ ఉమ్మడిగా ఈ అవరోధాలు దాటాలి.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## పట్టిక 1: డీఏవై - ఎన్ఆర్ఎల్ఎం కింద సాధికారిత కొలమానాలు, అవరోధాలు, పరిష్కారాలు

| క్రమ సంఖ్య | సాధికారత కొలమానాలు | అవరోధాలు, పరిష్కారాలు |
|---|---|---|
| 1. | సార్వత్రిక సామాజిక సమీకరణ | పథకాల లబ్ధి పొందటానికి పేదలను గుర్తించి, చేర్చటమన్నది ఒక సవాలుగా మిగిలింది. స్థానికంగా ఎక్కడికక్కడ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్‌పిలను) తీర్చిదిద్ది వారిద్వారా గ్రామీణ పేదలను గుర్తించటానికి, సామూహిక వ్యాపార దక్షతలో ఆ పేదలను భాగస్వాములను చేయటానికి ఒక ప్రయత్నం జరగాలి. గ్రామాన్ని, అక్కడి సమూహాల తీరుతెన్నులను అర్థం చేసుకోవటానికి ఆ సీఆర్పీలే సరైనవారు. సంబంధిత భాగస్వాములను ఒప్పించి స్వయం సహాయక బృందాల నెట్‌వర్క్‌కు అండగా నిలబడేట్టు చేయగలరు. ఇది కేవలం సేవల అందుబాటును పెంచటమే కాకుండా ఆర్థిక పురోగతికి అవసరమైన సామాజిక ఐక్యమత్యాన్ని పెంచుతుంది. |
| 2. | పేదరిక నిర్మూలన సంస్థలకు ప్రోత్సాహం | సమాఖ్యల చట్టపరమైన నిర్మాణం మీద సైద్ధాంతిక స్పష్టత కొరవడటం, సిఎల్ఎఫ్‌ల పాత్ర, స్వరూపాలలో మార్పులు, వ్యాపార కార్యకలాపాల నిర్వహణలో సిఎల్ఎఫ్ బోర్డు సభ్యుల సమర్థతారాహిత్యం కారణంగా వివో స్థాయిలోనూ, సిఎల్ఎఫ్ స్థాయిలోనూ నిపుణులు, సుశిక్షితులైన యాజమాన్యం, సిబ్బంది మానవ వనరుల అవసరం ఏర్పడింది. వార్డు స్థాయిలో స్వయం సహాయక బృందాలు, గ్రామస్థాయిలో వివో, క్లస్టర్/బ్లాక్ స్థాయిలో సిఎల్ఎఫ్‌తో కూడిన మూడంచెల వ్యవస్థ ఏర్పాటు ద్వారా అందుబాటులో ఉన్న వనరులు వాడుకుంటూ ఈ సమూహాల జీవనోపాధిని ప్రోత్సహించవచ్చు. దీనివలన మహిళా స్వయం సహాయక బృందాలు స్వీయ నిర్ణయాలతో నడుపుకునే వ్యవస్థ నిర్మితమవుతుంది. మద్యపానం, కులఘర్షణలు, గృహహింస, బాలకార్మిక వ్యవస్థ లాంటివి తగ్గిపోయి గ్రామసభల్లో పాల్గొనటం పెరుగుతుంది. |
| 3. | శిక్షణ, సామర్థ్యం పెంపు, నైపుణ్యాభి వృద్ధి | సరైన శిక్షణాప్రణాళికలు లేకపోవటం, నాణ్యమైన శిక్షణా సామగ్రి కొరత, మెరుగైన శిక్షణాసంస్థల లేమి వలన స్వయం సహాయక బృందాల సామర్థ్య నిర్మాణ పెంపు దెబ్బతిన్నది. అనుభవమున్న సంస్థల ద్వారా స్వయం సహాయక బృందాలకు క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తూ సామర్థ్యం అంచనా వేయటంతోబాటు బృందాల నాయకులకు, వారి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సామర్థ్యాన్ని పెంచితే పంచాయితీరాజ్ సంస్థలతో సహా భాగస్వాములకు స్వయం సహాయక బృందాల సామర్థ్యం తెలియజెప్పవచ్చు. వ్యాపారాభివృద్ధితో ఈ బృందాల సాధికారత పెంచవచ్చు. |
| 4. | సార్వత్రిక ఆర్థిక భాగస్వామ్యం | స్వయం సహాయక బృందాల అన్ని అంచెల్లోనూ ఏకరూప ఆర్థిక నిర్వహణా వ్యవస్థ లేకపోవటం వలన బాంక్ ఖాతాల్లో పురోగతి, ఆర్థిక అక్షరాస్యతలో మెరుగుదల, సభ్యుల అవగాహనా సామర్థ్యం కుంటుపడ్డాయి. ఆర్థిక భాగస్వామ్యపు సప్లై-డిమాండ్ మీద దృష్టిసారించటం, ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించటం, మూలధనం సమకూర్చటం ఆర్థిక సంస్థలతో అనుసంధానం చేయటం, వ్యాపార ఉత్తరప్రత్యుత్తరాలు నెరపటం, బాంక్ మిత్ర తరహా సాముదాయక మధ్యవర్తులను ప్రోత్సహించటం ద్వారా సూక్ష్మ బీమా సేవలను సార్వజనీనం చేయటం తక్షణ అవసరం. |
| 5. | బహుముఖ, వైవిధ్యభరిత జీవనోపాధులు | ఇప్పుడున్న జీవనోపాధులను, వాటి వైవిధ్యత పెంచి స్థిరీకరించటంలో, విస్తరించటంలో, అందరికీ అందుబాటులోకి తీసుకుపోవటంలో పురోగామి నాయకత్వం లేకపోవటం ఒక లోపంగా మారి సన్నకారు వ్యాపారాలమీద ప్రతికూల ప్రభావం పడింది. జీవనోపాధి కార్యకలాపాలు ప్రధానంగా వినియోగానికి సంబంధించినవి. వీటిలో వాణిజ్య లక్ష్యాలు, మార్కెట్ అనుసంధానాలు కరవయ్యాయి. ఈ లోపాన్ని భర్తీ చేయటానికి రిస్క్ ఎదుర్కోగలిగే జీవనోపాధులను ప్రోత్సహించే కృషి జరగాల్సి ఉంది. ఇప్పుడున్న జీవనోపాధులను మరింతగా విస్తరించటానికి, కొత్త అవకాశాలు వెదకటానికి తోడుగా ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన మీద, మార్కెటింగ్ సహాయం మీద దృష్టిపెట్టి సకాలంలో సేవలు, భద్రత, హక్కులు కల్పించాల్సి ఉంది. |
| 6. | స్థానిక సమూహాల తోడ్పాటు ఉండే నిర్మాణం | వ్యాపారవాతావరణం కల్పించటం, నైపుణ్యాభివృద్ధి, అమ్మకాల వనరులను గుర్తించటం, రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల రూపకల్పన, స్వయం సహాయక బృందాలలోనే సమర్థవంతమైన మానవవనరుల అందుబాటు ఉండేట్టు చూడాల్సి ఉంటుంది. అప్పుడే సామూహిక జీవనోపాధి కార్యకలాపాలకు, సర్వతోముఖాభివృద్ధికి వీలు కలుగుతుంది. పైగా, వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలలో మహిళల సామర్థ్యం పెంచి ప్రభుత్వ, మార్కెట్ సంస్థల, పథకాలను అందుకునే అవగాహన పెంచటం వలన గ్రామీణ నిరుద్యోగ యువతను స్వయం ఉపాధి పొందిన వ్యాపార దక్షులుగా మార్చవచ్చు. ప్రభుత్వంతో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థతో తగిన విధంగా అనుసంధానం చేయటంతో బాటు వెలుపలి నుంచి సాంకేతిక మద్దతు ఇవ్వటం వలన సాముదాయక సంస్థలు నిలదొక్కుకుంటాయి. |
| 7. | పథకానుగుణ అనుబంధాలు | పేదల సంస్థలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా పథకానుగుణంగా అనుబంధాలు పెంచటానికి క్షేత్రస్థాయి విలీనాలు తక్షణ అవసరం. ప్రధానంగా కేంద్ర మంత్రిత్వశాఖలు, విభాగాలు, రాష్ట్రాల పథకాల మధ్య అనుసంధానత పెరగాలి. స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజ సంస్థల మధ్య భాగస్వామ్యం, పంచాయితీరాజ్ సంస్థలతో అనుసంధానం వలన పరస్పర లాభదాయకమైన సంబంధం ఏర్పడి ప్రభుత్వ పథకాల అందుబాటు పెరిగి ప్రజలకు మెరుగైన జీవితం లభిస్తుంది. ■ |



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



ప్రత్యేక వ్యాసం

# మహిళా క్రీడాకారులు : మానసిక అంశాలు


ప్రొఫెసర్ ఆర్. సుబ్రమణియన్,
డాక్టర్ సి. కుబేంద్రన్,
డాక్టర్ ఎ. జయచిత్ర

ఒక క్రీడాకారిణి అంతర్జాతీయ వేదికలపై క్రీడలు-ఆటల్లో అత్యుత్తమంగా రాణించడంలో మానసిక-భావోద్వేగ సంతులనం ఎలా దోహదం చేస్తుందో వివరించడమే ఈ వ్యాసం ఉద్దేశం. కఠిన పోటీ పరిస్థితులలో మహిళా అథ్లెట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడానికి తగిన మనో బలాన్నిచ్చే సాధనం మానసిక దృఢత్వమే. పోటీ పరిస్థితులతో నిమిత్తం లేకుండా ఒక అథ్లెట్ తన ప్రతిభానైపుణ్యాల అత్యున్నత స్థాయిని స్థిరంగా ప్రదర్శించగల సామర్థ్యమే మానసిక దృఢత్వం.

క్రీడా శిక్షణ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించేది క్రీడా మనోతత్వశాస్త్రమే. అలాగే వివిధ మానసిక స్థాయులు, లక్షణాలు క్రీడా సామర్థ్య ప్రదర్శనను ప్రభావితం చేసే తీరును విశ్లేషిస్తుంది. నైపుణ్య సాధనలో తమ మానసిక-శారీరక సామర్థ్య వినియోగానికి క్రీడాకారులు ఏ మేరకు సిద్ధపడతారన్న అంశంపైనే క్రీడా విజయం గణనీయంగా ఆధారపడి ఉంటుంది. కాబట్టే క్రీడా మనోతత్వ శాస్త్రానికి ఇక్కడా కీలకపాత్ర అవుతుంది. ఆ మేరకు "శారీరక దృఢత్వం, నైపుణ్యం, సంసిద్ధతలు క్రీడల్లో విజయాన్ని కొంతవరకూ మాత్రమే నిర్ణయించగలవు. కానీ, వీటితోపాటు ఆత్మవిశ్వాసం, ప్రేరణ, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణ వంటి మానసిక అంశాలు కూడా విజయాన్ని ప్రభావితం చేస్తాయి." - దామన్ బర్టన్ తదితరులు-2008

### మానసిక లక్షణాలు

"సానుకూల దృష్టితో కూడిన లక్ష్యాలు... ముఖ్యంగా కొత్త లేదా కష్టసాధ్యమైన నైపుణ్యాలకు సంబంధించి సాధారణంగా ప్రభావశీలమైనవిగా ఉంటాయి. క్రీడాకారులు తమ సామర్థ్యాన్ని కచ్చితంగా ప్రదర్శించడంపై దృష్టి సారించేందుకు అవి తోడ్పడటమే ఇందుకు కారణం. అంతేకాకుండా సానుకూల లక్ష్యాలు మరింత




ఆత్మవిశ్వాసానికి, అంతర్గత ప్రేరణకు దోహదం చేస్తాయి." -దామన్ బర్టన్ తదితరులు-2008

అనేకమంది క్రీడా నిపుణులు, శిక్షకులు నేడు మనో కల్పనకుగల శక్తిని గుర్తిస్తున్నారు. పంచేంద్రియ జ్ఞానాలను ఏకీకృతం చేయడంద్వారా క్రీడాకారుల మనోఫలకంపై ఓ అనుభవాన్ని సృష్టించడం లేదా పునఃసృష్టించడమే ఈ మనోకల్పనలో ప్రధానాంశం. క్రీడా నైపుణ్య

రచయిత: 1. ప్రొఫెసర్ ఆర్. సుబ్రమణియన్, ఇంఫాల్‌లోని 'నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (విద్యావిభాగం) హెడ్-డీన్;
2. డాక్టర్ సి. కుబేంద్రన్, చెన్నైలోని గవర్నమెంట్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో గ్రేడ్-1 ఫిజికల్ డైరెక్టర్;
3. డాక్టర్ ఎ. జయచిత్ర, చెన్నైలోని జిల్లా స్పోర్ట్స్-యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఇ-మెయిల్: profrsnsu@gmail.com



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




ఒలింపిక్ క్రీడలలో తొలి స్వర్ణపతకం సాధించిన భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడాకారుడుగా నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించారు.




టోక్యో ఒలింపిక్ క్రీడల మహిళా వెయిట్‌లిఫ్టింగ్ 49 కిలోల విభాగంలో మీరాబాయి చాను భారత్‌కు తొలి రజత పతకం సాధించిపెట్టారు.




టోక్యో ఒలింపిక్స్-2020 పురుషుల ఫ్రీస్టయిల్ కుస్తీపోటీ 57 కిలోల విభాగం ఫైనల్స్‌లో రవి దహియా 4-7 స్కోరుతో ఉగేవ్ జవూర్ చేతిలో ఓడినప్పటికీ భారత్‌కు రెండో రజత పతకం సాధించారు.

చిత్రణ కూడా ఆ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో సమానం. కాకపోతే ఆ చర్యకు సంబంధించిన అనుభవాన్ని క్రీడాకారులు తమ మనో ఫలకంపై మాత్రమే గమనించగలరు. విజయవంతమైన ప్రముఖ క్రీడాకారులలో ఆత్మవిశ్వాసమే ఒక కీలక నైపుణ్యంగా కనిపిస్తూంటుంది. ఆ మేరకు మానసిక దృఢత్వాన్ని నిర్వచించే కీలక నైపుణ్యం మానసిక నైపుణ్యమేనని పలువురు ప్రసిద్ధ అంతర్జాతీయ క్రీడాకారులు గుర్తించారు.

"క్రీడా ప్రతిభను విజయవంతంగా ప్రదర్శించాలంటే- ఏకాగ్రతసహా దాన్ని పక్కదోవ పట్టించే అంశాలను విస్మరించి లక్ష్యం మీద మాత్రమే దృష్టి నిలపగల సామర్థ్యం ముఖ్యం. నైపుణ్యంగల కొందరు క్రీడాకారులు పోటీలు జరుగుతున్న సమయంలో తమ ఆలోచనలకు పగ్గాలు వేయని కారణంగా వర్తమాన పరిస్థితులపై ఏకాగ్రత నిలపలేక పోతున్నారని నిపుణులు ఏనాడో గ్రహించారు. పరిణామాత్మక, మానసిక లక్షణాల సమ్మేళనం ఫలితంగా మానవుల ఏకాగ్రత వ్యవస్థ అనూచానంగా వెలుసుబారిందని పలు పరిశోధనలు కూడా పేర్కొంటున్నాయి." - బ్రైటన్ డబ్ల్యు.బ్రూయర్-2009

తమ శక్తిసామర్థ్యాలపై నమ్మకంతోపాటు అనేక రకాలుగా ఆత్మవిశ్వాసం కూడా అత్యంత ముఖ్యమైనదని క్రీడాకారులు గుర్తించారు. ఆ మేరకు శారీరక నైపుణ్య వినియోగం, అత్యున్నత స్థాయి శారీరక దృఢత్వం, కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడంసహా ఏకాగ్రత నిలపడం, జంకును నియంత్రించడం, పొరపాట్ల నుంచి గెలుపువైపు మళ్లడం, ఎదురుదెబ్బలు-ఆటంకాలను అధిగమించడం, అద్భుత ప్రావీణ్యం-వ్యక్తిగత సామర్థ్య ప్రమాణాల సాధన, ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ విజయం సాధించడం వంటి మానసిక నైపుణ్యాల వినియోగం అత్యావశ్యకం.

**మానసిక దృఢత్వం** అంటే- ఒక వ్యక్తి సామర్థ్యం లేదా వ్యక్తిత్వ లక్షణం. ఇది వారి మనోబలం, మానసికంగా బలోపేతం కావడాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. అలాగే ప్రతికూల ఫలితాలు, ఎదురుదెబ్బల నుంచి విజయంవైపు పరోగమించగల వ్యక్తి సామర్థ్యానికి ఇదొక గీటురాయి. అంతేగాక ఒకేతరహా ప్రతికూలతలు తమ పనిని లేదా సామర్థ్యాన్ని ప్రభావితం చేయడానికి తావివ్వనిదిగా ఉంటుంది. ఎంతటి కష్టతర, కలవరపెట్టగల పరిస్థితులున్నప్పటికీ మానసిక దృఢత్వంగల వ్యక్తి స్థిరత్వాన్ని, నిలకడను ప్రదర్శించగలడు.

"క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం కోసం వందలకొద్దీ గంటలు శ్రమిస్తారు. అయితే, కొందరు క్రీడాకారులు సదరు పోటీల కోసం మానసికంగా సిద్ధం కావడంపై శ్రద్ధ చూపని కారణంగా ఇంతటి కఠోర శ్రమ నిష్ఫలమవుతుంది. అయితే, తమ శారీరక శిక్షణకు మానసిక శిక్షణను జోడించే క్రీడాకారులు పోటీకి ముందు, పోటీల్లోనూ ఎంతటి ప్రతికూలతనైనా ఎదుర్కొనేందుకు తమను తాము గరిష్ఠంగా సిద్ధం చేసుకుంటారు. పోటీల రోజున సంభావ్య-అసంభావ్య పరిస్థితులను ఊహించి, క్రీడాకారులు అందుకు మానసికంగా సిద్ధమయ్యేలా క్రీడా మనోతత్వ నిపుణులు శిక్షణ ఇస్తారు. తదనుగుణంగా నైపుణ్యానికి పదును పెట్టుకునే పద్ధతులు, అనూహ్య పరిస్థితులకు తగిన ప్రణాళికలను వారు రూపొందిస్తారు." -బ్రైటన్ డబ్ల్యు.బ్రూయర్-2009

"క్రీడాకారులు మరింతగా సాధన చేస్తున్న కొద్దీ వారిలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మకత పెంపొందడానికి మానసిక దృఢత్వం దోహదం చేస్తుంది. అందువల్ల మనోబలంగల క్రీడాకారులు కొత్త పద్ధతులను ప్రయత్నించడమే కాకుండా అవసరమైతే వాటి అమలుకు వెనుకాడరు. మనోబలం ఉన్న క్రీడాకారులకు శారీరక, భావోద్వేగపరమైన సానుకూలతలు ఉండటమే కాకుండా గాయాలైనపుడు, కోలుకుంటున్న



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




కుస్తీ పోటీల్లో బజ్‌రంగ్ పూనియా కాంస్య పతకం సాధించారు.




మహిళల బాక్సింగ్ 69 కిలోల విభాగంలో లవ్లీనా బోర్గ్ హెయిన్ కాంస్య పతకం సాధించారు.




వరుసగా రెండు ఒలింపిక్స్‌లో గోల్ఫ్ మహిళా విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన తొలి మహిళగా అదితి అశోక్ చరిత్ర సృష్టించారు.

సమయంలోనూ సానుకూల భావోద్వేగాలను, ప్రవర్తనను కనబరచగలరు. అదేవిధంగా కాలం, పరిస్థితులను బట్టి తనకెదురయ్యే అపజయాల లోనూ సానుకూలాంశాలను గుర్తించగల సామర్థ్యాన్ని మనోబలం కల్పిస్తుంది. ఆ మేరకు క్రీడాకారులు ప్రతికూల ఫలితాల గురించి ఆలోచనను దరిచేరనీయకుండా, తాము విశ్రాంతి తీసుకునే లేదా కోలుకునే దశలో తమ మానసిక సంసిద్ధతపై దృష్టి సారించగలరు.




మానసిక దృఢత్వమన్నది శిక్షణతోనో లేదా అభ్యాసంతోనే అలవడే మానసిక లక్షణం కాదని గుర్తించడం ఈ సందర్భంగా ఎంతో ముఖ్యం. ఏ వ్యక్తికైనా జీవితంలో లేదా క్రీడలలో తీవ్ర కష్టనష్టాలు ఎదురైనపుడు మానసికంగా ఏర్పడి, పెంపొందే లక్షణం అన్నది వాస్తవం. అయితే, సహజంగాన మానసిక దృఢత్వం పెంచుకున్న క్రీడాకారులతో పోలిస్తే కొన్ని మనోతత్వ శాస్త్ర చర్యలు ఒక వ్యక్తి మానసిక దృఢత్వాన్ని పెంపొందించలేవన్నది సత్యం. అయితే, కొందరు క్రీడాకారులలో ఎంతోకొంత మానసిక దృఢత్వం ఉన్నప్పటికీ అది బలహీన స్థితిలో ఉన్నపుడు వారు పాల్గొనే క్రీడల అవసరానికి తగినమేర సానుకూల లక్ష్యాలు, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రతల స్థాయిని పెంచడానికి ఇటువంటి చర్యలు ఉపకరించగలవు.

**ఉపసంహారం**

మహిళా అథ్లెట్లు తమ క్రీడా జీవితంలో కీలకమైన పరిస్థితులను అధిగమించడానికి మానసిక దృఢత్వం ఎంతగానో తోడ్పడుతుంది. సామర్థ్యం, పోటీతత్వానికి సంబంధించి అన్ని స్థాయులలోనూ మహిళలు మరింతగా క్రీడా రంగంలోకి వస్తున్న నేపథ్యంలో తమ క్రీడా జీవిత సాఫల్యంసహా మొత్తంమీద తమ ఆరోగ్యం-శ్రేయస్సుకు దోహదం చేసే మానసిక అంశాలను మహిళా అథ్లెట్లు అవగతం చేసుకోవడం అత్యంత అవశ్యం. ■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# వాస్తవ అనుభవాలు

అంజలి ఠాకూర్

**"పురుషులపై మహిళలు ఆధిపత్యం సాధించాలని నేను కోరుకోవడం లేదు; మహిళలపై మహిళలే ఆధిపత్యం సాధించాలి", అన్నారు. "A Vindication of the rights of women" (1792) పుస్తక రచయిత మేరీ ఓల్‌స్టోన్ క్రాఫ్ట్. శతాబ్దాలు గడచినా ఇప్పటికీ ఈ మాట అనుసరణీయమే. మహిళలు తమ హక్కులు, సంస్థలు, నిర్ణయాలలో సాధికారత సాధిస్తే, దేశంతోపాటు సామాజిక అభివృద్ధి సాధించడానికి తోడ్పడుతుంది. ప్రపంచ జనాభాలో మహిళలు 50% ఉన్నప్పటికీ, ప్రాథమిక హక్కులను కూడా పొందలేని దుస్థితిలో ఉన్నారు.**



లింగ సమానాత్వం అత్యంత మౌలికమైన మానవ హక్కు. శాంతియుత ప్రగతిదాయక సమ సమాజ స్థాపనకు కూడా ఇది అత్యంత మౌలికమైంది. ప్రస్తుతం సమాజంలో కనిపిస్తున్న లైంగిక లింగపరమైన హింసాకాండకు మూలాలు పితృస్వామ్య వ్యవస్థలోనూ అలాగే వృత్తి, విద్య, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో జరుగుతున్న పరిణామాలకు ఈ రకమైన వివక్ష అద్దం పడుతోంది. ఎంతగా సమానత్వం గురించి చెప్పుకుంటున్నా మౌలికంగా మహిళలు తమ కుటుంబంలోనే కాకుండా సమాజంలోనూ, పితృస్వామ్య వ్యవస్థలోనూ దైనందినంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ రకమైన పితృస్వామిక నిబంధనలు, అడ్డుగోడలు మహిళల పురోగతికి అవరోధమవుతున్నాయి. ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాలలోనే కాకుండా హుందాగా జీవితాన్ని సాగించడానికి, సమానత్వ హక్కులను సాధించుకోవడానికీ ప్రతిబంధకం అవుతున్నాయి. సాధికారత మాట ఎలా ఉన్నా తమకు అండగా నిలుస్తున్న సంస్థల సాయాన్ని పొందడంలో కూడా మహిళలకు తగిన రీతిలో చేయూత లభించడం లేదు. మహిళలు లేదా బాలికలు ఈ రకమైన హింస లేదా వివక్షకు గురై బాధితులుగా మారుతున్నప్పటికీ సామాజిక పరిస్థితులు వారికి అండగా నిలుస్తున్న దాఖలాలు లేవు. భారత న్యాయ వ్యవస్థ విధానాలకు వాటి ఆచరణకు మధ్య ఉన్న అఘాతం మహిళా సాధికారత సాధనకు మరో పెద్ద సవాలు. దేశ చట్టాలు, శాసనాలు మహిళా రక్షణకు పెద్ద పీట వేస్తున్నప్పటికీ అట్టడుగు స్థాయిలో వీటి అమలు అన్నది అత్యంత బలహీనంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అనేక పౌర సమాజ సంస్థలతో పాటు ప్రభుత్వ విధానాలు వివిధ రకాలుగా మహిళలకు అండగా నిలిచేందుకు వారి ఆక్రందన ఆలకించి తగినసాయాన్ని పొందడంలో తోడ్పడుతున్నాయి.

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసాకాండకు సామాజికంగా వేళ్లూనుకున్న అనేక అంశాలు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో నివారణ, నిరోధక సంస్థలు మహిళలపై దాడులను నిరోధించడంలోనూ, అలాగే వారికి అన్ని విధాలుగా సహకరించడంలోనూ ముఖ్యంగా స్వయం సంవృద్ధిని సాధించడంలోనూ తోడ్పడుతున్నాయి.

"శక్తిశాలిని" సహా అనేక సంస్థలు సామాజికంగానూ, ఆర్ధికంగానూ వెనుకబడిన వారికి ఈ సంస్థలు ఎంతగానో సహాయ పడుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, బాలికలకు తగిన ఆధారాన్ని కల్పించడానికి నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నాయి. ఇందులో భాగంగా హింసాకాండను ప్రతిఘటించడంలో, సాధికారతను సాధించడంలోనూ తోడ్పడుతున్నాయి. ఆ విధంగా తమ జీవితాలను తమ సొంతకాళ్లపై

రచయిత: "శక్తిశాలిని" సంస్థ నిర్వహకురాలు, ఈ-మెయిల్: anjali.thakur@shaktishalini.org



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



నిలబడి ఉద్ధరించుకోవడానికి సహకరిస్తున్నాయి. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ఆయా సామాజిక వర్గాలలో నేర్చుకునే సంస్కృతిని అలాగే వృద్ధి సాధించాలన్న తపనను పెంపొందించడమే. ఈ సంస్థ కార్యకలాపాలు కల్పిస్తున్న సౌకర్యాలు మహిళలు, బాలికలకు అనేక రకాలుగా ప్రోత్సాహకరంగా ఉంటున్నాయి. వీటి ద్వారా ఆయా వ్యక్తులు స్వయం వికాసాన్ని సాధించడంతో పాటు తమ కాళ్లపై తాము నిలబడే సత్తాను సంతరించుకుంటారు. ఓ వ్యక్తిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆ వ్యక్తిని శక్తివంతంగా తీర్చిదిద్దడానికి ఈ సంస్థ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే ఆ వ్యక్తిలో స్వతంత్ర భావనను కూడా పెంచుతోంది. 1987 నుంచి ఈ సంస్థ లింగ సమానత్వ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తోంది. ముఖ్యంగా డెబ్బయి, ఎనభయ్యవ దశకాల్లో వచ్చిన ఫెమినిజం ఆకాంక్షల సమయంలో శక్తిశాలిని సంస్థ లింగ సమానత్వ సాధన దిశగా బలమైన అడుగులే వేస్తూ వచ్చింది. లింగ, లైంగిక హింసాకాండ బాధితులను ఆదుకోవడంతో పాటు వారు సొంత నిర్ణయాలు తీసుకునే విధంగా తీర్చిదిద్దడంతో పాటు స్వతంత్రంగా జీవించే స్వయంశక్తిని కలిపిస్తోంది. ఈ శక్తిశాలినిలు గత ముప్పై సంవత్సరాలలో మహిళా సాధికారతే పరమావధిగా విశేష కృషి చేస్తూనే వస్తున్నారు. విలువల ఆధారిత సమాజ స్థాపన దృక్పథంతో హింసపట్ల నిస్పృహన ధోరణిని బలోపేతం చేయడానికి ఈ సంస్థ విశాల దృక్పథంతో కృషి చేస్తోంది. ఈ చర్యల ద్వారా ఇప్పటివరకు దాదాపు పదిహేను వేల మంది బాధిత మహిళలను అన్ని విధాలా ఆదుకుంది. సమానత్వం, భద్రత, గౌరవప్రదమైన జీవనం, ఆరోగ్యం, రక్షణ, కనికర భావం వంటి ఉదాత్త మానవ లక్షణాలను ప్రపంచవ్యాప్తంగా వేళ్లూనేలా చేయడమే ఈ సంస్థ ఆశయం. అలాగే. ఈ ఉదాత్త లక్షణాలన్నీ కూడా రాజకీయ, న్యాయ, ఆర్థిక, విద్యావ్యవస్థల్లోనూ వేళ్లూనుకోవాలని సామాజిక, సాంస్కృతిక జీవనంలో కూడా ఇవి ప్రతిబింబించాలని శక్తిశాలిని సంస్థ ఉదాత్త ఆశయంతో కృషిచేస్తోంది.

అయితే గత ఏడాదిన్నరగా భారత్ తో పాటు యావత్ ప్రపంచాన్ని కకావికలం చేసిన కోవిడ్ మహమ్మారి ప్రభావం ఈ సంస్థలకు ప్రధాన సవాలుగా మారింది. ప్రతి ఒక్కరి జీవితాన్ని కోవిడ్ మహమ్మారి దెబ్బతీసినట్లుగాగే ఈ సంస్థల పనితీరుపై కూడా ఈ మహమ్మారి ప్రభావం ఎంతో ఉంది. అంతేకాదు బాధితుల మనుగడకు ఇతర ప్రాజెక్టుల పూర్తికి కూడా కోవిడ్ ప్రధాన సమస్యగా మారింది.

ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు నిరంతరం పనిచేసే కొత్త హెల్ప్ లైన్లను కూడా ప్రారంభించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాధితులంతా ఇళ్లలోనే ఇరుక్కుపోవడం కేవలం కొన్ని ప్రత్యేక సమయాల్లోనే ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పడుకునే సమయంలోనో లేదా తెల్లవారు జామునో ఫోన్లు చేసే పరిస్థితి తలెత్తింది. మా సంస్థ దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో స్థిరమైన రీతిలో పనిచేయడానికి ఇతర సంస్థలతో చేతులు కలిపింది. పోలీసు అధికారులు కోవిడ్ నిబంధనలను పాటించడం మా సహాయ కార్యకలాపాల నిర్వహణకు పెద్ద అవరోధంగా మారింది. గతంలో మాదిరిగా కోవిడ్ మహమ్మారి సమయంలో పోలీసుల నుంచి మాకు సహాయ సహకారాలు అందలేదు. అన్నిరకాలుగాను ఆంక్షలు విధించడం వల్ల ఇటు బాధితులు అటు సంస్థ సహాయకులు ఎటూ వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి దాదాపుగా మా సేవలు అన్నింటిని ఆన్ లైన్లో అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ దిశగా కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. ప్రతి అంశాన్ని కూడా ఫోన్ల ద్వారానో లేదా వీడియో సెషన్ల ద్వారానో పరిశీలించడం జరిగింది. హింసాకాండ బాధితులను మా ఆశ్రయ కేంద్రాలకు తరలించడం అన్నది కూడా కోవిడ్ కారణంగా పెద్ద సమస్యగా మారింది. ఇప్పటికే ఈ ఆశ్రయ కేంద్రాల్లో ఉన్న హింసాకాండ బాధితులకు పూర్తిస్థాయిలో కోవిడ్ పరీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాధితుల స్థితిని, అవసరాలను దృష్టిలోపెట్టుకొని తదనుగుణంగానే మా పంథాను మార్చుకున్నాం. ఈ కోవిడ్ సమయంలో వారి మౌలిక అవసరాలు తీర్చడమే పెద్ద పనిగా మారింది. ముఖ్యంగా రేషన్ కార్డులు పొందడం అన్నది కూడా ప్రధాన సమస్యగా తలెత్తింది. ఆ నేపథ్యంలో మేము మా వ్యూహాన్ని ఆ దిశగా





Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మార్చుకొని కమ్యూనిటీ ప్రజల అవసరాలను తీర్చాల్సి వచ్చింది. ఆ విధంగా మా దైనందిన కార్యకలాపాలు తాత్కాలికంగా ఆగిపోయాయి. తమకు అందిన ప్రతి ఫోన్ కాల్ అందిపుచ్చుకొన్న సిబ్బంది బాధితులను ఆదుకున్నారు. కోవిడ్ కఠిన సమయంలో కూడా కమ్యూనిటీ ప్రజలకు, బాధితులకు నిరంతరం సాయపడ్డారు. కోవిడ్ మహమ్మారి ప్రతికూల ప్రభావం ఎలా ఉన్నా కఠిన సమయాల్లో సైతం ఎవరి విధులను వారు నిర్వహించే నైపుణ్యాన్ని అలవరచుకునేలా చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా తాము నిర్వహిస్తున్న మౌలిక విధులను పక్కనబెట్టి బాధితుల, కమ్యూనిటీ ప్రజల అవసరాలు తీర్చడమే ప్రధాన కర్తవ్యంగా పనిచేయాల్సివచ్చింది.

విద్య, నైపుణ్య నిర్మాణం, ఉపాధి కల్పన, ఆరోగ్య సంరక్షణ, స్వయంగా నిర్ణయాలు తీసుకోగలిగే శక్తిని మహిళలకు కల్పించాలన్నదే మా సాధికారత కార్యక్రమం ప్రధాన ఆశయం. విద్యావంతులైన మహిళలు, బాలికలకు వారి ఆశయాలను అందుకునే మద్దతును అందించగలిగితే వారు దేశ ఆర్థిక వ్యవస్థకు అవిరళంగా తోడ్పడగలుగుతారన్నది నిఖార్సైన వాస్తవం. సామాజిక పరివర్తన, రాజకీయ సుస్థిరత, ఆర్థిక అభివృద్ధి సాధనకు మహిళా సాధికారత అత్యంత అవసరం. మహిళలు, బాలికలకు తగిన నైపుణ్యాన్ని అందించి వారి కళల సాకారానికి దోహదం చేస్తే, స్వయంశక్తిని అందించగలిగితే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఎలాంటి సవాలునైన ఎదుర్కొని తమ తమ జీవితాల్లో ముందుకు సాగేందుకు ఉద్దీపన అవుతుంది. రాజకీయ రంగంలో ప్రముఖ స్థానాలలో ఉన్న మహిళలు తమ తోటి మహిళలకు సమాన అవకాశాన్ని, ప్రాతినిధ్యాన్నీ కల్పిస్తే వారు అన్ని సవాళ్ళను ఎదుర్కొని మహిళలందరికీ ఆత్మ విశ్వాసాన్ని కలిగించగలుగుతారు. మహిళా సాధికారత లక్ష్యాలు సాకారం కావాలంటే అందుకు ప్రస్తుత ఆలోచనా విధానం మారాలి. మన పితృస్వామ్య సంస్కృతులు, సంప్రదాయాల్లో వేళ్లూనుకున్న మహిళా ప్రతికూల వైఖరులు తొలగిపోవాలి. యావత్ ప్రపంచం కోవిడ్ – 19కు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూ ఉంటే ఇక్కడ మనం "షాడో పాండెమిక్" అనే సవాలును ఎదుర్కొన్నాం. అదే మహిళలు, బాలికల పట్ల జరుగుతున్న హింసాకాండ. ఈ రకమైన సంఘటనలు, కేసులు పెరిగిపోయినప్పటికీ వాటిని నిరోధించే ప్రయత్నాలకు ప్రాధాన్యత తగ్గి బాధితులను ఆదుకోవడమే ప్రధాన కర్తవ్యంగా మారింది.



ప్రస్తుత తక్షణ కర్తవ్యం ఏమిటంటే మహిళలు, బాలికలను ఆదుకునేందుకు చేపడుతున్న చర్యలను వ్యూహాత్మక రీతిలో అవసరానుగుణంగా తీర్చిదిద్దుకోవడమే. ఏ రంగంలోనూ, ఏ వర్గంలోనూ వివక్షలకు తావులేని రీతిలో ఈ వ్యూహాల రచన జరగాలి. వివక్ష రహితంగా ఇటు పరిశోధనా, అటు శాస్త్రీయత ఆలంబనగా సృజనాత్మక రీతిలో వీటి రూపకల్పన సాగాలి. పురుషులు, యువత ప్రమేయం లేకుండా మహిళా సాధికారత సాధన అసాధ్యం. ఈ సమానత్వ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ మమేకమై తమ నిర్దేశిత ధర్మాన్ని నిర్వర్తించాలి. ఈ రకమైన ఉద్దేశాలు, ఆశయాలను దృష్టిలో పెట్టుకొని మహిళా



సాధికారత లక్ష్యాల రూపకల్పన జరగాలి. అవన్నీ కూడా ఏకీకృత రీతిలో ప్రపంచంలో అన్ని చోట్లా మహిళకు గౌరవాన్ని, లింగ సమానత్వాన్ని కల్పించేవిగా ఉండాలి. ఈ విషయంలో శక్తిశాలిని సంస్థ మహిళలతో పాటు పురుషులకు కూడా కౌన్సెలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఎక్కడ హింసాకాండ జరిగినా లైంగిక వివక్ష చోటుచేసుకున్న బాధితులు మహిళలే అవుతారు కాబట్టి వారి సాధికారతపైనే ఈ వ్యాసంలో దృష్టిపెట్టాం. శక్తిశాలిని సంస్థ నిర్వహిస్తున్న ఆశ్రయ కేంద్రాలలో సాయం కోసం వచ్చే మహిళలకు అన్ని విధాలుగా రక్షణ, మార్గ నిర్దేశన సహాయ సహకారాలు లభిస్తున్నాయి. చాలా మంది బాధిత మహిళలకు శక్తిశాలిని సంస్థకు వచ్చే వరకు వ్యధాభరితమైన జీవనమే సాగింది. వారికి ఎక్కడా కూడా సురక్షితమైన, అన్ని విధాలా అనుకూలమైన పరిస్థితులు లభించలేదు. ఆయా వ్యక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి కౌన్సిలర్లు నిర్ణయాలు తీసుకుంటారు. ఆపదలో ఉన్న వ్యక్తికీ సరైన ఆసరా లభించడం ఎంత ముఖ్యమో వారి బాధను పోగొట్టి జీవితంపట్ల నమ్మకాన్ని కలిగించే సరైన సలహా కూడా అంతే అవసరం. ■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# ఎంఎస్ఎంఇల్లో మహిళలు

ఫియాజ్ అస్కరి

**దేశంలో ప్రత్యేకించి ఎంఎస్ఎంఇ రంగంలో మహిళా చోదక సాధికారత ఆత్మనిర్భర్ భారత్ మార్గాన్ని సుగమం చేస్తుంది. భారతదేశం వనరుల గని. ఆర్థిక రంగాన్ని ప్రస్తుత కష్టాల నుంచి వెలుపలికి తీసుకురావడానికి చిన్న వ్యాపారాలు అండగా నిలుస్తాయి. ఈ ప్రయత్నంలో సూక్ష్మ, చిన్న వ్యాపార విభాగంలో మహిళా ఔత్సాహికులను ప్రోత్సహించడానికి, సామర్థ్యాల నిర్మాణానికి అద్భుతమైన అవకాశం ఉంది.**

సాధికారత సాధించిన మహిళ తన కుటుంబం లోనే కాదు, తాను నివశిస్తున్న సమాజంలోను, కమ్యూనిటీలోను కూడా మార్పు తీసుకురాగల దన్నది అందరూ ఆమోదిస్తున్న వాస్తవం. సమాజాల్లోని పరిణతిని సంబంధిత సమాజంలో మహిళ హోదా ఆధారంగా నిర్ణయించ వచ్చునన్నది నా వ్యక్తిగత అభిప్రాయం.

భారతదేశం సుసంపన్నమైన సాంస్కృతిక, సామాజిక వారసత్వాలకు ఆలవాలం అన్నది నిజమే అయినా కొందరు వ్యక్తులు సమాజాలపై రుద్దుతున్న కొన్ని ఆచారాలు మాత్రం ఆశ్చర్యకరమైన, చెడు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. మహిళల విషయంలో ప్రదర్శించే సనాతన ధోరణులు మహిళా వివక్ష, మహిళలపై నేరాలు వంటి సామాజిక దురాచారాలకు కారణం అవుతున్నాయి.

ఇందుకు భిన్నమైన కోణం ఒకటుంది. అదే మహిళా సాధికారత. దానికి మాత్రమే సమాజంలో మహిళల హోదాను పెంచగల సామర్థ్యంఉంది.

పలు రకాలైన చొరవల ద్వారా మహిళా సాధికారత సార్థకం అవుతుంది. భారత ప్రభుత్వం ఈ అంశం ప్రాధాన్యతను గుర్తించి మహిళా సాధికారతతో ముడిపడిన పలు విభాగాల్లో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించింది. మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపార ధోరణులు ఉత్తేజితం చేయడం, కార్యస్థలాల్లో మహిళలకు పాత్ర కల్పించడం రెండూ ఇందుకు దోహదపడతాయి.

మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం, కార్యస్థలాల్లో మహిళలకు అనుకూల వాతావరణం కల్పించడం మాత్రమే మహిళా సాధికారతకు అతి పెద్ద ఉత్తేజం అవుతుందన్న అవగాహన ఉండడం వల్ల "ఎంఎస్ఎంఇ స్ట్రీట్" సంస్థలో మేం మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌పై ప్రత్యేక ధోరణి అనుసరిస్తున్నాం.

దేశంలో అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్నది ఎంఎస్ఎంఇలే గనుక కార్యస్థలాల్లో మహిళల పాత్రను ప్రోత్సహించడంలో వాటి పాత్ర కీలకం.

కార్మిక శక్తిలో మహిళల హోదా అవగాహన చేసుకునేందుకు మేం ఇటీవల ఒక మార్కెట్ సర్వే నిర్వహించాం.

**ఎంఎస్ఎంఇ కార్మిక శక్తి గురించి:**

"ఎంఎస్ఎంఇ" స్ట్రీట్‌లో మేం ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రత్యేకించి ఎంఎస్ఎంఇలకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యత గల, సమకాలీన అంశాలను అధ్యయనానికి తీసుకున్నాం. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల మధ్య కాలంలో కార్యస్థలాల్లో మహిళలకు అవకాశం, భాగస్వామ్యంపై ఎంఎస్ఎంఇల అవగాహన స్థాయిని తెలుసుకునేందుకు ఎస్ఎంఇ స్ట్రీట్ జాతీయ స్థాయిలో ఎంఎస్ఎంఇ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించింది. ఎంఎస్ఎంఇల్లో మహిళల పాత్రకు సంబంధించిన ఈ దిగువ అంశాలను ఆ అధ్యయనంలో పరిగణనకు తీసుకున్నాం.

**(కార్యస్థలం)**

- ఎగ్జిక్యూటివ్ స్థాయిలో మహిళల పాత్ర
- విధాన నిర్ణయాల్లో మహిళల భాగస్వామ్యం
- మేనేజీరియల్ హోదాల్లో మహిళల పాత్ర
- మహిళా కార్మిక శక్తిపై వ్యాపార సంస్థల యజమానుల అభిప్రాయాలు
- సంస్థలో మహిళా ఉద్యోగుల ఉత్పాదకత, ఉత్పత్తి
- మహిళా కార్మిక శక్తి సామాజిక, ఆర్థిక స్థితి
- ఒక సంస్థకు మహిళా ఉద్యోగుల వల్ల కీలక ప్రయోజనాలు
- మహిళా కార్మిక శక్తి దిశగా విస్తరిస్తున్న పారిశ్రామిక రంగాలు.

దీనికి తోడు కార్యస్థలాల్లో మహిళల పాత్రను పెంచడానికి "ఎంఎస్ఎంఇ స్ట్రీట్" కృషి చేస్తోంది. ఇందులో భాగంగా విజయగాథలు ప్రచారం చేయడం ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్లను ప్రోత్సహించడం, మహిళా ఎంటర్ ప్రెన్యూర్ల ప్రోత్సాహానికి అందుబాటులో ఉన్న విధానాలు, పథకాలపై ఆకాంక్షాపూరితమైన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు మార్గదర్శకత్వం చేయడం వంటి చర్యలు తీసుకుంటోంది.

**మహిళా ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌పై ప్రభుత్వ దృష్టి**


2018 మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నీతి ఆయోగ్ ప్రధాన కార్యక్రమంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫారం (డబ్ల్యుఇపి) ప్రారంభించారు. ఈ డబ్ల్యుఇపి భారతదేశం అంతటా అమలు జరిగే కార్యక్రమం. దాని నిర్వహణలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలేవీ లేవు. డబ్ల్యుఇపి వినియోగదారులకు ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, ఆ తర్వాత అందించే సేవలన్నీ ఉచితమే. మహిళల ఆధారిత అభివృద్ధి ఆత్మ నిర్భర్ భారత్ మార్గం సుగమం చేస్తుంది. ప్రత్యేకించి ఎంఎస్ఎంఇల విభాగానికి ఎంతో అండగా ఉంటుంది. భారతదేశం వనరుల గని. ఆర్థిక వ్యవస్థను తిరోగమనం నుంచి కాపాడే ప్రయత్నంలో సూక్ష్మ, చిన్న వ్యాపార విభాగాల్లోని మహిళా ఎంటర్ ప్రెన్యూర్లను ప్రోత్సహించగల అద్భుత సామర్థ్యం మన దేశానికి ఉంది. ■

రచయిత: "ఎస్ఎంఇ స్ట్రీట్ ఫౌండేషన్" సంస్థ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి. Email: fiaz@smestreet.in.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




**I. ఐఎన్ఎస్ విక్రాంత్ గురించి ఏది వాస్తవం?**

1. త్వరలో తూర్పు నావికాదళంలో చేరుతుంది.
2. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తొలి ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్
3. ఈ నౌకపై 35-40 విమానాలు ఉంటాయి.

ఎ) 1 బి) 1 & 2
సి) 1 & 3 డి) పైన తెలిపినవన్నీ

**II. లానావో సరస్సు (Lake Lanao) గురించి ఏది నిజం?**

1. ఫిలిప్పీన్స్‌లో ఉన్నది.
2. మంచి నీటి సరస్సు
3. ఈ సరస్సులోని 15 జలచరాలు అంతరించి పోయాయని ఐయుసిఎన్ (IUCN) పేర్కొన్నది.

ఎ) పైన తెలిపినవి ఏవీ కావు
బి) 1 మాత్రమే
సి) 1 మరియు 2
డి) 1, 2 మరియు 3

**III. హీట్ డోమ్ (HEAT DOME) అంటే ఏమిటి?**

ఎ) అత్యధిక పీడనం కలిగిన వాతావరణ పరిస్థితులలో బయటి నుండి వచ్చే గాలిని బంధించే చర్య
బి) బ్లాస్ట్ ఫర్నేస్‌పై శంఖువు ఆకారంలో (conical) ఉండే డోమ్
సి) అధిక ఉష్ణోగ్రతల నుండి టవర్లకు రక్షణ కల్పించడానికి వాటిపై డోమ్ ఆకృతిలో ఉండే నిర్మాణం
డి) భూ తాపాన్ని తగ్గించడానికి సెర్న్ (CERN) శాస్త్రవేత్తలు రూపొందించిన నమూనా

**IV. చిలిక సరస్సు**

1. క్షార జలాలు, మడ అడవుల సరస్సు
2. దయనది - బంగాళాఖాతంలో కలిసే చోట ఈ సరస్సు ఉన్నది.
3. ఆసియా ఖండంలో, భారత దేశంలో కోస్తా తీరంలో ఉన్న అతిపెద్ద సరస్సు. ప్రపంచంలో రెండవ అతిపెద్ద సరస్సు
4. మన దేశంలో 981లో రాంసర్ వెట్ ల్యాండ్‌గా దీనిని పేర్కొన్నారు.
5. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద కింద తాత్కాలికంగా గుర్తించారు.

సరైన సమాధానం ఏది?

ఎ) 1, 2, 3
బి) 1, 4, 5
సి) 1, 2, 3, 5
డి) 1, 2, 3, 4 & 5

**V. రాన్ ఆఫ్ కచ్‌లో ఉన్న పునర్వినియోగ ఇంధన పార్కు**

1. ఎన్‌టిపిసి రిన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ దీనిని ఏర్పాటు చేస్తోంది. ఇది ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ.
2. 4,750 మెగా వాట్ల సామర్థ్యంతో భారత్‌లో ఉన్న ఏకైక సౌర శక్తి పార్కు
3. గుజరాత్‌లోని ఖవాడాలో ఏర్పాటు చేయనున్నారు.

ఎ) 2 మాత్రమే బి) 3 మాత్రమే
సి) 1 మాత్రమే డి) 1, 2 & 3

**VI. భారత ఆర్థిక వ్యవస్థ ఏటికేడాది వృద్ధి చెందుతోంది.**

1. ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి రేటు ప్రతి సంవత్సరం పెరుగుతోంది
2. భారత్‌లో పెట్టుబడులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి.

పైన పేర్కొన్న వాటిలో సరియైనది ఏది?

ఎ) 1 మాత్రమే
బి) 2 మాత్రమే
సి) 1 & 2
డి) 1 మరియు 2 కాదు

**VII. దిగువ తెలిపిన వాటిలో బ్లూకార్బన్ వనరులు ఏవి?**

1. సముద్రపు గడ్డి
2. మడ అడవులు
3. చిత్తడి నేలలు
4. ఆల్గే
5. అడవులు
6. పచ్చికమైదానాలు

సరైనకోడ్‌ను గుర్తించండి:

ఎ) అన్నీ సరైనవే
బి) 1, 2, 3, 4 మాత్రమే
సి) 2, 5, 6 మాత్రమే
డి) 1, 2, 4 మాత్రమే

**VIII. భాలియా రకం గోధుమలు**

1. గుజరాత్‌లోని భాల్ ప్రాంతంలో దీనిని ఎక్కువగా పండిస్తారు.
2. సాగు నీరు అవసరం లేని వర్షాధార పంట
3. భాలియా రకం గోధుమలకు జిఐ (జిఐ) ధృవీకరణ ఉన్నది
4. ఎక్కువ ప్రోటీన్ కలిగి తియ్యగా ఉంటుంది.

సరైన జవాబు :

ఎ) 2 మాత్రమే
బి) 1 & 2 మాత్రమే
సి) 1, 2 & 3
డి) పైన తెలిపినవేవీ కావు

**IX ఈ-రూపీ (e-RUPI) గురించి ఈ క్రింది వ్యాఖ్యలలో సరైనది ఏది?**

1. బ్లాక్ చెయిన్ ఆధారిత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఈ-రూపీ (e-RUPI) విధానాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యుపిఐ (UPI)



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

వేదికపై అభివృద్ధి చేసింది.
2. ఈ-రూపీ (e-RUPI) QR కోడ్ లేదా SMS ద్వారా సంఖ్యను ఖాతాదారుని మొబైల్ ఫోన్‌కు పంపిస్తారు.
3. ఈ-రూపీ (e-RUPI) విధానంలో ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం ఉండదు.
ఎ) 1 మరియు 2 మాత్రమే
బి) 2 మరియు 3 మాత్రమే
సి) 2 మాత్రమే
డి) 1, 2 మరియు 3

X కార్మాన్ లైన్ (Kármán line) గురించి ఏది వాస్తవం?
1. భూమి ఉపరితలంపై ఆవరించి ఉన్న వాతావరణానికి అంతరిక్షానికి మధ్య నున్న సరిహద్దు
2. భూమిపై సముద్రమట్టానికి 100 కిలో మీటర్ల ఎత్తులో (54 నాటికల్ మైళ్ళు, 62 మైళ్ళు, 3,30,000 అడుగుల ఎత్తులో) ఉన్నది.
3. దీనిని అంతర్జాతీయ ఎయిరోనాటిక్ సంస్థ ఫెడరేషన్ ఎయిరో నాటిక్ ఇంటర్నేషనల్ (ఎఫ్ఏఐ) ఏర్పాటు చేసింది.
సరైన జవాబు:
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) NOTA డి) AOTA

XI. క్రింద తెలిపిన వాటిలో సరైనది ఏది?
1. రాష్ట్ర శాసన మండలి సభ్యుల సంఖ్య, శాసనసభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో మూడవ వంతు కంటే ఎక్కువ ఉండకూడదు, మరియు 60 మంది సభ్యుల కంటే తక్కువ ఉండకూడదు.
2. శాసనమండలిని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టాలి మరియు రాష్ట్రపతి ఆమోదంపొందాలి.
3. శాసనమండలి సభ్యుని పదవీకాలం 6 సంవత్సరాలు. సభలోని మూడవ వంతు మంది సభ్యులు ప్రతి 2 సంవత్సరాలకు రిటైర్ అవుతారు.
పైన తెలిపిన వాటిలో ఏది సరైనది కాదు?
ఎ) 1 మరియు 2 మాత్రమే
బి) 2 మరియు 3 మాత్రమే
సి) 1 మరియు 3 మాత్రమే
డి) 1,2 మరియు 3

XII. క్రింది వాటిలో సరైనది ఏది?
1. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) ద్వారా ప్రయివేటు కంపెనీలు తమ స్టాక్ మార్కెట్ వాటాలను ప్రజలకు అమ్ముకోవచ్చు.
2. అండర్ రైటింగ్ మరియు హెయిర్ కట్ పదాలు ఐపిఓకు సంబంధించినవి.
పైన పేర్కొన్న అంశాలలో ఏది వాస్తవం?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1 & 2 డి) 1 & 2 కాదు

XIII. క్రింద పేర్కొన్న అంశాలలో సరైనది ఏది?
1. తన సొంత క్రిప్టోకరెన్సీ ప్రారంభించిన తొలిదేశం ఎల్‌సాల్వెడార్
2. బిట్ కాయిన్‌ను చట్టబద్ధమైన కరెన్సీగా ప్రారంభించిన దేశం వెనిజులా
3. భారతదేశంలో బిట్ కాయిన్‌కు చట్టబద్ధత లేదు.
పైన తెలిపిన వాటిలో ఏదిసరైనది కాదు.
ఎ) 3 మాత్రమే
బి) 1 & 2 మాత్రమే
సి) 2 & 3 మాత్రమే
డి) 1, 2 & 3

XIV. ఓస్లో ఒప్పందం దేనికి సంబంధించినది
ఎ) యుఎస్ - ఆఫ్ఘన్ శాంతి చర్చలు
బి) పాలస్తీనా - ఇజ్రాయిల్ చర్చలు
సి) చైనా -తైవాన్ చర్చలు
డి) నార్వే - ఫిన్లాండ్ పర్యావరణ చర్చలు

XV. ఆపరేషన్ స్మైల్ దేనికి సంబంధించినది.
1. దీనినే ఆపరేషన్ ముస్కాన్ అంటారు.
2. కేంద్ర హోం మంత్రిత్వశాఖ కార్యక్రమం
3. కేంద్ర మహిళా శిశుసంక్షేమ మంత్రిత్వశాఖ కార్యక్రమం
4. తప్పిపోయిన చిన్నపిల్లలను కాపాడడానికి/ పునరావాసానికి చేపట్టిన కార్యక్రమం
ఏదిసరైనది
ఎ) 1 మాత్రమే
బి) 1 & 3 మాత్రమే
సి) 1 & 2 మాత్రమే
డి) 1,2 & 4 మాత్రమే

XVI. దిగువ తెలిపినవాటిలో పరిపాలనా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన కమిటీ లేవీ?
1. సంతానం కమిటీ
2. నోలాన్ కమిటీ
3. 2వ పాలనా సంస్కరణ కమిటీ (2nd ARC)
4. కోడ్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ ఆఫ్ స్పెయిన్
ఎ) 1 & 2 మాత్రమే
బి) 2 & 3 మాత్రమే
సి) 3 మాత్రమే
డి) పైనతెలిపినవన్నీ

XVII. ఎన్నికల బాండ్లకు సంబంధించి ఏది వాస్తవం?
1. భారతదేశ ప్రజలు/ కంపెనీలు అర్హత కలిగిన రాజకీయ పార్టీలకు వడ్డీపై నిధులు సమకూరుస్తాయి.
2. బాండ్ల విలువ రూ. 1,000 నుండి రూ.10 కోట్ల వరకు ఉంటుంది.
3. సెక్యూరిటీ ప్రింటింగ్ & మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (SPMCIL), ఎన్నికల బాండ్లను ముద్రించడానికి సాధికారత కలిగి ఉన్నది.
పైన తెలిపిన వాటిలో ఏది సరైనది కాదు.
ఎ) 2 మాత్రమే
బి) 1 మరియు 2 మాత్రమే
సి) 2 మరియు 3 మాత్రమే
డి) 1 మరియు 3 మాత్రమే

**జవాబులు (సెప్టెంబర్ - 2021)**

| | |
|---|---|
| I. డి | X. డి |
| II. డి | XI. ఎ |
| III. ఎ | XII. ఎ |
| IV. ఎ | XIII. బి |
| V. డి | XIV. బి |
| VI. డి | XV. డి |
| VII. బి | XVI. డి |
| VIII. సి | XVII. బి |
| IX. బి | |



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Celebrating ICONIC WEEK 23-29 AUG, 2021 Azadi Ka Amrit Mahotsav

# స్వాతంత్ర్య సమర యోధురాలు...
# దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

Azadi Ka Amrit Mahotsav

**భారత్‌లో ధైర్యవంతులైన మహిళలు ఏ రంగంలోనైనా, ఏ సమయంలోనైనా పురుషులకంటే ఎప్పుడూ వెనుకంజలో లేరు. వారి మొక్కవోని ధైర్యం, పరాక్రమం, సాధించిన విజయాలతో భారతదేశ చరిత్ర సంపూర్ణమైంది. స్వాతంత్ర్య పోరాటం నుంచి నూతన భారతావని నిర్మాణం వరకు వారు అందించిన సహకారం ఎనలేనిది. యుగయుగాలుగా వారు ప్రశంసలు అందుకుంటూనే ఉన్నారు.**



భారత దేశాన్ని బానిసత్వపు సంకెళ్ల నుంచి విడిపించి నూతన భారతావనిని నిర్మించేందుకు స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు అందించిన సహకారం ఎంతో ఉన్నతమైనది. చరిత్ర పేజీల్లో వీరి పేర్లు చిరస్థాయిగా నిలుస్తాయి. వారిలో ముఖ్యులు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్. భారత రాజ్యాంగ రూపకల్పనలో, ఐక్యరాజ్య సమితి చేసే మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనలో లింగ సమానత్వం కోసం పోరాటం చేయడంలో కీలక పాత్ర పోషించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ తన జీవితాన్ని స్వచ్ఛందంగా దేశ సేవకే అంకితం చేశారు.

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ తన అద్భుతమైన వాక్పటిమ, ధైర్య సాహసాలు, దృఢమైన వ్యక్తిత్వం వల్ల ప్రజల్లో 'జోన్ ఆఫ్ ఆర్క్'గా ప్రాచుర్యం పొందారు. ఆమె దేశానికి అందించిన అపారమైన కృషి కోట్లాది మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

1901లో ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన దుర్గాబాయ్, తన తండ్రి స్ఫూర్తితో తన చిన్నతనం నుంచే సేవా మార్గాన్ని ఎంచుకున్నారు. ఆమెకు 10 ఏళ్ళున్నప్పుడు, కాకినాడలో మహిళలకోసం హిందీ పాఠశాలను నెలకొల్పి, నిర్వహించారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, మహాత్మా గాంధీ, కస్తూర్బా, సి.ఎఫ్. ఆండ్రూస్‌తో ఈ పాఠశాలను సందర్శించారు. అప్పుడు దుర్గాబాయ్‌కి పన్నెండేళ్ళుంటాయి. గాంధీజీతో ఆమెకు ఏర్పడిన ఈ పరిచయం తర్వాత, ఆమె గాంధీజీ ఎదుట విదేశీ వస్త్రాలను తగలబెట్టారు. తన విలువైన ఆభరణాలన్నీ ఆయనకు విరాళంగా ఇచ్చారు. తనకు తానుగా స్వచ్ఛంద సేవకురాలిగా దేశానికి అంకితమయ్యారు. దుర్గాబాయ్ ప్రసంగాలు అద్భుతంగా ఉండేవి. ఆమె తన ప్రసంగాలతోనే ప్రజలను ఆకట్టుకునేవారు. ఆమె ధైర్యాన్ని, ఎవరికీ భయపడని వ్యక్తిత్వాన్ని చూసిన ప్రజలు ఆమెను 'జోన్ ఆఫ్ ఆర్క్'గా పిలుచుకునేవారు. 'ఉప్పు సత్యాగ్రహం' సమయంలో 1930, 1933 మధ్య కాలంలో ఆమె మూడుసార్లు జైలుకి వెళ్లారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కూడా ఆమె అమూల్యమైన సహకారాన్ని అందించారు. మహిళల సామాజిక పరిస్థితులను మెరుగుపర్చడంలో ఆమె కీలకంగా వ్యవహరించేవారు. 'ఆంధ్ర మహిళా సభ', 'విశ్వవిద్యాలయ మహిళా సంఘ్', 'నారీ రక్ష సమితి', 'నారీ నికేతన్' వంటి చాలా సంస్థలతో ఆమె కలిసి పనిచేశారు. అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి చితామణి దేశ్‌ముఖ్‌ను 1953లో వివాహం చేసుకున్న తర్వాత, ఆమె పేరు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌గా మార్పు చేశారు. ఆమె ప్రణాళికా సంఘం సభ్యురాలిగా సేవలందించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యా వ్యాప్తికి కృషి చేసినందుకు గుర్తింపుగా 'నెహ్రూ లిటరసీ అవార్డు'ను ఆమె అందుకున్నారు. 71 ఏళ్ల వయస్సులోనే మే 9, 1981న హైదరాబాద్‌లో ఆమె కన్నుమూశారు. ■



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




# 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు'



కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రీజినల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్‌వోబి) హైదరాబాద్ 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాల'లో భాగంగా నెక్లెస్ రోడ్‌లో 25-8-2021న నిర్వహించిన 'ఫ్రీడమ్ వాక్'ను ప్రారంభించిన పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) దక్షిణ ప్రాంత డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్. ఆర్‌వోబి & పిఐబి డైరెక్టర్ శ్రీమతి శృతిపాటిల్, ఆర్‌వోబి డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణకాంత్ తదితరులు.






ఫ్రీడమ్ వాక్'లో పాల్గొన్న ఆర్‌వోబి & పిఐబి అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Celebrating
ICONIC WEEK
23-29 AUG, 2021
Azadi Ka Amrit Mahotsav

# 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు'

Azadi Ka Amrit Mahotsav




కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రీజినల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్‌వోబి) హైదరాబాద్ 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాల'లో భాగంగా శిల్పారామంలో ఏర్పాటు చేసిన 'తెలుగు స్వాతంత్ర్య సమర యోధుల ఫోటో ప్రదర్శన'ను 13-8-2021న ప్రారంభించిన పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) దక్షిణ ప్రాంత డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్. ఆర్‌వోబి & పిఐబి డైరెక్టర్ శ్రీమతి శృతిపాటిల్ తదితరులు.



కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రచురణల విభాగం శిల్పారామంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించి, తిలకిస్తున్న శ్రీ ఎస్. వెంకటేశ్వర్ తదితరులు



ఫోటో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మీకు తెలుసా?

# చేనేత రంగంలో మహిళలు

**వ**స్త్రాలలో భారతీయ కళాత్మక ప్రావీణ్యానికీ, చేనేతకూ అవినాభావ సంబంధముంది. భౌగోళిక, మత, సామాజిక ఆచారాల ప్రభావం వస్త్రాలమీద, వాటి డిజైన్ల మీద పడింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు వాటిదైన ప్రత్యేక శైలి ఉంది. సున్నితమైన చందేరి, వారణాసి సరిగె బుట్టా పట్టు, రాజస్థాన్, ఒడిశా ఇచ్చిన టై అండ్ డై, పఠాన్ వారి పాటోలయా, హైదరాబాద్ హిమ్రూ, పంజాబ్ ప్రాంతపు ఫుల్కరీ, ఖేస్; బెంగాల్ నుంచి డక్కై , జందానీజీ పహేనేక, తొంగం లాంటి అస్సాం, మణిపూర్ సంప్రదాయ డిజైన్లు సుప్రసిద్ధం. భారత చేనేత డిజైన్లు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. మన సాంస్కృతిక వారసత్వాన్ని సుస్థిరంగా కాపాడుకోవటానికి అవి ఎంతో అవసరం.

## ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా మహిళా సాధికారత

భారత చేనేత రంగం చాలా పురాతనం. ఉపాధి పరంగా ఆర్థికావ్యవస్థలో చాలా కీలకపాత్ర పోషించింది. పరిమాణం పరంగానూ, ఉపాధి కల్పించే సామర్థ్యం పరంగానూ ఈ రంగం చాలా కీలకమైనది. ముఖ్యమైన వ్యవసాయం లాంటి రంగాలతో ఉండే అనుబంధం కారణంగా చేనేతకు వ్యావసాయిక ఆర్థికావ్యవస్థలో బృహత్తర పాత్ర ఉంది. వ్యవసాయోత్పత్తులను అది ముడి సరకుగా వాడుకుంటుంది కాబట్టి ఆ ఉత్పత్తులకు తక్షణ మార్కెట్ కల్పించినట్టే. అందుకే, జనాభాలో అధికభాగం ఇప్పటికీ జీవనోపాధికోసం వ్యవసాయ రంగం మీదనే ఆధారపడే ఆర్థిక వ్యవస్థలలోచేనేత రంగ ప్రాధాన్యాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు. ఇంకో విషయమేంటంటే, మహిళా సాధికారతను నేరుగా పరిష్కరించే రంగం ఇది. 2019-20 గణాంకాల ప్రకారం ఈ రంగంలో నేత తదితర పనుల్లో నిమగ్నమైన వారిలో 23 లక్షలమంది మహిళాకార్మికులున్నారు. చేనేత రంగం ప్రధానంగా కుటీర పరిశ్రమ. కుటుంబమంతా కలిసి శ్రమిస్తుంది. అందుకే ఈ రంగంలో ఏ స్థాయిలోనైనా పెద్ద సంఖ్యలో మహిళలను (చేనేత తదితర రంగాల కార్మికులలో 70% పైగా మహిళలే) నియమించుకోవటం వలన వాళ్ళకు ప్రత్యక్ష వేతనం లభిస్తోంది. ఆ విధంగా మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా సాధికారత సాధించటానికి, ఇంటాబయటా విలువ పెంచుకోవటానికీ వీలు కలిగింది.

నాలుగవ అఖిల భారత చేనేత గణాంకాల ప్రకారం చేనేత కార్యకలాపాలలో (నేత తదితర పనులు) నిమగ్నమైన మొత్తం ఇళ్ళు 31.45 లక్షలు. మూడోవిడత గణనలో ఈ సంఖ్య 27.83 లక్షలు ఉండేది. నేతకు సంబంధించిన అనుబంధ కార్యకలాపాలలో మహిళలే ఎక్కువగా ఉంటారు. ఈ రంగంలోని అనుబంధ కార్యకలాపాలలో పాల్గొనే మహిళల సంఖ్య పురుషులకు రెట్టింపు ఉంటుంది. పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ ఇదే ధోరణి కనబడుతుంది. ఈ తరహా పనులు చేసే దాదాపు 27.1% మంది మహిళలకు చదువు లేకపోవటమో, లేదా ప్రాథమిక స్థాయికి పరిమితం కాగా, పురుషుల్లో ఈ సంఖ్య కాస్త తక్కువగా 20.5% గా నమోదైంది. ■



**నాల్గవ అఖిల భారత చేనేత జనగణన - 2019-20**

**పట్టిక -7: లింగపరంగా చేనేత కార్మికుల సంఖ్య**

| లింగం | రూరల్ | అర్బన్ | మొత్తం |
|---|---|---|---|
| పురుషులు | 7,78,772 | 1,96,961 | 9,75,733 |
| | 26% | 42% | 28% |
| మహిళలు | 22,74,516 | 2,71,769 | 25,46,285 |
| | 74.5% | 58.0% | 72.3% |
| ట్రాన్స్ జెండర్లు | 403 | 91 | 494 |
| | 0.0% | 0.0% | 0.0% |
| మొత్తం | 30,53,691 | 4,68,821 | 35,22,512 |

**ఆధారం:** అఖిల భారత చేనేత గణాంకాలు 2019-20, #MyHandloomMyPride,
న్యూ ఢిల్లీలో చేనేత దినోత్సవం జరుపుకుంటున్న పబ్లికేషన్స్ డివిజన్ బృందం



Downloaded From : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# బొమ్మల పరిశ్రమలో మహిళలు

రాయ్ సేన్ గుప్తా

**భారత దేశంలో ఆటబొమ్మల తయారీ ఇక్కడి నాగరికత అంత ప్రాచీనమైనది. సింధూ లోయ నాగరికతకు సంబంధించిన కీలక ప్రాంతమైన హరప్ప (సి 2500 బిసిఇ) తవ్వకాలలో టెర్రకోట బొమ్మల ఆనవాళ్లు కనిపించాయి. భారతదేశంలో బొమ్మల తయారీ చరిత్రకు భారతదేశ గతవైభవ చరిత్రలో భాగంగా చూడవలసి ఉంటుంది.**




ప్రస్తుత కాలంలో సంప్రదాయ భారతీయ బొమ్మల తయారీ దేశ వైవిధ్యతను సూచిస్తుంది. ఈ బొమ్మల తయారీ లో ఉపయోగిస్తున్న ముడిపదార్థాలు, సాంకేతికత, డిజైన్, బొమ్మల నిర్మాణ శైలి ఇవన్నీ ఆయా ప్రాంతీయ విభిన్నతలకు, సాంస్కృతిక సుసంపన్నతకు దర్పణంగా నిలుస్తున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమంటే బొమ్మల తయారీ నవభారత అభివృద్ధి శకంలో కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రస్తుతం ఈ రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు.

భారత నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ నివేదిక ప్రకారం, భారతదేశంలోని బొమ్మల పరిశ్రమలో సుమారు 3 మిలియన్లమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో 70 శాతం మహిళలే. ఎక్కువగా శ్రామిక శక్తిపై ఆధారపడిన ఈ రంగం మహిళలకు ఎక్కువగా ఉపాధి కల్పించే రంగంగా నిలిచింది. ఈ రంగంవల్ల మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు మొత్తంగా ఈరంగం ఉపాధి అవకాశాల గనిగా ఉంది.

ఒకస్థాయిలో బొమ్మల తయారీ రంగం మహిళలకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు వారి సామాజిక ఆర్థిక సాధికారతకు, ఆర్థిక భద్రతకు, నైపుణ్యాభివృద్ధికిక వీలు కలుగుతుంది. దీనికితోడు, మహిళలు స్థానిక బొమ్మల రూపాలను కాపాడడంలో మార్పుకు దోహదకారులు కావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఉదాహరణకు చాలావరకు అస్సామీ ఇళ్లలో మహిళలు ప్రతి ఇంట్లో గుడ్డ బొమ్మలు తయారు చేసే సంప్రదాయం ఉంది. ఈ సంప్రదాయం అనాదిగా తల్లినుంచి కుమార్తెకు వస్తున్నది. దీనికితోడు బొమ్మల తయారీ పురుషులు, మహిళా చేతివృత్తులవారికి ఒకరికొకరు కలిసి పనిచేస్తూ పనివిభజన

రచయిత : పరిశోధకుడు, వ్యూహాత్మక పెట్టుబడుల పరిశోధనా విభాగం, ఇన్వెస్ట్ ఇండియా సంస్థ.
ఈ-మెయిల్: rai.sengupta@investindia.org.in



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




జరిగింది. 2027 నాటికి 80 శాతం భారతదేశ జనాభా మొదటి తరానికి చెందుతుంది. తలసరి ఆదాయం (2016 స్థాయి నుంచి) రెండున్నర రెట్లు పెరిగే అవకాశం ఉంది. దీనికి తోడు సంప్రదాయికంగా, పర్యావరణ హితకరమైన బొమ్మలు , దేశీయ బొమ్మల డిమాండ్‌కు ఆదరణ పెరగడంతోపాటు, భారతదేశంలో బొమ్మలతయారీ డిమాండ్, అంతర్జాతీయంగా 5 నుంచి 6 శాతం ఉండగా ఇది దేశీయంగా 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ అంచనాలు మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించనున్నాయి దీనితో ఇది వారి సామాజిక ఆర్థిక ప్రగతికి దోహదపడనుంది.

బొమ్మల తయారీ రంగం పలు సవాళ్లనూ ఎదుర్కొంటున్నది. ఇది వికేంద్రీకృత మైనది. 90 శాతం మార్కెట్ అసంఘటిత రంగంలో





చేసుకుంటూ పరస్పర భాగస్వామ్యంతో పురోగమించడానికి వీలు కల్పిస్తోంది. ఉదాహరణకు తమిళనాడులోని విలాచరిలో మట్టి బొమ్మలను తయారు చేసే పనిని మహిళలు, పురుషులు విభజించుకుంటారు. పురుషులు బొమ్మల తయారీకి సంబంధించి వివిధ లేయర్ల రూపకల్పనకు కృషిచేస్తే మహిళలు వాటిని అందంగా అలంకరించడం, కొబ్బరి షెల్స్‌లో ఉంచిన బ్రష్‌లద్వారా వాటిని అందంగా తీర్చిదిద్దడం చేస్తుంటారు.

బొమ్మల తయారీ రంగంలో అధికశాతం మహిళలే ఉండడంతో సత్వర ఆర్థికాభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశ బొమ్మల పరిశ్రమ విలువ సుమారు 1.5 బిలియన్ డాలర్లు. ఇది 2024 నాటికి 2 నుంచి 3 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. భారతదేశ జనాభా పెరుగుదల తీరుతెన్నులను బట్టి దీనిని అంచనా వేయడం



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




ఉంది. దీనికి తోడు భారత బొమ్మల తయారీ పరిశ్రమ గణాంకాల ప్రకారం, 75 శాతం దేశీయ బొమ్మల తయారీ, సూక్ష్మ సంస్థలలో తయారవుతున్నాయి. 22 శాతం బొమ్మలు ఎం.ఎస్.ఎం.ఇలలో తయారవుతున్నాయి. 2 శాతం కంటే తక్కువ బొమ్మలు భారీ యూనిట్లలో తయారవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో బొమ్మల తయారీ యూనిట్లను క్లస్టర్లుగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ బొమ్మల తయారీ మార్కెట్ రిటైల్ విలువ 16,000 కోట్ల రూపాయలు. ఉంది. ఇందులో నాలుగింట మూడోవంతు చైనా నుంచి దిగుమతి అవుతున్నాయి.

బొమ్మల తయారీ రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. భారత బొమ్మల తయారీ రంగంలో మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే ప్రయత్నాలూ కొనసాగుతున్నాయి. 2021 జనవరిలో భారత ప్రభుత్వం "టాయ్‌కథాన్" పేరుతో విద్యార్థులకు, టీచర్లకు, నిపుణులకు, స్టార్టప్‌లకు హాకథాన్‌ను నిర్వహించింది. భారతీయ సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా దేశీయంగా బొమ్మలు, ఆటలను రూపొందించడం దీని ఉద్దేశం. స్థానికంగా వెలికితీయని సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఆత్మనిర్భర్ వ్యవస్థ కింద స్థానిక తయారీదారులను ప్రోత్సహించడం దీని ఉద్దేశం. అలాగే దేశ వ్యాప్తంగా గల వివిధ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోని వారిని ఇందులో భాగస్వాములను చేయడం ద్వారా భారతీయ యువతను దేశ ప్రగతి కార్యక్రమంలో భాగస్వాములను చేయడానికి వీలు కలుగుతుంది.

దీనికి తోడు వివిధ ఆలోచనలను స్వాగతించడంలో భాగంగా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ విభాగం బొమ్మల పరిశ్రమ ప్రాధాన్యతన నొక్కిచెబుతూ వచ్చింది. ఇది మహిళల పురోగతికి ఎంతగా ఉపయోగపడుతుందో చెబుతూ వచ్చింది. అలాగే పిల్లలు భారతీయ సంస్కృతిని సంప్రదాయ బొమ్మల ద్వారా తెలుసుకుని అర్థం చేసుకోవడానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజెబుతూ వచ్చింది.

దీనికితోడు, బొమ్మల తయారీ క్లస్టర్లను దేశవ్యాప్తంగా గుర్తించనున్నారు . వీటికి ప్రభుత్వం నుంచి మద్దతు లభించనుంది. రాష్ట్రప్రభుత్వాలు టాయ్ పార్కులకు స్థలాలను ఏర్పాటు చేయనున్నాయి. దీనికితోడు బొమ్మల తయారీ క్లస్టర్ల ఏర్పాటు సత్ఫలితాలను ఇచ్చింది. ఉదాహరణకు కర్ణాటకలోని కొప్పాల్ జిల్లాలో నెలకొల్పిన బొమ్మల తయారీ క్లస్టర్‌ను ప్రభుత్వం గుర్తింపు పొందిన తొలి క్లస్టర్‌గా ప్రకటించారు.

ప్రధానమంత్రి పిలుపునిచ్చిన "వోకల్ ఫర్ లోకల్" కింద 400 ఎకరాల స్థలంలో ఏర్పాటు కానున్న ఈ క్లస్టర్లు 5 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 30 వేల మందికి ఉపాధి కల్పించనున్నాయి. ప్రత్యేకించి కొప్పాల్ క్లస్టర్ ఉపాధి అవకాశాల కల్పనలో మహిళలకు మరింత ప్రాధాన్యతను ఇస్తున్నది. బొమ్మల తయారీ రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నందుకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నారు. క్లస్టర్ల రూపకల్పనలోనే, మహిళలకు బొమ్మల తయారీలో నైపుణ్య శిక్షణను కూడా అంతర్భాగంగా చేపడుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలికంగా మహిళా శ్రామికులలో దీర్ఘకాలిక సామర్థ్యాల నిర్మాణానికి ఇది వీలుకల్పించడంతోపాటు మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించడానికి వీలు కల్పిస్తుంది.

బొమ్మల తయారీ రంగంలోగల పుష్కల అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఇండియా బొమ్మల తయారీ ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించనుంది. ఇందులో మహిళా శ్రామికులు దేశీయ డిమాండ్ అవసరాలను తీర్చడానికి తోడ్పడడంతో పాటు దిగుమతులను తగ్గించగలుగుతారు. ఆ రకంగా వీరు అంతర్జాతీయ బొమ్మల తయారీ మార్కెట్‌లో భారత బొమ్మల తయారీ వాటాను గణనీయంగా పెంచడానికి వీలుకలుగుతుంది. భారతీయ బొమ్మల తయారీ పరిశ్రమలో మహిళల ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఎంతైనా అవసరం. దేశ ఆర్థిక ప్రగతి పరివర్తన చెందించడంలో మహిళలకు సాధికారత కల్పించడంలో శతాబ్దాల నాటి వారసత్వాన్ని నవభారతానికి అందించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ■



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




# వక్షోజాల కేన్సర్ పరీక్ష ఆవిష్కరణ

నిమిష్ కపూర్

**వక్షోజాల కేన్సర్ పరీక్షలు క్రమం తప్పకుండా జరిపించుకునే విషయంలో మహిళల్లో నిరాసక్తత కనిపిస్తోంది. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలుగుతుందన్న భయంతో పాటు నొప్పి భరించలేకపోవడం, రేడియేషన్‌కు లోను కావడం వంటి కారణాలే కాదు, తమపై ఒక మచ్చ పడుతుందన్న భయాలు, అవగాహనా రాహిత్యం కూడా వారి నిరాసక్తతను పెంచుతున్నాయి. అధిక జనాభా కారణంగా భారతదేశంలో మామోగ్రామ్ వంటి జనబాహుళ్య పరీక్షా పరికరాలు ఆచరణీయం గాని, భరించగల స్థాయిలోనివి గాని కాదు. డాక్టర్ సీమ ఆవిష్కరణ (ఇన్నోవేషన్) మెడికల్ పరికరాల రంగంలో పెద్ద విజయంగా చెప్పవచ్చు. ఆమె కనుగొన్న పరికరం సహాయంతో వక్షోజాల కేన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఎదుర్కొంటున్న ఎందరో మహిళల జీవితాలు కాపాడవచ్చు. ఆమె తక్కువ ధరలో, వక్షోజ కేన్సర్ పరీక్షకు తేలిగ్గా ఉపయోగించుకోగల, సులువుగా తరలించగల పరికరాన్ని కనుగొన్నారు. ఇలాంటి పరికరరం రావడం ఇదే ప్రథమం.**

కాలికట్ విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం నుంచి మాస్టర్ ఇన్ కెమిస్ట్రీ, కొచ్చిన్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి పాలిమర్ టెక్నాలజీలో ఎంటెక్, పిహెచ్‌డి పొందిన డాక్టర్ ఎ.సీమ కేరళలోని త్రిసూర్‌లో సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సి-మెట్) విభాగంలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. వక్షోజ కేన్సర్ పరీక్షకు శరీరంపై ధరించే అవకాశం ఉన్న పరికరాలు తయారుచేయడం సహా శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూర్చే ఆవిష్కరణలు చేసినందుకు నారీ శక్తి పురస్కార్-2018 అందుకుని ఆమె మహిళా శాస్త్రవేత్తలు, టెక్నాలజిస్టులకు ఆదర్శంగా నిలిచారు.



సంపన్న దేశాలు, వర్ధమాన దేశాల్లో వక్షోజాల కేన్సర్‌కు మహిళలు అధికంగా గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 20.9 కోట్ల మంది మహిళలు వక్షోజ కేన్సర్ బారిన పడుతుండగా 6.27 లక్షల మంది ప్రాణాలు బలైపోతున్నాయి. భారత మహిళలు వక్షోజాల కేన్సర్‌కు గురి కావడం సర్వసాధారణం. మహిళలకు సంక్రమిస్తున్న కేన్సర్‌లలో 14 శాతం వాటా వక్షోజాల కేన్సర్‌దే. ఆ కేన్సర్ ఏ వయసులో అయినా సంక్రమించవచ్చు. అయితే మూడు పదుల వయోశ్రేణి ప్రారంభ దశలోను, పతాక స్థాయిలో 50-64 సంవత్సరాల మధ్య వయసులోను ఈ కేన్సర్ అధికంగా వస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం ప్రతీ 28 మంది మహిళల్లో ఒకరికి జీవితకాలంలో ఎప్పుడైనా ఈ కేన్సర్ సంక్రమించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. 2016 సంవత్సరంలో భారత జనాభాలో 5 శాతం మంది కేన్సర్ సంబంధిత వైకల్య సద్దుబాటు జీవన సంవత్సరాలు (డాలీ) గడుపుతున్నారు.

ఇలాంటి వాతావరణంలో మెడికల్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో డాక్టర్ సీమ ఆవిష్కరణ ఒక పెద్ద విజయంగా చెప్పవచ్చు. వక్షోజాల

రచయిత : భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనుబంధ స్వయంప్రతిపత్తి సంస్థ విజ్ఞాన్ ప్రసార్‌లో ప్రచురణల విభాగం అధిపతి, సైంటిస్ట్. ఈ-మెయిల్: nkapoor@vigyanprasar.gov.in



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



కేన్సర్ సంక్రమించే ప్రమాదం ఎదుర్కొంటున్న లక్షలాది మంది ప్రాణాలు కాపాడవచ్చు. ఆమె వక్షోజాల కేన్సర్ స్క్రీనింగ్ కోసం సరసమైన ధరలో, తేలిగ్గా వినియోగించుకోగల, ఎక్కడకి కావాలంటే అక్కడకి తీసుకుపోగల ఒక పరికరం కనుగొన్నారు. ఇలాంటి పరికరం తయారుచేయడం దేశచరిత్రలో ఇదే ప్రథమం. భారీ జనాభా ఉన్న భారత్ వంటి దేశంలో అధిక జనబాహుళ్యం వినియోగించుకోగల సామర్థ్యం గల మామోగ్రాఫ్ వంటి స్క్రీనింగ్ పరికరాలు ప్రవేశపెట్టడం ఆచరణీయం కాదు. అందరికీ భరించగల సామర్థ్యం కూడా ఉండదు. "మలబార్ కేన్సర్ సెంటర్ (ఎంసిసి) డైరెక్టర్ సి-మెట్‌ను సందర్శించిన సమయంలో ఇలాంటి పరికరం తయారుచేయాలన్న ఆలోచన నాకు వచ్చింది. ఎంసిసి డైరెక్టర్‌తో ముఖాముఖి సంభాషణలో దేశంలో కేన్సర్ స్క్రీనింగ్ ప్రత్యేకించి వక్షోజ కేన్సర్ స్క్రీనింగ్ పరిస్థితిపై తీవ్ర ఆందోళన ప్రకటించారు" అని డాక్టర్ సీమ తెలిపారు.

తమ గోప్యత దెబ్బతింటుందన్న భయం, నొప్పి, రేడియేషన్ ప్రభావానికి లోను కావడం వంటి కారణాలు పాటుగా తమపై మచ్చ పడుతుందన్న భయం, అవగాహన లేమి కూడా మహిళలు తరచు వక్షోజ కేన్సర్ పరీక్షలకు హాజరు కాకపోవడానికి లేదా నిరాసక్తత కనబరచడానికి కారణం. అలాగే ధర, అంత భారీ పరికరం పెట్టేందుకు స్థలం లభ్యత కూడా సవాళ్లే. ఈ నేపథ్యంలో మహిళల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే ఒక పరికరం తక్షణం అవసరమన్న ఎంసిసి డైరెక్టర్ అభ్యర్థనతో డాక్టర్ సీమ వేగంగా కదిలారు. తమ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసిన చిప్ థెర్మిస్టర్లు తొలి దశలో కేన్సర్ కణాల ఉష్ణోగ్రతలో స్వల్ప మార్పులను కూడా పసిగట్టగలవని ఆమె గుర్తించారు. దాని ఆధారంగా ఆమె వక్షోజ కేన్సర్ స్క్రీనింగ్, తొలి దశలోనే దాన్ని కనుగొనగల సామర్థ్యం గల "థర్మల్ సెన్సర్ ఆధారిత మానిటరింగ్ సిస్టమ్" తయారుచేశారు. మామోగ్రఫీ వలె ఇది భారీ యంత్రం కాదు. తేలిగ్గా శరీరంపై అమర్చుకునే వీలున్న చిన్న పరికరం. ఇది మహిళలకు సౌకర్యవంతమైన విధంగా వారి గోప్యతకు భంగం కలిగించని రీతిలో, నొప్పి లేకుండా స్క్రీనింగ్ చేస్తుంది. కేవలం 30 నిముషాల్లో స్క్రీనింగ్ పూర్తవుతుంది. దీన్ని ఎక్కడకి కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు. ఆశా సిబ్బంది కూడా దీన్ని ఆపరేట్ చేయవచ్చు. ఈ పరికరంతో పాటుగా గ్రాఫికల్ యూజర్ ఇంటర్ ఫేస్‌తో (జియుఐ) కూడిన సాఫ్ట్ వేర్ సహాయంతో 2డి, 3డి విశ్లేషణ చేయగల వ్యవస్థను కూడా అభివృద్ధి చేశారు. ఈ జియుఐ వ్యవస్థ గ్రాఫిక్ ఐకాన్ల ద్వారా ఎలక్ట్రానిక్ పరికరాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు యూజర్ కు సహాయకారిగా ఉంటుంది. ఇతర పరికరాల వలె టెక్స్ట్ ఆధారిత, కమాండ్లను టైప్ చేయాల్సిన వ్యవస్థ కాదు.

డాక్టర్ సీమ కనుగొన్న శరీరంపై ధరించగల సౌలభ్యం గల ఈ పరికరం సహాయంతో అతి తక్కువ ధరలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళల్లో వక్షోజ కేన్సర్ స్క్రీనింగ్ చేయడం సాధ్యమవుతుంది. ఇది అధిక సెన్సిటివిటీ గలది కావడం వల్ల ప్రారంభ స్క్రీనింగ్ వేగంగా నిర్వహించవచ్చు. వక్షోజ టిష్యూల సాంద్రత అధికంగా ఉన్న యువతులను పరీక్షించేందుకు కూడా ఈ పరికరం అనుకూలంగా ఉంటుంది. సాధారణంగా గ్రామీణ మహిళలు ఆస్పత్రికి వెళ్లడానికి ఆసక్తి చూపరు గనుక వారి ఏకాంతాన్ని భగ్నం చేయకుండానే వారి ఇంటిలో లేదా స్థానికంగా స్క్రీనింగ్ నిర్వహించవచ్చు. దీని వల్ల అధిక సంఖ్యలో మహిళలు స్క్రీనింగ్‌కు వచ్చే అవకాశం ఉంటుంది. మహిళలలో వక్షోజ కేన్సర్ నియంత్రించడం ప్రారంభ దశలోనే కేన్సర్‌ను తుదముట్టించి వారి విలువైన జీవితాన్ని కాపాడడం సాధ్యమవుతుంది. ఈ ఆవిష్కారానికే డాక్టర్ సీమ 2018లో నారీశక్తి పురస్కారాన్ని రాష్ట్రపతి నుండి అందుకున్నారు. అలాగే 2019 సంవత్సరంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అందించే ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ అవార్డ్ ఫర్ విమెన్స్ డెవలప్‌మెంట్ త్రూ అప్లికేషన్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాల సహాయంతో మహిళాభివృద్ధి జాతీయ అవార్డు) అవార్డును కూడా అందుకున్నారు. అంతే కాదు ఇన్నోవేషన్ విభాగంలో అందించే ప్రధానమంత్రి అవార్డు (ప్రైమ్ మినిస్టర్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) కోసం ఎంపికైన పది అత్యుత్తమ ఆవిష్కరణల్లో ఒకటిగా ఉంది. డాక్టర్ సీమకు బాయ్ స్కాస్ట్ ఫెలోషిప్ కూడా పొంది అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విజిటింగ్ శాస్త్రవేత్త కూడా అయ్యారు. అలాగే భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిదారుల సంఘం "ఒప్పి రికగ్నిషన్ అవార్డు" కూడా సాధించారు.

వక్షోజ కేన్సర్ గుర్తించేందుకు ఉపయోగించే వేరబుల్ డివైస్, అనాలిసిస్ వ్యవస్థ అభివృద్ధి స్వభావరీత్యా విభిన్న శాఖల భాగస్వామ్యంతో కూడినది. దీని అభివృద్ధిలో కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంజనీరింగ్. కంప్యూటర్ సైన్స్, మెడికల్ సైన్స్ వంటి భిన్న విభాగాలకు చెందిన నిపుణుల సహకారం అవసరమయింది. అద్భుతాలను సాధించాలనే తపన, విజన్‌లో స్పష్టత, కొత్త



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి ఆమె విభిన్న విభాగాలకు చెందిన కార్యకలాపాల నిర్వహణలో విజయం సాధించేందుకు దోహదపడ్డాయి. పరికరం తయారీ, పంపిణీ కోసం ఈ టెక్నాలజీని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కంపెనీకి బదిలీ చేశారు. మాస్ టెస్టింగ్ కోసం ఇప్పుడు ఆమె వారికి మార్గదర్శనం చేస్తున్నారు. దీనికి నియంత్రణ సంస్థల అనుమతులు సాధించి దేశవ్యాప్తంగా తొలి వెర్షన్ ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతే కాదు, బ్రెస్ట్ ట్యూమర్లకు చెందిన ఆరు ముఖ్యమైన కోణాలు – అది ఏర్పడిన ప్రదేశం, లోతు, సైజు, మెటబాలిక్ హీట్ జెనరేషన్, బ్లడ్ ప్రొఫ్యూజన్ రేటు వంటివన్నీ విశ్లేషించే 3డి అనాల్సిస్ సిస్టమ్ ను కూడా అభివృద్ధి చేసి టెక్నాలజీని మరో మెట్టు పైకి ఎక్కించారు.

గత 20 సంవత్సరాల పరిశోధన అనుభవంలో డాక్టర్ ఎ.సీమ అవసరం ఆధారితమైన 15 ఆర్ అండ్ డి ప్రాజెక్టులను పూర్తి చేశారు. మూడు కన్సల్టెన్సీ సర్వీసులు కూడా విజయవంతంగా నిర్వహించారు. మూడు టెక్నాలజీలను వాణిజ్యపరమైన వినియోగం కోసం పరిశ్రమలకు బదిలీ చేశారు. మరో నాలుగు టెక్నాలజీలు బదిలీకి సిద్ధంగా ఉన్నాయి. ఆమె ఆర్ అండ్ డి కార్యకలాపాలన్నీ అప్లైడ్ రీసెర్చ్, ప్రయోగాత్మక ప్రాతిపదికన టెక్నాలజీల ప్రదర్శనకు సంబంధించినవే. సామాజిక ప్రాధాన్యం గల ప్రాజెక్టులు పారిశ్రామిక అవసరాల కోసం దేశీయ టెక్నాలజీల అభివృద్ధికి దోహదపడ్డాయి. అలాగే వ్యూహాత్మక రంగాలకు అవసరం అయిన ఉత్పత్తులను విభిన్న సంస్థలతో జాయింట్‌గా ఆచరణీయం చేశారు. ఆమె అభివృద్ధి చేసిన ఉత్పత్తుల్లో గ్రాఫిన్, ఏరోజెల్, యాక్టివేటెడ్ కార్బన్ బేస్డ్ సూపర్ కెపాసిటర్లు, ఛిప్ థెర్మిస్టర్లు, థర్మల్ సెన్సర్లు; గ్రాఫిన్, కాంపోజిట్ బేస్డ్ యాక్చువేటర్లు, లాంచ్ వాహనాల్లో తిరిగి వినియోగించుకోగల క్రిస్టోబెలైట్లు ఉన్నాయి.

ఆమె 0.1 ఎఫ్ నుంచి 300 ఎఫ్ వరకు వివిధ ఇంధన స్టోరేజి సామర్థ్యాలు గల గ్రాఫిన్ ఆధారిత సూపర్ కెపాసిటర్లు, భారత రక్షణ దళ వినియోగానికి గ్రాఫిన్ కాయిన్ సెల్ మాడ్యూళ్లు, పునరుత్పాదక ఇంధన నిల్వ కోసం 300 ఎఫ్ గ్రాఫిన్ సూపర్ కెపాసిటర్లు కూడా అభివృద్ధి చేశారు. ఇప్పుడు ఆమె ఇసిఐఎల్ భాగస్వామ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు (ఇవిఎం) అనుసంధానం చేసే ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపాట్) కోసం ఏరోజెల్ సూపర్ కెపాసిటర్ మాడ్యూళ్లు తయారుచేసే ప్రాజెక్టుకు సారథ్యం వహిస్తున్నారు. ఇది డ్రై సెల్ బ్యాటరీల వినియోగాన్ని తగ్గించి ఎంతో పొదుపు చేయడంతో పాటు పర్యావరణ సంబంధిత సమస్యలను కూడా నివారిస్తుంది.

మారుమూల ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండదు. పిల్లలని చదివించేందుకు, రాత్రి వేళల్లో వంట చేసుకునేందుకు, బయటకు అడుగు పెట్టేందుకు సరైన లైటింగ్ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి వారి కోసం డాక్టర్ సీమ త్వరితంగా చార్జింగ్ అయ్యే ఎమర్జెన్సీ లాంప్‌ను అభివృద్ధి చేశారు. ఇది ఒకే ఒక నిమిషంలో చార్జింగ్ అయి గంట కాలం పాటు వెలుగు ఇస్తుంది. అతి తక్కువ ధరలో ఎక్కడకి కావాలంటే అక్కడకి తీసుకుపోయే సౌలభ్యం ఉన్న ఈ ఎమర్జెన్సీ లాంప్‌ను సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా కూడా చార్జి చేసుకోవచ్చు. ఇళ్లకి విద్యుత్ కనెక్షన్లు లేని మారుమూల ప్రాంతాల్లోని మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వాణిజ్య వినియోగం కోసం ఈ టెక్నాలజీని ఒక స్టార్టప్ పరిశ్రమకు బదిలీ చేశారు. ప్రతీ ఒక్క ఇల్లు వెలుగులతో నిండి ఉండేలా సోలార్ విద్యుత్ లాంతర్లు తయారుచేసి, తద్వారా జీవనోపాధి పొందడానికి వీలుగా షెడ్యూల్డు కులాలకు ఎంటర్ ప్రెన్యూర్ శిక్షణ ఇచ్చే ప్రాజెక్టులో నిమగ్నమై ఉన్నారు.

డాక్టర్ సీమ గ్రాఫిన్ ఆధారిత ట్రాన్స్‌పరెంట్ అకోస్టిక్ ట్రాండ్యూసర్లు అభివృద్ధి చేశారు. వాటిని యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ (ఎఎన్‌సి) పరికరాలుగా ఉపయోగించవచ్చు. కొత్తగా జన్మించిన శిశువుల కోసం ఏర్పాటు చేసే ఇంకుబేటర్లలో వీటిని ఉపయోగిస్తారు. ఇది అనవసర ధ్వనులను తొలగిస్తుంది. తల్లిదండ్రులు వెలుపలి నుంచే తమ శిశువు ఆరోగ్య స్థితిని పర్యవేక్షించుకోగలుగుతారు. అలాగే ఆస్పత్రుల్లోని ఐసియుల్లో ధ్వనుల తగ్గింపు/తొలగింపునకు ఈ పరికరాలు ఉపయోగించవచ్చు. తిరిగి వినియోగించుకోగల అంతరిక్ష వాహక నౌకల్లో (ఆర్ఎల్‌వి) వినియోగించే అధెసివ్ ఫిల్లింగ్ మెటీరియల్‌ను కూడా ఆమె అభివృద్ధి చేశారు. స్పేస్ కాప్స్యూల్ రికవరీ ప్రయోగాల్లో (ఎస్ఆర్ఇ-1) ఇస్రో ఈ ఫిల్లర్లను ఉపయోగిస్తుంది. ఈ స్పేస్ క్వాలిఫైడ్ ఫిల్లర్ల ప్రయోగాత్మక తయారీ ప్లాంట్ ను సి-మెట్ లో ఏర్పాటు చేశారు. ఈ మెటీరియల్ ను ధ్రువీకరించిన ఇస్రో తన అంతరిక్ష మెటీరియల్స్ దేశీయ తయారీ ప్రోగ్రామ్ జాబితాలో దీన్ని పెట్టింది. డాక్టర్ సీమ పరిశోధకుల బృందానికి ప్రశంసా పత్రం జారీ చేసింది.

కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడేందుకు, శాస్త్ర ప్రాముఖ్యత గల ఉపన్యాసాలు ఇచ్చేందుకు, సైన్స్ లో కెరీర్‌ను ఎంచుకునేలా వారిని ఉత్తేజపరిచేందుకు, మానవాళి అభివృద్ధికి తన వంతు వాటా అందించేందుకు ఆమె కొంత సమయాన్ని వెచ్చిస్తారు. వక్షోజాల కేన్సర్ ను తొలి దశలోనే గుర్తించడంలో డాక్టర్ ఎ.సీమ నిస్సందేహంగా ఒక చరిత్ర సృష్టించారు. "సమాజంలో ప్రతీ ఒక్కరి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావడం కోసం నిరంతరం నీలోని సంపూర్ణ సామర్థ్యాలను వెలికి తీయడమే విజయం" అంటారామె. ■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# యూనిఫాం సర్వీసులలో మహిళలు

రేఖా నంబియార్

**సమాజంలో, పని ప్రదేశాల్లో మహిళల పాత్రకు సంబంధించి భారతదేశం ఒక ఆసక్తికర దృష్టాంతం. చట్టపరంగా పురుషులతో సమానంగా హక్కులు కల్పించి భరోసా ఇచ్చినప్పటికీ సామాజిక, సాంస్కృతిక సమానత్వ సిద్ధిలో మాత్రం మాది మందగమనమే. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాలుగా యూనిఫాం సర్వీసులోగల ఒక మహిళగా కేంద్ర సాయుధ పోలీసు బలగానికి సంబంధించి నా పరిశీలన, అనుభవాలతోపాటు దేశవ్యాప్తంగా పోలీసు సంస్థల్లో మారుతున్న మహిళల వ్యక్తిత్వ స్వరూపాన్ని వివరించాలని నేను భావిస్తున్నాను.**

పని ప్రదేశాల్లో మహిళలు మానసిక, లైంగికపరమైన అనేక సమస్యలను, వేధింపులను ఎదుర్కొన్నారు... నేటికీ ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ మేరకు లింగ వివక్ష, లైంగిక అసభ్య ప్రవర్తనకు వారు గురవుతున్న ఉదంతాలు కనిపిస్తూనే ఉన్నాయి. దేశం మొత్తం మీద పని ప్రదేశాల్లో మరుగుదొడ్ల కొరతవంటి సమస్యలు పోలీసు స్టేషన్లు, కార్యాలయాల్లో సర్వసాధారణం. అలాగే కీలక బాధ్యతల అప్పగింతలో లింగ వివక్షతోపాటు కుటుంబం నుంచి తగిన మద్దతు లేకపోవడంవంటివి మహిళల కర్తవ్య నిర్వహణలో పూర్తి సామర్థ్య ప్రదర్శనకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానో.. యాదృచ్ఛికంగానో ఎదురయ్యే ఆటంకాలు సమానత్వ సాధన వాగ్దాన సాకారాన్ని కష్టతరం చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలో నా గురించి చెప్పాలంటే- అదృష్టవశాత్తూ విజ్ఞాన-వివేకాలతో కూడిన కుటుంబంలో జన్మించాను. వ్యక్తిగా నా విలువేమిటో పసితనం నుంచే గ్రహించేలా ఎదగడం సహా వ్యక్తిత్వాన్ని మలచుకుంటూ పెరిగాను. ఏదైనా అవకాశం లేదా సమానత్వం కోసం పోరాడాల్సిన అవసరం ఎన్నడూ రాలేదు. నా లోకం సదా సప్తవర్ణమయం... సమానత్వం



కోసం పోరాడాల్సిన మహిళా సమూహాల గురించి నేనెప్పుడూ మాట్లాడలేదు. తిరస్కరణ ఒత్తిడి లేదా కుటుంబ మద్దతు కొరవడటం వంటివి నాకెన్నడూ తెలియవు. కానీ, చాలామంది మహిళల ముందున్న మార్గం ఆటంకరహితం కాదన్నది శోచనీయ వాస్తవం.

మహిళలు పెద్ద సంఖ్యలో పని ప్రదేశాల్లోకి ప్రవేశిస్తుడటంతో వారిని ఇముడ్చుకునేలా పని వాతావరణం మార్పుచెందుతోంది. ఈ మేరకు వరుసగా - "ఆకస్మిక వృద్ధి (బేబీ బూమర్), తదనంతర (జెన్ ఎక్స్), సహస్రాబ్ది (మిలీనియల్)" పేరిటగల మూడు తరాల మానసిక ధోరణులు, సామాజికాంశాలు, పని ప్రదేశాల పర్యావరణాల మధ్య పోలికలు, వ్యత్యాసాలను పరిశీలిస్తే మనకు ఈ సంగతి సులువుగా అవగతమవుతుంది. వీరిలో 'ఆకస్మిక వృద్ధి తరం' 1940-1950 మధ్య జన్మించిన వారు. ఈ తరం మహిళలంతా పెళ్లి, మాతృత్వమే సిసలైన భవిష్యత్తుగా విశ్వసించే సామాజిక పరిస్థితుల నడుమ పెరిగినవారు. అందువల్లనే వీరు శ్రామికవర్గంలో ప్రవేశించడం ఆదర్శప్రాయం కాకపోగా, ఆగ్రహ కారణంగా పరిణమించింది. అయినప్పటికీ ఈ తరానికి చెందిన కొందరు సాహసులు తామెంచుకున్న భవిష్యత్ లక్ష్యానికి అంకితం కాగలిగారు.

ఇక 'తరువాతి తరం'... 1960-1970 దశకంలో పుట్టి, పరివర్తనాత్మక తరంగా పెరిగిన వారు. వీరు ఇటు విజయవంతమైన వైవాహిక జీవితాలతోపాటు అటు ఉజ్వల భవిష్యత్ మార్గాన్వేషణ కోసం శ్రమించారు. ఈ దిశగా వారెన్నో కఠినమైన సవాళ్లను ఎదుర్కొన్నారు. అలాగే 'ఆకస్మిక వృద్ధి తరం' ప్రారంభించిన 'మహిళా విముక్తి ఉద్యమం' స్ఫూర్తిని అందిపుచ్చుకుని పురుష ప్రాధాన్య కోటగోడలు బద్దలు కొట్టుకుంటూ పురుషాధిక్య వృత్తుల శ్రామిక బలగంలోకి ప్రవేశించగలిగారు. ఆ మేరకు వారు అటు వృత్తిగత, ఇటు వ్యక్తిగత సంప్రదాయక అంశాలు రెండింటిలోనూ విజయం సాధించేందుకు ప్రయత్నించారు. ఈ

రచయిత: అరక్కోణంలోని ఎన్డీఆర్ఎఫ్ 04వ బెటాలియన్ కమాండెంట్; ఎన్డీఆర్ఎఫ్‌లో బెటాలియన్ కమాండింగ్ అధికారిగా విధులు నిర్వర్తించిన తొలి మహిళ అనేక విపత్తు ప్రతిస్పందన కార్యకలాపాల ఆపరేషన్స్-ఇన్‌చార్జిగానూ ఆమె బాధ్యతలు నిర్వర్తించారు.
ఈ-మెయిల్: rekhanam@gmail.com



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మేరకు వారు ముందుగా- సంప్రదాయేతర వృత్తుల ప్రవేశద్వారాలు తెరిచి, తమవంటి ఇతర మహిళలకు మార్గం సుగమం చేయడంతోపాటు అనేక పురుషాధిపత్య వృత్తులలో తమ ఉనికిని స్పష్టంగా రుజువు చేసుకున్నారు. ఇదేస్థాయిలో వారు సాధించిన రెండో విజయం తమ భవిష్యత్ కాలానికి చెందిన 'సహస్రాబ్ది తరాన్ని' సజావుగా తీర్చిదిద్దడం. ఈ మేరకు ముందుతరపు లింగ వివక్షకు దూరంగా, భిన్నమైన పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునే వ్యక్తులుగా వారిని పెంచి పెద్దచేశారు.

అటుపైన 1980-1990లలో జన్మించిన 'సహస్రాబ్ది తరం'లోని పురుషులు మరింత విశాల హృదయులు. ఏళ్లుగా పాతుకుపోయిన, సంప్రదాయక లింగ ప్రధాన పాత్రలను వీరు తిరస్కరించడమే కాకుండా లింగ ప్రాతిపదికన వృత్తి ప్రవేశం నిర్ణయాన్ని నిరసించారు. ఈ సహస్రాబ్ది తరం పురుషులు శ్రామికశక్తిలోని మహిళలను మరింత సాదరంగా స్వాగతించి, సహోద్యోగులుగా వారిపై సమదృష్టితో, మర్యాదపూర్వకంగా వ్యవహరించారు. ఇక సహస్రాబ్ది తరం మహిళలు తామెంచుకున్న వృత్తి-ఉద్యోగాల్లో ప్రవేశించడం తమ హక్కుగా భావించే సామాజిక పరిస్థితుల్లో పెరిగినవారు. అంతేకాకుండా జాతి నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించాల్సిన బాధ్యతను గుర్తెరిగిన వారు.

మొత్తం మీద 40-50 సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే మన దృక్పథాల్లో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. అయితే, ఇదంతా ఎలాంటి అలజడులు, ఆందోళనలతో నిమిత్తం లేకుండా సజావుగా సాధ్యమైన పరిణామం కాదు. ఈ క్రమంలో ఉత్పన్నమైన మహాశక్తి లింగ సమానత్వంవైపు తిరుగులేని ప్రస్థానానికి దోహదం చేసింది. ఈ భూమ్మీద తమదైన స్థానం కైవసం చేసుకోవడానికి మరింతగా మహిళలు ముందుకొస్తున్న క్రమంలో ఓ నిశ్శబ్ద విప్లవం రూపుదిద్దుకుంటోంది. తమపైన, స్థిరంగా పెరుగుతున్న తమ శక్తిసామర్థ్యాలపైనా వారిలో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తోంది. తమ జీవితాల్లో మౌన ప్రేక్షకులుగా మిగిలేందుకు వారు ఎంతమాత్రం సిద్ధంగా లేరు. తమ జీవితాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడంలో చొరవ పెరుగుతోంది. మహిళలు తమనుతాము ఉద్ధరించుకునే దిశగా ఈ మార్పుల వేగం మరింత పెరుగుతుంది.

ఈ వ్యవస్థలో ఇప్పటికే దశాబ్దాలుగా కొనసాగుతున్న నాలాంటి మహిళలు పోషిస్తున్న పాత్రను నేను ఈ కోణంలోనే చూసుకుంటున్నాను. ఆ మేరకు శ్రామికశక్తిలోకి ప్రవేశించే మహిళలకు ప్రోత్సాహకులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించాల్సిన నైతిక బాధ్యత ఇప్పటికే ఈ బలగంలోగల మహిళలపై ఉంది. అదే సమయంలో వ్యవస్థలో మార్పును ఆకాంక్షిస్తున్న వేళ ఎలాంటి మార్పునైనా వ్యతిరేకించడం మానవ సహజమనే వాస్తవాన్ని మహిళలు గుర్తించడం చాలా ముఖ్యం. కాబట్టి తామెంచుకున్న మార్గంలో ప్రతిఘటనను వారు గట్టిగా ఎదుర్కొనడంతోపాటు తమదైన స్థానాన్ని తామే రూపొందించుకోవాలి. ఆ మేరకు తాము ఎంచుకున్న వృత్తి-ఉద్యోగాలవైపు వివేకంతో, ఏకాగ్రతతో దూసుకుపోవాలి. ఈ సందర్భంగా మనకెదురయ్యే ప్రతికూలతలకు మూలం ఒక్క లింగ వివక్ష మాత్రమే కాదన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవడం అవశ్యం. అలాగే ఏ రంగంలోనైనా చిత్తశుద్ధి-మేధస్సు, కఠోర పరిశ్రమ-పట్టుదల, నిబద్ధత-సామర్థ్యం తదితరాలతోనే విజయం సాధ్యమవుతుంది.

పని ప్రదేశంలో సవాళ్లు... గడ్డురోజులు ఎప్పుడూ ఉండేవే. అదేవిధంగా ప్రతికూలత-సానుకూలతలూ సహజం. ఎదురుదెబ్బలు మామూలే... వాటిని అధిగమించాలి. వీటన్నిటితో కూడిన ఈ జీవన క్రీడలో దృఢత్వం చాలా అవసరం. మనం పడిపోవడం అన్నది ముఖ్యం కాదు... ఆ తర్వాత మనం ఏంచేస్తామన్నదే ప్రధానం. మనల్ని మనం కూడదీసుకుని మన కృషికి అంకితం కావడం కీలకం. **రచయిత ర్యాన్ హాలీడే మాటల్లో "మనకు ఎదురైన అవరోధమే మనను శక్తిమంతం చేస్తుంది." విజేతలు మహిళలా, పురుషులా అన్నదానితో నిమిత్తం లేకుండా వారి విజయ సాధనాలు కఠోర పరిశ్రమ, పట్టుదల, నిబద్ధతలేనని మనం అర్థం చేసుకోవడం అవశ్యం. పురుషులకైనా, మహిళలకైనా వర్తించే విజయసూత్రాలు ఇవే!**

ఈ నేపథ్యంలో నా వృత్తి జీవితం తొలినాళ్లలో జీవితాన్ని మార్చేసి, అధికారిగా నా ప్రస్తుత స్థాయిని తీర్చిదిద్దిన రెండు అనుభవాలను నేనిక్కడ ప్రస్తావించదలిచాను. నా పని స్వభావం-పరిధితో నా లైంగికతకు ఎంతమాత్రం సంబంధం లేదని ఈ రెండు అనుభవాలూ నాకు నేర్పాయి. అలాగే సహోద్యోగులతో పరస్పర అధికారిక సంభాషణలు, కార్యకలాపాల్లో, వాటి సమన్వయ ఫలితాల్లో వారి లైంగికత పాత్ర శూన్యం...

కానిస్టేబుల్ నౌత్యాల్ (పేరు మార్చబడింది) నా దళంలో సభ్యుడు. నేను ఉద్యోగ బాధ్యతలు స్వీకరించే నాటికే దళంలో ఉన్న నౌత్యాల్ గురించి సిబ్బంది నాకు సమాచారం ఇచ్చారు. ఆ మేరకు అతనొక తాగుబోతని, గిల్లికజ్జాలకు దిగుతాడని, మాట వినేరకం కాదని, క్రమశిక్షణ లేనివాడని చెప్పారు. సద్బోధతోగానీ, శిక్షార్హ చర్యలతోగానీ అతనిలో ఏ మార్పూ రాలేదు. అతను తప్పతాగి విధులకు వస్తున్నట్లు త్వరలోనే నాకు ఫిర్యాదుల పరంపర మొదలైంది. క్రమశిక్షణ రాహిత్యాన్ని ఏమాత్రం సహించని నేను వెంటనే అతనికి చార్జిషీట్ జారీతోపాటు ఒక వారం జీతానికి కోతపెట్టాను. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత మద్యం మత్తులో అతను గొడవకు దిగడం గమనించాను. ఈ సంఘటనపైనా నేను తక్షణం నిర్దాక్షిణ్యంగా క్రమశిక్షణ చర్య చేపట్టి మరో వారం రోజుల జీతం కత్తిరించాను. అటుపైన మూడోసారి, నాలుగోసారి ఉల్లంఘనలపైనా అతడిపై ఇలాంటి శిక్షాత్మక చర్యలు తప్పలేదు. ఇంత జరిగినా కానిస్టేబుల్ నౌత్యాల్ వైఖరిలో మార్పేమీ రాలేదు. దీంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా నా దిగువస్థాయి అధికారులు సిఫారసు చేశారు. అయితే, అంతిమ చర్యలకు ముందు కానిస్టేబుల్



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

నౌత్యాల్‌తో మాట్లాడటం కోసం అతడు విధులు నిర్వర్తిస్తున్న ప్రదేశానికి వెళ్లాను. అతనిపై ఆరోపణలు-ప్రత్యారోపణలుగానీ, నిందలు-ఫిర్యాదులుగానీ ప్రస్తావించలేదు. అసలు ఎందుకు స్వీయ-నాశనానికి బాటలు వేసుకుంటున్నాడో తెలుసుకోగోరాను. అరగంటపాటు అతనితో కూర్చుని గుచ్చిగుచ్చి ప్రశ్నించినా జవాబు రాలేదు. దీంతో ఆలోచించుకునే సమయం ఇవ్వాలని భావించి నేను మౌనం వహించాక చివరకు అతడు నోరువిప్పాడు. తనకు ముగ్గురు కుమారులని, వారంతా 'కండరాల క్షీణత' వ్యాధితో మరణించారని చెప్పాడు. వారందరికీ 7-9 ఏళ్ల మధ్య వ్యాధి నిర్ధారణ కాగా, 14-17 ఏళ్ల వయసులో ప్రాణాలు విడిచారని భోరుమన్నాడు. ఆ తర్వాత అతని స్వగ్రామం నుంచి భార్యను, ఇతర బంధువులను పిలిపించి మాట్లాడాను. అటుపైన కానిస్టేబుల్ నౌత్యాల్ ఆమోదం, అనుమతితో అతడిని 'వ్యసన నివారణ' కార్యక్రమంలో చేర్పించడంతోపాటు దంపతులిద్దరినీ అవగాహన కార్యక్రమానికి పంపాను.

ఇదంతా జరిగిన తర్వాత కొన్ని నెలలకు పూర్తిగా మారిపోయిన కానిస్టేబుల్ నౌత్యాల్ తిరిగి విధుల్లో చేరాడు. ఇప్పుడు అత్యంత క్రమశిక్షణ, అంకితభావం కలిగిన నా కానిస్టేబుళ్లలో నౌత్యాల్ కూడా ఒకరు కావడం గమనార్హం. ఏ పని అప్పజెప్పినా, సమగ్రంగా చేసుకు రాగలడన్న నమ్మకాన్ని అతడు సంపాదించుకున్నాడు. వ్యసన నివారణ కార్యక్రమం విజయవంతం కావడం దాదాపు దుర్లభమేగాక తిరిగి వ్యసనపరులయ్యే అవకాశం ఉంది. ఈ వాస్తవం నేపథ్యంలో అతనిపై నిరంతర పర్యవేక్షణసహా నిత్యం సంభాషిస్తూండాలని సిబ్బందికి ఆదేశాలిచ్చాను. వ్యసన విముక్తి అనంతర సంయమనం పాటించడంలో అతని చిత్తశుద్ధి నా హృదయాన్ని కదిలించింది. ఇలా అనేక నెలలు గడచిన తర్వాత వ్యక్తిగత అవసరాల రీత్యా నేను దాదాపు నెలపాటు సెలవుపై వెళ్లాల్సి వచ్చింది. ఆ రోజుల్లో మొబైల్ ఫోన్లు లేవుగనుక నా కార్యాలయంతో, పనితో నాకు సంబంధాలు తెగిపోయాయి.

నేను మళ్లీ విధుల్లో చేరే సమయానికి కానిస్టేబుల్ నౌత్యాల్ మళ్లీ మద్యానికి బానిసయ్యాడు. ఆ క్రమంలో ఒక రోజున పూటుగా తాగి, తన విధి నిర్వహణ ప్రదేశానికి దూరంగా గుర్తుతెలియని వ్యక్తులతో గొడవకు దిగడంతో వారు కొట్టిన దెబ్బలకు ప్రాణాలు కోల్పోయాడు. మరునాడు అతని మృతదేహం రోడ్డుపక్కన కనిపించింది. కాగా, ఈ సంఘటనకు ముందు వరుసగా మూడు రోజులపాటు నౌత్యాల్ నన్ను కలుసుకునేందుకు యత్నించాడని ఆర్డర్లీ జవాను చెప్పాడు. కాగా, 8 సంవత్సరాల వయసున్న అతని నాలుగో కుమారుడు కూడా తన సోదరుల్లాగానే కండరాల క్షీణత వ్యాధితో మరణించాడని ఆ తర్వాత నాకు తెలిసింది.

యువ కానిస్టేబుల్ రావత్ తొలి యూనిట్ నియామకం కింద నా దళంలోని సత్వర ప్రతిస్పందన బృందం సభ్యుడుగా ఉండేవాడు. ఈ బృందం అప్రమత్తత అంచనా నిమిత్తం ఒకనాడు అర్ధరాత్రి దాటాక ఒంటిగంట ప్రాంతంలో నేను నమూనా కసరత్తు (మాక్ డ్రిల్) నిర్వహించాను. మా ప్రాంగణం పరిధిలోని ఓ మూల చిమ్మచీకట్లో బృందంలోని సభ్యులు బిలబిలమంటూ వాహనాల నుంచి దిగి, ఎగుడుదిగుడుగా ఉన్న నేలమీద పాక్కుంటూ దాడికి సిద్ధమయ్యే సమయంలో కానిస్టేబుల్ రావత్ తడబడి కింద పడటం నేను గమనించాను. అయితే, నిజమైన సైనికుడిలా ఆయుధం చేజారకుండా చూసుకోవడానికి అతడు అసహజ రీతిలో మోచేతిని ఆన్చి కిందపడ్డాడు. దీంతో 10 అడుగుల దూరంలో ఉన్నప్పటికీ అతడి ఎముక విరిగిన శబ్దం నాకు వినిపించింది. వెంటనే టార్చి వెలుగులో నేను అక్కడికి చేరుకునేసరికే అతని కళ్లలో భరించలేని బాధ కనిపించింది. నేను అతని ఆయుధాన్ని చేతిలోకి తీసుకుని విరిగిన చేతిపై శరీరం బరువునుంచి విరిగిన చేతిని నెమ్మదిగా తప్పించి లేచి నిలబడాల్సిందిగా ఆదేశించాను. అంత బాధలోనూ సూటిగా నా కళ్లలోకి చూస్తూ ఏమాత్రం ఎదురు చెప్పకుండా ఆ యువకుడు నా ఆదేశాన్ని అమలు చేశాడు.

నేను అతని విరిగిన చేతిని పరిశీలించి సరిచేస్తుండగా నిశ్శబ్దంగా నిలుచుని ఉన్నాడు. అనంతరం ఒక డాక్టర్, మరో సహాయకునితో అతన్ని అంబులెన్స్ ద్వారా సమీపంలోని తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ-అత్యవసర-శల్యచికిత్స ఆస్పత్రికి పంపాను. ఇదంతా జరుగుతున్నంత సేపు కానిస్టేబుల్ రావత్ చూపు నామీదనే కేంద్రీకృతమైంది. అతను తన నొప్పివల్లగానీ, అసౌకర్యం వల్లగానీ ఎలాంటి శబ్దం చేయలేదు. అలాగే ఆస్పత్రికి పంపాలన్న నా నిర్ణయంపైన లేదా తనకు కావాల్సిన చికిత్సపైన ఎలాంటి ప్రశ్నలూ వేయలేదు. కంటిమీద రెప్ప వేయకుండా 30 గంటలపాటు సాగిన విధుల నుంచి ఉదయం 9 గంటలకు నేను తిరిగి వచ్చాను. మళ్లీ సాయంత్రం 5:00 గంటలకు విధులు హాజరు కావాల్సిన నేపథ్యంలో మానసికంగా, శారీరకంగా అలసిపోయిన నాకు నిద్ర ముంచుకొచ్చింది.

కానీ, ముందు రోజు రాత్రి సంఘటనతో పాటు కానిస్టేబుల్ రావత్ ప్రవర్తన గుర్తు కొచ్చాయి. అలాగే నా మదిలో సుడులు తిరుగుతున్న కానిస్టేబుల్ నౌత్యాల జ్ఞాపకాలు నిద్రకు బదులుగా ఆసుపత్రికి నడిపించాయి. నేను అతనున్న గదిలో ప్రవేశించగానే కానిస్టేబుల్ రావత్ పసిపిల్లాడిలా వలవల ఏడ్చేశాడు. ప్రమాదం జరిగినపుడు, ఆ తర్వాత ఆస్పత్రికి పంపేదాకా అతడిలో కనిపించిన సంయమనం నన్ను చూసిన క్షణంలో మచ్చుకైనా కనిపించలేదు. ప్రస్తుతం అతడు గాయంనుంచి, దాని తాలూకు బాధనుంచి ఉపశమనం పొందినప్పటికీ, నేను స్వయంగా ఆస్పత్రికి రావడం చూసి అతని హృదయం ద్రవించి కన్నీళ్లు పెట్టుకున్నాడు. అటుపైన కన్నీరు తుడుచుకుంటూ- తనకు తగిలిన గాయంకన్నా తనపై నేను చూపుతున్న జాలి ఎక్కువగా బాధిస్తున్నదని అతను నాతో చెప్పాడు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కపటంలేని, నిర్మలమైన ఆ యువకుడి హృదయ స్పందన చూశాక నాకు ఆశ్చర్యానందాలతో నోటమాట రాలేదు.

ఇవాళ 20 ఏళ్ల తర్వాత జీవితాన్ని మార్చేసే ఈ రెండు అనుభవాల గురించి విశ్లేషిస్తాను... ఇప్పుడు నేనేదైనా కొత్త విషయం చెప్పానా? **ఎవరైనా పురుష అధికారితో పోలిస్తే నేను అంతకుమించి ఏదైనా విశిష్ట లక్షణం లేదా ప్రతిస్పందన కనబరిచానా? నా ప్రతిస్పందనల్లో స్త్రీత్వానికి సంబంధించిన ఏదైనా ప్రత్యేకత కనిపించిందా? నా స్వీయ అంచనాల పరంగా నిజాయితీగా చెప్పాలంటే అలాంటిదేమీ 'లేనేలేదు.'** ఇతరులకు అవసరమైన సమయంలో ఒక వ్యక్తి ప్రదర్శించే మానవ సహజమైన సాధారణ మర్యాదలనే నేను కూడా పాటించాను. లైంగికతతో సంబంధంలేని అధికార హోదాలో నైతిక విధి మేరకు నేను వ్యవహరించిన తీరుపై కానిస్టేబుల్ నౌత్యాల్ లేదా కానిస్టేబుల్ రావత్ సానుకూల రీతిలో స్పందించారు. ఇక **ప్రస్తుత జాతీయ గణాంకాల ప్రకారం వివిధ రాష్ట్రాల పోలీసు సంస్థల్లోగానీ, కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లోగానీ మహిళా ప్రాతినిధ్యం కేవలం 5.7 శాతమే.** ఇది ఆశావహంగానే కనిపిస్తున్నా మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం, వివిధ సర్వీసుల నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై భరోసావంటి వాటివెనుకగల రక్షణాత్మక వివక్షకు నిదర్శనమని చెప్పక తప్పదు.

అయితే, అనేకానేక వృత్తులలో మహిళా ప్రాతినిధ్యం శూన్యం... ఇందుకు కారణమెవరు? ఈ దేశ చట్టాలకు భిన్నంగా మహిళలను వెనక్కులాగే కుట్ర పన్నింది మన సామాజిక సంప్రదాయాలేనా? లేక దేశం తమకు కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకోవడంలో మహిళలు చొరవ చూపకపోవడమా? ఏదేమైనా **జనాభాలో సగం సంకెళ్లలో మగ్గుతుంటే ఒక దేశంగా ప్రగతి పథంలో పయనించడం, విజయం సాధించడం అసాధ్యమనే వాస్తవాన్ని ఇకనైనా మనం గుర్తించి తీరాలి.** దేశంలో తొలి మహిళా 'ఐపీఎస్' అధికారిణి శ్రీమతి కిరణ్ బేడీ 1972లోనే సంకెళ్లను ఛేదించుకు రావడం ఆసక్తికరమైన అంశం. ఇప్పుడు ప్రతి సంవత్సరం చాలామంది మహిళలు సులువుగా 'ఐపీఎస్'లో ప్రవేశిస్తున్నారు. అదేవిధంగా కొన్ని దశాబ్దాలుగా అనేకమంది మహిళలు కేంద్ర సాయుధ పోలీసు సంస్థల్లో చేరారు. అయినప్పటికీ పోలీసు ఉద్యోగం మహిళలకు ఓ సంప్రదాయేతర వృత్తిగానే పరిగణనలో ఉంది. **లైంగిక సమానత్వం సాధించాలంటే మనమంతా జాత్యహంకారాన్ని-స్త్రీ వాదాన్ని కూడా ఒకేరీతిలో ఖండించాలన్నది సత్యం. మనం కోరుతున్నది లైంగికతల మధ్య యుద్ధం కాదని, సమానత్వం-సమ న్యాయానికి భరోసా ఇచ్చేలా స్త్రీ-పురుషులంతా సంఘటితం కావాల్సిన ఆవశ్యకతను గుర్తించడమే నేటి తక్షణావసరం.** ■

# ఫిట్ ఇండియా పరుగు 2.0

- ఆజాదీ కా అమృత్ ఉత్సవ్‌లో భాగంగా ఫిట్ ఇండియా పరుగును నిర్వహిస్తున్నారు
- ఫిట్ ఇండియా పరుగును దేశవ్యాప్తంగా 744 జిల్లాలలో, ప్రతి జిల్లాలోని75 గ్రామాలలో, 30,000 విద్యా సంస్థలలో నిర్వహిస్తున్నారు.
- సుమారు 7.50 కోట్లకు పైగా పౌరులు, యువత ఈ పరుగులో పాల్గొంటున్నారు.




ప్రజలు నిత్య జీవితంలో క్రీడలు, పరుగు వంటి ఫిట్‌నెస్ కార్యకలాపాలలో పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనివల్ల అధికబరువు, సోమరితనం, మానసిక ఒత్తిడి, ఆందోళనలు, వ్యాధుల నుండి విముక్తి లభిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు" ఫిట్‌నెస్ డోసు అర్ధగంట ప్రతిరోజు" (ఫిట్‌నెస్‌కీ డోస్ ఆధాఘంటా రోజ్).

ఫిట్ ఇండియా ఫ్రీడం పరుగు 2.0 లో ప్రతిజ్ఞలు, జాతీయ గీతం ఆలాపన, ఫ్రీడమ్ పరుగు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువ కార్యకర్తలు పాల్గొనేలా ప్రోత్సహించడం, గ్రామాలలో ఫ్రీడం పరుగులను నిర్వహిస్తారు. ప్రజలు తాము పాల్గొన్న పరుగు కార్యక్రమాన్ని ఫిట్ ఇండియా పోర్టల్ https://fitindia.gov.in పైన మరియు తమ సోషల్ మీడియా వేదికపై #Run4India మరియు #AzadikaAmritMahotsav కింద అప్‌లోడ్ చేయవచ్చు.

ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిలలో పాల్గొని ప్రోత్సహించవలసినదిగా ప్రముఖ వ్యక్తులను, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రముఖులు, క్రీడాకారులు, డాక్టర్లు, రైతులు, సైనికులకు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా కోవిడ్ -19 నిబంధనలు పాటించి సాధారణంగా, వర్చువల్‌గా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ■



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




# మెరుగైన ప్రజా సేవకు సమర్థులైన అధికారులు

✍ అమితాబ్ ఖరే

**సివిల్ సర్వీస్ అధికారులు అట్టడుగు స్థాయిలో సేవల నిర్వహణతో పాటు అత్యంత క్లిష్టమైన, ప్రభావవంతమైన విధాన రూపకల్పనలోనూ ఎప్పుడూ ముందు వరసలో ఉంటారు. విభిన్నమైన, భారమైన, ప్రతిష్ఠాత్మకమైన బాధ్యతతో కూడిన సివిల్ అడ్మినిస్ట్రేటర్ల పనితీరు, సేవల నిర్వహణ సమర్థవంతమైన పరిపాలనకు, భారతదేశ వేగవంతమైన అభివృద్ధికి అత్యంత కీలకంగా మారింది. ఆ విధంగా వారి సామర్థ్య పెంపుదల వారికే గాకుండా ప్రభుత్వానికీ, దేశానికి కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగివుంది.**

దేశంలో ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించడంలో శాసన, న్యాయ, సైనిక విభాగాల కంటె పరిపాలనా విభాగమే ప్రధాన బాధ్యత వహిస్తుంది. ఇది ముఖ్యంగా నియమించబడిన లేదా ఎన్నుకోబడిన వారు గాక వృత్తిపరమైన యోగ్యత, ప్రతిభ ఆధారంగా తీసుకోబడిన వారితో కూడుకొని ఉంటుంది. వారి పదవీకాలం సాధారణంగా రాజకీయ నాయకత్వ మార్పులతో ముడిపడి ఉంటుంది. పౌర అధికారి అంటే ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ లేదా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రభుత్వ రంగంలో పనిచేసే వ్యక్తి. పౌర సేవకులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల కోసం పని చేస్తారు. ప్రభుత్వాల పనితీరు మరియు పౌరులకు సేవలను అందించడంలో ఈ నిర్వాహకులు కీలక పాత్ర పోషిస్తారు.

శాసన, న్యాయవ్యవస్థ, సైనిక వ్యవస్థ మినహా దేశ ప్రభుత్వ ప్రభుత్వ పరిపాలనకు పరిపాలనా సేవ బాధ్యత వహిస్తుంది. ఇది 'ప్రధానంగా నియమించబడిన లేదా ఎన్నుకోబడిన దానికంటే వృత్తిపరమైన యోగ్యతపై నియమించబడిన వృత్తి ప్రభుత్వోద్యోగులతో కూడి ఉంది, వారి సంస్థాగత పదవీకాలం సాధారణంగా రాజకీయ నాయకత్వ పరివర్తనల నుండి బయటపడుతుంది. ప్రభుత్వోద్యోగి అనేది ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ లేదా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రభుత్వ రంగంలో పనిచేసే వ్యక్తి. ఈ అధికారులు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కోసం పనిచేస్తారు. వీరు ప్రభుత్వాల పనితీరులోను, పౌరులకు సేవలను అందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తారు.




ప్రస్తుత పౌర సేవల వ్యవస్థను బ్రిటిష్ వారు తమ సామ్రాజ్య ప్రయోజనాలకనుగుణంగా రూపొందించారు. శాంతిభద్రతలను కాపాడటం, ఆదాయాన్ని సమకూర్చడం వంటి నియంత్రిత విధులను నిర్వహించడానికి ఇంపీరియల్ సివిల్ సర్వీస్ (ఐసిఎస్)గా దీనిని ఏర్పాటు చేశారు.

స్వాతంత్ర్యం తర్వాత సివిల్ సర్వీసును కొనసాగించడంపై రాజ్యాంగ పరిషత్‌లో తీవ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా ప్రాంతీయ ప్రభుత్వాల నుండి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది.

అయితే, దానికి అనుకూలంగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకత్వం మార్పు వ్యవధిలో, అధికార యంత్రాంగం కొనసాగింపు, తటస్థత- ప్రత్యేకించి అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణయాలు, కార్యక్రమాల రూపకల్పన కోసం కొనసాగింపు అత్యవసరమనే అనుకూల వాదన వచ్చింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సివిల్ సర్వీసును కొనసాగించాలని గట్టిగా వాదించారు, దీనిని 'భారతదేశ ఉక్కు చట్రం' అని పిలిచారు. అఖిల భారత పోటీ పరీక్ష ,కేంద్రం రాష్ట్రాల ద్వంద్వ నియంత్రణ తో కూడిన నియామకాలతో ఆల్ ఇండియా సర్వీసెస్ (ఎఐఎస్)ను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగ పరిషత్ ఆర్టికల్ 312 ని చేర్చింది. విస్తృత జాతీయ ప్రయోజనాలకు, రాజ్యాంగ ఆకాంక్షలకు అనుగుణంగా ఆల్ ఇండియా సర్వీసెస్ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, నిర్భయంగా పనిచేయాలని భారత రాజ్యాంగ నిర్మాతలు భావించారు.

సివిల్ సర్వీసు అధికారుల పాత్రలో కూడా గణనీయమైన మార్పులు కనిపించాయి. ఆ తరువాత రెవెన్యూ వసూళ్ళు, శాంతిభద్రతలను అమలు చేసే వలసవాద పాత్రకు ఈ సర్వీసు పరిమితం కాలేదు. సంక్షేమ ఆధారిత భారత ప్రభుత్వాలు వ్యవసాయం, పరిశ్రమలు, ఆర్థిక

రచయిత: రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్. ప్రస్తుతం అడ్వైజర్/ హెచ్ఆర్ రెయిల్ టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. ఈ-మెయిల్: amitabhakhare@gmail.com



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

వ్యవస్థ, విద్య, ఆరోగ్య సంరక్షణ ఇతర సామాజిక రంగాలలో అనేక పథకాలను రూపొందించడానికి ,అమలు చేయడానికి ఈ అధికారుల సామర్థ్యాలను ఉపయోగించాయి. మొత్తం దేశ సామాజిక- ఆర్థికాభివృద్ధికి రాజకీయ నాయకత్వంతో కలిసి సివిల్ సర్వీసెస్ వ్యవస్థ పనిచేసింది. జాతీయ స్వభావంతో, ఇది రాష్ట్రాల సమాఖ్యకు బలమైన కట్టుబడి ఉండే శక్తిగా కూడా ఉంది.

**సివిల్ సర్వీసెస్ ముఖ్యమైన పాత్ర**

సివిల్ సర్వీసెస్ ప్రాముఖ్యత పెరగడానికి కారణాలు:

- దేశవ్యాప్తంగా ఉనికి -బలమైన కట్టుబాటు, నిబద్ధత
- పాలన, యాజమాన్య పరమైన సామర్థ్యం
- సమర్థమైన విధాన రూపకల్పన- నియంత్రణ
- పాలనా సంస్థలతో సమర్థవంతమైన సమన్వయం,
- వివిధ స్థాయిల పరిపాలనలో నాయకత్వం,
- అట్టడుగు స్థాయి వద్ద సేవల అందజేత
- పరిపాలనకు 'కొనసాగింపు, మార్పు'ను అందించడం.

**అధికారులకు శిక్షణ**

అట్టడుగు స్థాయిలో సేవల నిర్వహణతో పాటు అత్యంత క్లిష్టమైన, ప్రభావవంతమైన విధాన రూపకల్పనలో సివిల్ సర్వీసు అధికారులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారు. విభిన్నమైన, భారమైన ప్రతిష్ఠాత్మకమైన బాధ్యతతో కూడిన సివిల్ అధికారుల పనితీరు, సేవల నిర్వహణ సమర్థవంతమైన పరిపాలనతో పాటు భారతదేశ వేగవంతమైన అభివృద్ధికి అత్యంత కీలకం. సామర్థ్యం పెంపుదల వారికి మాత్రమే గాకుండా ప్రభుత్వానికీ, దేశానికీ కూడా ఎంతో దోహదం చేస్తుంది.

1959లో ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బిఎస్ఎన్ఎఎ) ఉన్నత స్థాయి సివిల్ అధికారులకు ప్రధాన శిక్షణా సంస్థగా పని చేస్తోంది. సివిల్ సర్వీసుల్లో కొత్తగా నియమితులైనవారికి ప్రవేశ దశ శిక్షణ కూడా ఇక్కడ అందుబాటులో ఉంది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి అధికారులకు క్రమానుసార విరామాలతో మిడ్ కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (ఎంసిటిపిఎస్)తో పాటు, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారులకు ఇన్ సర్వీస్ కోర్సుల ద్వారా నిరంతర వృత్తిపరమైన శిక్షణను కూడా ఈ అకాడమీ ఇస్తుంది. అంతేకాకుండా, అకాడమీ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ నుండి ఐఎఎస్‌కు పదోన్నతి పొందిన అధికారులకు శిక్షణా కోర్సులను కూడా నిర్వహిస్తుంది.

**ప్రవేశ దశలో ప్రారంభ శిక్షణ**

రెండు సంవత్సరాల ప్రారంభ శిక్షణ నాలుగు నెలల ఫౌండేషన్ కోర్సుతో మొదలవుతుంది. ఆఫీసర్ ట్రైనీలు (ఒటి)గా పిలిచే కొత్తగా తీసుకున్న పౌర ఉద్యోగులకు దీనిని ఉద్దేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ ) సబ్ డివిజనల్ ఆఫీసర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మునిసిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ కలెక్టర్ లుగా -కొన్ని సందర్భాల్లో రాష్ట్ర డైరెక్టరేట్లు, ప్రభుత్వ రంగ సంస్థలు సచివాలయంలో-తొలి పదేళ్ళ సర్వీస్‌కు అవసరమైన డొమైన్ పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రవర్తనా వైఖరి వంటి వాటిని అందించడం దీని లక్ష్యం. దేశంలోని పరిపాలనా, నిర్వాహక, సామాజిక-ఆర్థిక రాజకీయ వాతావరణానికి అనువుగా ఆఫీసర్ ట్రైనీలకు పునశ్చరణ అందించి పౌర సేవలలో సవాళ్లు అవకాశాల గురించి వారికి అవగాహన కల్పించడం, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వోద్యోగికి తగిన విలువలు, నైతిక ప్రమాణాలు, ప్రవర్తనా నియమాలు వ్యక్తిగత నడవడి నిబంధనలు అలవరచడం ఈ ఫౌండేషన్ కోర్సు లక్ష్యాలు.

ఉమ్మడి ఫౌండేషన్ కోర్స్ తరువాత ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారులకు లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ కొనసాగుతుంది. ఇతర సర్వీసులకు చెందిన ఆఫీసర్ ట్రైనీలు వారి వారి రాష్ట్రాలలోని శిక్షణా సంస్థలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఫౌండేషన్ కోర్సు తరువాత ఫేజ్-1 శిక్షణ,, స్టేట్ అండ్ డిస్ట్రిక్ట్, శిక్షణ, ఫేజ్-2 శిక్షణ ఉంటాయి.

**ఫేజ్ -1** శిక్షణలో వింటర్ స్టడీ టూర్ (డబ్ల్యుఎస్‌టి) లేదా భారత్ దర్శన్‌తో పాటు అకడమిక్ మాడ్యూల్ యొక్క రెండు భాగాలు ఉంటాయి.

**డబ్ల్యు.ఎస్.టి** సుమారు ఆరు వారాల వ్యవధితో దేశవ్యాప్తంగా ప్రయాణాలు , వివిధ సంస్థలతో అనుబంధాల ద్వారా ఆఫీసర్ ట్రైనీలకు అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించడానికి రూపొందించబడింది.

దేశ భాషా, చారిత్రక, పర్యావరణ, సాంస్కృతిక వైవిధ్యం, వారసత్వాన్ని ఆఫీసర్ ట్రైనీలు తెలుసుకునేందుకు వీలు కల్పించడం,

దేశంలోని వివిధ ఏజెన్సీలు ,సంస్థల పనితీరుపై ఆఫీసర్ ట్రైనీలకు అవగాహన కల్పించడం.

ఆఫీసర్ ట్రైనీలు పాన్ ఇండియా దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవడానికి, భారతదేశ పాలన, అభివృద్ధిలో ఐఎఎస్‌ల పాత్రను అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

రక్షణ సేవలు (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్), శాంతిభద్రతలు, విద్రోహ కార్యకలాపాల సంబంధిత ఏజెన్సీలు, పబ్లిక్, ప్రైవేట్, కోఆపరేటివ్ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ఇంకా సరిహద్దులు, గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, ద్వీపాలు ఈశాన్య ప్రాంతాల సందర్శనలతో కీలక సాన్నిహిత్యం పెంపు కూడా డబ్ల్యుఎస్‌టిలో భాగం.

**అకడమిక్ మాడ్యూల్** మూడు నెలలుగా ఉంటుంది. ఇందులో ఆఫీసర్ ట్రైనీలకు విస్తృతమైన సబ్జెక్టులలో కఠినమైన శిక్షణను అందిస్తారు. అధికారి సాధారణంగా మొదటి దశాబ్ద సర్వీసులో విభిన్న అసైన్‌మెంట్‌లను సమర్థంగా నిర్వహించడానికి ఈ శిక్షణ తోడ్పడుతుంది. చట్టం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్ & రాజ్యాంగం, మేనేజ్‌మెంట్ అండ్ బిహేవియరల్ సైన్సెస్, బేసిక్ ఎకనామిక్స్ ఫర్ అడ్మినిస్ట్రేటర్స్, లాంగ్వేజెస్ అండ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి ) అంశాలు ఈ మాడ్యూల్‌లో ఉంటాయి.

**రాష్ట్ర మరియు జిల్లా శిక్షణ** సుమారు ఒక సంవత్సరం పాటు ఉంటుంది. ఇది OT లను క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులకు దగ్గర చేస్తుంది. ప్రొఫెషనల్ కోర్సు సమయంలో పొందిన విజ్ఞానం, నైపుణ్యాలను క్షేత్ర పరిస్థితులకు వర్తింపజేసే అవకాశాలను వారికి అందిస్తుంది. వారు గ్రామీణ/ గిరిజన జనాభా సామాజిక -ఆర్థిక పరిస్థితులను, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఏజెన్సీల ప్రయత్నాలను, కార్యాచరణలో పురోగతిని అధ్యయనం చేయగలుగుతారు. ఒక నిర్దిష్ట జిల్లాలోని పరిపాలనా విధానం గురించి దానిలో భాగం



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కావడం ద్వారా తెలుసుకుంటారు. రెవెన్యూ కోర్టులు, గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన పథకాలు, ఎంజిఎన్ఆర్ఇజిఎ, పంచాయితీ రాజ్ సంస్థలు, సహకార సంస్థలు, విద్య, ఆరోగ్య సంరక్షణ మొదలైన అట్టడుగు స్థాయి పాలనాంశాలు, విధుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకుంటారు.

**ఐఎఎస్ ప్రొఫెషనల్ కోర్స్ రెండవ దశ** ఒక నెల అకడమిక్ కాంపోనెంట్‌తో సహా దాదాపు ఒకటిన్నర నెలల వ్యవధి కలిగి ఉంటుంది, ఇందులో ఓటి లకు మొదటి దశలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలను, జిల్లా స్థాయి శిక్షణ ద్వారా పొందిన అనుభవాత్మక అభ్యాసాన్ని సమన్వయం చేసుకునే అవకాశాన్ని అందిస్తుంది. వివిధ వర్గాలకు చెందిన విషయ నిపుణులతో ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తారు. ఈ దశలో ఒక వారం పాటు సింగపూర్, దక్షిణ కొరియా, లేదా బ్రిటన్‌లో విదేశీ శిక్షణ మాడ్యూల్ కూడా భాగం. ఓటిలు అక్కడి పార్లమెంటును, సందర్శించి, అధ్యక్షుడు, ప్రధాన మంత్రులను, ఇతర ప్రముఖులను కలుస్తారు.

**సహాయ కార్యదర్శి హోదా**

ఈ శిక్షణ తర్వాత ఐఎఎస్ ప్రొబేషనర్లను మూడు నెలల కేంద్ర డిప్యుటేషన్‌పై వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు అనుసంధానం కోసం పంపుతారు.. వారిని సహాయ కార్యదర్శులుగా నియమించి డెస్క్ ఆఫీస్ పద్ధతిపై ముఖ్యమైన డెస్క్‌లను కేటాయించి సంబంధిత జాయింట్ సెక్రటరీలకు రిపోర్ట్ చేస్తారు. ఇది కెరీర్ ప్రారంభ దశలోవారికి భారత ప్రభుత్వ పనితీరును తెలియజేస్తుంది. జాతీయ దృక్పథం పెంపొందడానికి సహాయపడుతుంది. అలాగే వివిధ విధానాలు, కార్యక్రమాల లక్ష్యాలపై చైతన్యవంతం చేస్తుంది. ఐఎఎస్ శిక్షణానుభవం ఎంతో సుసంపన్నవంతమైనది.

భారత్ దర్శన్, జిల్లా స్థాయి శిక్షణ వంటి ప్రోగ్రామ్ మాడ్యూల్స్ ఐఎఎస్ ప్రొబేషనర్‌లకు క్షేత్రస్థాయి పరిస్థితుల అభ్యాస అవకాశాన్ని అందిస్తాయి. ఎల్‌బిఎస్ఎన్ఎఎలో నిర్వహించే అకడమిక్ సెషన్‌లు ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సైద్ధాంతిక నేపథ్యాన్ని సిద్ధం చేస్తాయి. పాఠ్య, పాఠ్యేతర కార్యకలాపాలపై సమగ్ర, విలక్షణ మైన దృష్టి మొత్తం వ్యక్తిత్వ అభివృద్ధితో అధికార విధులను ఎలా సమతుల్యం చేయాలో ఓటిలు నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.

**కెరీర్ మధ్య శిక్షణా కార్యక్రమాలు (మిడ్ కెరీర్ ట్రైనింగ్)**

ఐఎఎస్ అధికారుల ప్రస్తుత శిక్షణా విధానం వారి కెరీర్ మొత్తం ఉంటుంది. వారికి వరుసగా 7-9 సంవత్సరాల, 14-16 సంవత్సరాల 26-28 సంవత్సరాల మధ్య మూడు దశల కెరీర్ శిక్షణా కార్యక్రమాలు (ఎంసిటిపి) ఉంటాయి. ఇవి పదోన్నతులకు, కెరీర్ పురోగతి కోసం తప్పనిసరి శిక్షణా కార్యక్రమాలు. తదనుగుణంగా తదుపరి స్థాయి సామర్థ్యాలపై దృష్టి సారిస్తాయి.

అటువంటి సమగ్రమైన, కెరీర్ విస్తృత శిక్షణా విధానం బహుశా భారతదేశంలోనే ఉత్తమమైనది. అనేక విద్యా నేపథ్యాలతో, తీవ్రమైన, బహుశా కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా నియమించబడిన అత్యంత తెలివైన వారికి దీనిని ఉద్దేశించారు. వారిలో వ్యక్తిగతంగా సమిష్టిగా అత్యుత్తమమైన వారిని గుర్తించి వారిని అత్యంత సమర్థులైన ,సమర్థవంతమైన నిర్వాహకులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. చుట్టూ ఉన్న పరిస్థితులపై పరిజ్ఞానం, నిర్దిష్ట మైన కార్యాచరణ డొమైన్‌లు, అవసరమైన పరిపాలనా నైపుణ్యాలు, నమ్మకమైన, ప్రగతిశీల, చురుకైన స్థితిస్థాపక నాయకత్వ ఆలోచనా దృక్పథంతో అత్యుత్తమ పరిపాలనను అందించడానికి వారిని సిద్ధం చేస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి సంబంధించిన ప్రస్తుత వ్యవస్థ చాలా సమగ్రమైనది, వాస్తవికమైనది. కెరీర్ విస్తారితమైనది. అయినప్పటికీ వాస్తవం ఏమిటంటే, ఇది దశాబ్దాల క్రితం రూపొందించబడింది. వలస పరమైన అపనమ్మకాల నీడ మాటు మనస్తత్వాలను ప్రతిబింబిస్తూనే వుంది. ఈ మనస్తత్వాలు మార్పుకు భయపడతాయి. మరోవైపు, ప్రపంచం గుర్తించలేనంతగా మారిపోయింది. పౌర సేవల్లో సంస్కరణల అత్యవసరాన్ని ప్రపంచ పరిణామాల అనివార్యతలు నిర్దేశించే పరిస్థితి వచ్చింది. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్లతో దూరం తగ్గిపోతోంది. వాణిజ్యం రూపురేఖలు మారిపోయాయి. సంప్రదాయ పద్ధతులకు కాలం చెల్లిపోయింది. పాత పరిపాలనా విధానాలు మరుగున పడుతున్నాయి. ముందుచూపు గల అనేక ప్రభుత్వాలు పురోగతిపై దృష్టి సారించాయి, లోపల (సంస్కృతి, ప్రక్రియ మార్పు), వెలుపల (ప్రజా వస్తువులు మరియు సేవల రంగంలో ఫలితాలు, వినియోగదారుల సంతృప్తి) అలాగే, సమయం, సాంకేతికతలో వినూత్న మార్పులతో ప్రక్రియలను, నియమ నిబంధనలను నిరంతరం మారుస్తున్నాయి, నవీకరిస్తున్నాయి. అధికారుల దృక్పథం, పనితీరులో అటువంటి మార్పు ఒక పాలకుడు లేదా నాయకుడు, భాగస్వామి, సంబంధితుల దృక్పథాలు, మనస్తత్వాలలో పరివర్తన ద్వారా మాత్రమే వస్తుంది; సంస్థ నియంత్రణదారు నుంచి నూతన ఆవిష్కరణలకు వీలు కల్పించే వారి వరకు, అపనమ్మకం నుండి నమ్మకం వరకు, ప్రక్రియపై దృష్టి సారించడం నుండి ఫలితం వరకు, సందేహించడం, వెనుకాడడం నుంచి ఆసక్తి, క్రియాశీలత, మార్పును స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం వరకు మార్పు రావాలి. ఒకవేళ బాహ్య వాతావరణం మరింత కష్టతరం అవుతుంటే, పెరుగుతున్న ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటే, నిరాశతో ఆవేదన చెందడానికి బదులుగా, బలమైన విలువ వ్యవస్థ కంటే, నమ్మకం, ధైర్యం, సానుకూల దృక్పథం పౌర సేవకులలో లోతుగా పాతుకు పోవాలి. అప్పుడే ఒత్తిడిని తట్టుకోగలుగుతారు. ఇది మళ్ళీ ట్రైనీ ప్రభుత్వోద్యోగుల అస్పష్టమైన దృక్పథాలు, మనస్తత్వాలను మార్చడం, మెరుగుపరచడం అనే ప్రశ్నకు దారితీస్తుంది. అసలు ప్రభుత్వోద్యోగుల శిక్షణా విధానం ముందుగా స్వీయ పరివర్తనకు సిద్ధంగా, సమర్థంగా ఉందా.

ప్రపంచంలోని కొన్ని ప్రముఖ సంస్థలలో శిక్షణకు సంబంధించిన అదనపు పరిశోధన, సమాచారం, విజయవంతమైన, అనుభవ పూర్వక ఉదాహరణలు చూస్తే జ్ఞానం, నైపుణ్యం, దృక్పథం (కెఎస్ఎ) అనే మూడు అంశాలపై సమర్థవంతమైన శిక్షణ ప్రభావం చూపుతుందని విస్తృతంగా నిరూపితమైంది. విజ్ఞానం, నైపుణ్యం మరింత పటిష్టమై తేలికగా పరిష్కరించవచ్చు. ప్రస్తుత శిక్షణా విధానంలో కూడా కూడా వీటిని చాలా వరకు పరిష్కరిస్తున్నారు. ఇది తీవ్ర సవాళ్ళతో సులభ నిర్ణయాలతో తేల్చలేని కఠినమైన విభిన్న దృక్కోణాల అంశం. సివిల్ సర్వీస్ ట్రైనింగ్ రూపకర్తలు, నిర్వహకులు శిక్షణ తీసుకునే అధికారుల దృక్పథాలు మనస్తత్వాలను మార్చి 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా వారి సామర్థ్యాలను, శక్తియుక్తులను మళ్ళించే ప్రణాళికపై దృష్టి సారించవలసిన సమయం ఆసన్నమైంది. ఇందుకోసం నిజమైన విద్యావేత్తలు, డొమైన్ నిపుణులు, సాంకేతిక దిగ్గజాల యోగ్యతలను, విలువను, సామర్థ్యాన్ని గుర్తించడాన్ని తరచుగా నిరోధించే ఉన్నత ఆధిపత్యం ముసుగు భావనను అంగీకరించి అధిగమించాలి. ■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# మహిళలకు 'న్యాయ' సాధికారత

డాక్టర్ సుభాష్ శర్మ

**ఇరవయ్యవ శతాబ్దం మధ్యలో, ఫ్రెంచ్ సామాజిక తత్వవేత్త సిమోన్ డి బ్యూవోయిర్ (1908-1986) మాగ్నమ్ ఓపస్ 'సెకండ్ సెక్స్' (1949) రాసినప్పుడు, ఆమె సామాజిక-సాంస్కృతిక అంశాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా మహిళల ద్వితీయ స్థానాన్ని వివరించారు. 'ఒకరు పుట్టలేదు, కానీ ఒక మహిళ అవుతారు.'ఆ విధంగా, సామాజిక కట్టుబాట్లు, నియమాలు, సంస్థాగత ప్రవర్తన చట్టాలు, పరిమితులు మొదలైన వాటి కారణంగా, 'లింగం' (క్రోమోజోమ్ లు, జననేంద్రియాలు మొదలైన వాటి పరంగా స్త్రీ -పురుషుల మధ్య జీవ వ్యత్యాసం) ప్రాథమిక (కుటుంబ తోటి సమూహాలు, సమాజం), సెకండరీ (పాఠశాల, కళాశాల, క్లబ్, పబ్లిక్ లైబ్రరీ, కార్యాలయాలు, క్రీడలు మొదలైనవి) సామాజికీకరణ కారణంగా 'లింగం' కాలక్రమం లో (సామాజిక-సాంస్కృతిక నిర్మాణం) అవుతుంది.**

భారతదేశంలో మహాదేవి వర్మ తన వ్యాసాలలో 1930లలో ఈ సమస్యను లేవనెత్తారు, తరువాత ఆమె పుస్తకం 'శృంఖలా కి కదియాన్' (1942)లో ప్రచురించారు. ఒక వైపు స్త్రీని ఆరాధిస్తూ, మరోవైపు విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, క్రీడలు మొదలైన వాటిపై హక్కులు లేకుండా అన్ని విధాలుగా పురుషుడికి లోబడి ఇంటిలో ఖైదీగా ఉంచే

భారతీయ సంప్రదాయాలలో వైరుధ్యాలను ఆమె ఎత్తి చూపారు, భారతీయ సమాజంలో రెండు రకాల మహిళలను ఆమె ఆవిష్కరించారు. మొదటిది-తాము స్వతంత్ర వ్యక్తిత్వాలు ఉన్న మానవులు అని తెలియని వారు; రెండవది-పురుషులతో సమానమైన వారు, ప్రపంచాన్ని పురుషుల దృక్కోణం నుండి చూస్తారు.ఆ విధంగా, మహిళలు ఏదో విధంగా తమ వ్యక్తిత్వాలు, సామాజిక ఉనికిని తగ్గించారు. **మహాత్మా గాంధీ మహిళలను స్వాతంత్ర్య పోరాట ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చారు, వారిని దోపిడీకి గురి చేసే ఆచారాలకు పురుషులను బాధ్యులను చేశారు.**

**ఇటీవలి న్యాయ ఆదేశాలు**

1. ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గీస్ మీర్జా కేసు లో సుప్రీంకోర్టు, ఎయిర్ ఇండియా మహిళా ఉద్యోగుల (ఎయిర్ హోస్టెస్‌లు) పై మూడు వివక్షాపూరిత ఆంక్షలు, వైకల్యాలను విధించినట్లు గుర్తించింది: (i) వారు సర్వీసులోకి ప్రవేశించిన తేదీ నుండి నాలుగు సంవత్సరాలలోపు వివాహం చేసుకోవడానికి అనుమతి లేదు; (ii) మొదటి గర్భధారణ నాడు వారి సేవలు రద్దు అవుతాయి.(iii హెూస్టెస్‌ల పదవీ విరమణ వయస్సు కేవలం 35 సంవత్సరాలు మాత్రమే. అయితే 55/58 సంవత్సరాల వద్ద ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగాకుండా వారి మేనేజింగ్ డైరెక్టర్ విచక్షణ మేరకు 45 సంవత్సరాలకు పొడిగించవచ్చు. రెండు పార్టీల ఇబ్బందుల దృష్ట్యా సుప్రీంకోర్టు మొదటి షరతును (i) సమర్థించింది, కానీ ఇతర వాటిని సహేతుకంగా లేవని, నిరంకుశంగా ఉ న్నాయంటూ కొట్టివేసింది.
2. ఐఎఫ్ఎస్ సర్వీసెస్ నిబంధనలలో, మహిళా అధికారుల వివాహానికి ముందు ప్రభుత్వ అనుమతి అవసరం. అలాగే, వివాహిత మహిళలు ఐఎఫ్ఎస్ లో చేరడానికి అనుమతి లేదు. అందువల్ల, సుప్రీంకోర్టు దానిని నిర్ద్వందంగా కొట్టి వేసింది.
3. జోసెఫ్ షైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్ట్. (దీపక్ మిశ్రా, ఎఎం ఖాన్విల్కర్ ఆర్ ఎఫ్ నారిమన్, డివై చంద్రచూడ్, ఇందు మల్హోత్రా), 2018 లో 'మహిళల హక్కుల ఆవశ్యకత ప్రధాన భవనానికి అనుబంధంలో స్థలం కంటే, వ్యక్తిగత గౌరవ లివింగ్ రూమ్ లో నిజమైన అవసరమైన స్థలాన్ని పొందుతుందని పేర్కొంది. స్త్రీ పట్ల అమర్యాదగా, అసమత్వం, అసమానత లేదా వివక్షతో వ్యవహరించే ఏ వ్యవస్థ అయినా రాజ్యాంగ వ్యతిరేకమే. భర్త యజమాని కాదని చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది' అని స్పష్టం చేసింది. వ్యక్తులకు వ్యక్తిగత ఎంపికలు ఉన్నందున నేరాలను నేరపూరితం చేయడంలో కనీస వైఖరిని తీసుకోవాలని కోర్టు ప్రభుత్వాన్ని

రచయిత: 1984 బ్యాచ్ మాజీ ఐఎఎస్ అధికారి. ఇంగ్లీష్, హిందీ భాషా రచయిత. Email: sush84br@yahoo.com



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఆదేశించింది: 'గౌరవంగా జీవించే హక్కులో ప్రభుత్వం నుంచి బహిరంగ అభిశంసన ,శిక్షకు గురికాకుండా ఉండే హక్కు కూడా ఉంది'. అందువల్ల ఐపిసి సెక్షన్ 497 (వ్యభిచారానికి శిక్ష) రాజ్యాంగ విరుద్ధమని, మహిళల పాత్రపై లింగ మూస పద్ధతుల ఆధారిత ఆర్టికల్స్14,15, 21 సెక్షన్ 497 లను ఉల్లంఘిస్తోందంటూ కొట్టివేయబడింది

4. షయారా బానో వి యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, సమానత్వం కోసం ముస్లిం మహిళల తపన వర్సెస్ జమియత్ ఉలేమా-ఎ హింద్, అఫ్రీన్ రెహ్మాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, గుల్షన్ పర్వీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, ఇష్రత్ జహాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, ఇంకా అతియా సబ్రీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, సుప్రీంకోర్టు (జె.ఎస్.ఖేహర్ నేతృత్వం) మెజారిటీ అభిప్రాయంతో, తలాక్-ఎ-బిద్దత్ '(ట్రిపుల్ తలాక్) రాజ్యాంగ విరుద్ధం, ఏకపక్షం (ప్రాథమిక సమానత్వ హక్కును ఉల్లంఘించడం), ముస్లిం భర్తలు దానిని ప్రకటించకుండా, ఈ అంశంపై ఆరు నెలల్లోగా చట్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. అనేక ముస్లిం దేశాలు ఇప్పటికే ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసినప్పటికీ, శతాబ్దాలుగా దీనితో బాధపడుతున్న భారతదేశంలోని ముస్లిం మహిళలకు అనుకూలంగా ఇది ఒక మైలురాయి తీర్పు.

**ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-20) మహిళల సాధికారత కోసం ఈ క్రింది అంశాలను ప్రస్తావించింది.**

1. భౌతిక ఆస్తులు-మొబైల్ ఫోన్లు, బ్యాంకు ఖాతాలు, భూమి మరియు గృహ వసతిపై యాజమాన్యాధికారం.
2. రుతు పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ నాప్కిన్స్ మొదలైనవి) లభ్యత
3. ఇంటి నిర్ణయాల్లో పాల్గొనడం (తన కొరకు ఆరోగ్య సంరక్షణ, ఇంటి కొనుగోళ్లు, కుటుంబం/బంధువుల వద్దకు సందర్శనలు);
4. ఉద్యోగ హోదా;
5. లింగ పరమైన హింస;
6. 18 ఏళ్ల వయసు లోపు వివాహం;
7. పదేళ్ళకు మించి చదువు

కానీ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు గృహ, లేదా చెల్లింపు లేని పని నిర్ణయాలపై గడిపిన సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటాయి; (2) ప్రత్యుత్పత్తి ఆరోగ్యంపై నిర్ణయం; మరియు (iii) స్త్రీ జననేంద్రియ విచ్ఛేదన సందర్భం. ఈ విషయాలలో, భారతీయ మహిళల పురోగతి ఎన్ ఎఫ్ హెచ్ (2019-2020) ప్రకారం దిగువ పేర్కొన్నవిధంగా ఉంది:

1. పదేళ్లకు పైగా పాఠశాల విద్య ఉన్న మహిళల శాతం 2015-2020 లో 5.5 శాతం పాయింట్లు పెరిగింది, దీనికి సంబంధించి లింగ అంతరం 2015-2020లో 11.5% నుండి 8% కు తగ్గింది.
2. 2020 లో పుట్టినప్పుడు లింగ నిష్పత్తి 942 కు పెరిగింది, ఎస్ డిజి 2030 నాటికి ప్రతి 1000 మంది పురుషులకు 954 మంది మహిళలు అయితే లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా పట్టణ ప్రాంతాల్లో (గ్రామీణ ప్రాంతాల్లో 947 కు వ్యతిరేకంగా) 928 మంది మాత్రమే ఉన్నారు.
3. పరిశుభ్రమైన పద్ధతులను ఉపయోగించే మహిళల శాతం 60% నుండి 78% (2015-2020) కు పెరిగింది.
4. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన వల్ల మహిళల బ్యాంకు ఖాతాలు 28 శాతం పాయింట్లు (2015-2020) పెరిగాయి.
5. మహిళల మొబైల్ ఫోన్ యాజమాన్యం 10 శాతం పాయింట్లు (2015-2020) పెరిగింది.
6. ఉద్యోగం చేస్తున్న వివాహిత మహిళల శాతం మరియు వేతనం పొందడం 2015-2020 మధ్యకాలంలో 2% పాయింట్లు పెరిగి 28%కి చేరుకుంది.
7. ఇంటికి సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యం పాల్గొనడం 85%కి పెరిగింది.
8. 22 రాష్ట్రాలకు గాను 11 రాష్ట్రాల్లో భూమి లేదా ఇంటిపై మహిళల యాజమాన్యం 2020 లో తగ్గింది.
9. 18 సంవత్సరాల కు ముందు వివాహం చేసుకునే మహిళల శాతం (2015, 2020లో కూడా)దాదాపు 30% ఉంది.
10. గృహ హింస లో స్తబ్దత- ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు తమ భర్తల నుండి శారీరక లేదా లైంగిక హింసను అనుభవిస్తున్నారు, కానీ కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో ఇది 60%కి పెరిగింది.
11. కుటుంబ నియంత్రణ పద్ధతుల వినియోగంలో పెరుగుదల ఉంది, కానీ దాని భారం ఇప్పటికీ ఎక్కువగా మహిళలు-మహిళా స్టెరిలైజేషన్ పై ఉంది, ఇది మొత్తం గర్భనిరోధక వినియోగంలో 60% ఉంది. హిమాచల్ ప్రదేశ్ లో అత్యధిక గర్భనిరోధక ప్రాబల్య రేటు ఉంది; మేఘాలయ, మిజోరం మినహా చాలా రాష్ట్రాల్లో తీరని అవసరాలు10% కంటే తగ్గాయి.
12. విధానం, సామాజిక-సాంస్కృతిక,



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

రాజకీయ అంశాల సంక్లిష్ట పరస్పర సంబంధం కారణంగా క్షీణిస్తున్న ధోరణులు.

13. మహిళా సంబంధిత పథకాలపై ఖర్చు చేసిన కేంద్ర బడ్జెట్ వాటా 2009 నుండి సుమారు 5.5% వద్ద నిలిచిపోయింది, పైగా 100% మహిళల కేంద్రీకృత పథకాలపై పెడుతున్న ఖర్చు 30% కంటే తక్కువ.
14. మహిళా సాధికారతపై మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బడ్జెట్ వ్యయం 2018-2019లో రూ.640 కోట్ల నుంచి 2019-2020 లో రూ.310 కోట్లకు తగ్గింది.
15. చిన్న వయసు (బాల్య) వివాహాల రేటు 2018 లో 23.8% ఉండగా, కోర్టులలో 84% కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. త్రిపురలో బాల్య వివాహాలు 2015-2020లో 33% నుండి 40%కు, మణిపూర్‌లో 13.7% నుండి 16.3%కి, అస్సాంలో 30.8% నుండి 31.8% కు పెరిగాయి.
16. పదకొండు రాష్ట్రాల్లో పిల్లల ఎదుగుదల మందగించడం పెరిగిందిబీ 14 రాష్ట్రాల్లో వృధా చేయడం పెరిగింది; త్రిపుర, మేఘాలయ, మణిపూర్, అండమాన్ - నికోబార్ దీవుల్లో నవ జాత శిశు మరణాలు, ఐఎంఆర్, ఐదేళ్ళ లోపు పిల్లల మరణాల రేటు పెరిగింది; సర్వే చేయబడ్డ 22 రాష్ట్రాలు/యుటీల్లో బీహార్ లో అత్యధికంగా ఎన్ ఎమ్ ఆర్ (34), ఐఎంఆర్ (47), మరియు 5 ఎమ్ ఆర్ (56) కంటే తక్కువ ప్రాబల్యం ఉంది. సామాజిక రంగానికి మరింత మెరుగైన ప్రాధాన్యం వల్ల కేరళఅనేక అభివృద్ధి చెందిన దేశాలకు దీటైన అతి తక్కువ రేట్లు కలిగి ఉంది. 2030 నాటికి నవజాత శిశువులు, పిల్లల నిరోధించదగిన మరణాలను 1000 సజీవ జననాలకు ఎన్ఎంఆర్‌ను 12కు తగ్గించాలని, ప్రతి 1000 సజీవ జననాలకు 5 సంవత్సరాల లోపు మరణాలను 25 కు తగ్గించాలని ఎస్‌డిజి 3 పిలుపునిచ్చింది. భారతదేశంలో ఐఎంఆర్ 32 (గ్రామీణ ప్రాంతాల్లో 36 ,పట్టణ ప్రాంతాల్లో 23), అభివృద్ధి చెందిన దేశాలలో కంటే చాలా ఎక్కువ.
17. ఐదు రాష్ట్రాలు- సిక్కిం, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, అస్సాం ,కర్ణాటక- లో భార్యలపై హింస పెరిగింది- చివరిది 2015-2020 సమయంలో గరిష్టంగా 20.6% నుండి 44.4%కి పెరిగింది.
18. మొత్తం ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) చాలా రాష్ట్రాలలో క్షీణించింది-సర్వే చేసిన 22 రాష్ట్రాలు/యుటిలకు గాను 19లో సాధించిన 'రీప్లేస్మెంట్ లెవల్' (2.1); మణిపూర్ (2.2), మేఘాలయ (2.9), బీహార్ (3.2), మరియు యుపి (2.9) వంటి రాష్ట్రాలలో మాత్రమే భర్తీ స్థాయి కంటే ఎక్కువ టి ఎఫ్ ఆర్ ఉంది. ఇప్పటికీ భారతదేశంలో సగటు టి ఎఫ్ ఆర్ ప్రతి మహిళకు 2.2 .గా ఉంది
19. మేఘాలయ, నాగాలాండ్ ,అస్సాం మినహా అన్ని రాష్ట్రాల్లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 2/3 వంతుల కంటే ఎక్కువ మందికి పూర్తిగా టీకాలు ఇచ్చారు.
20. 80% గర్భిణీ స్త్రీలు 19 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోనూ, 90% మంది 14 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో సంస్థాగతంగా ప్రసవించారు. దురదృష్టవశాత్తు, ప్రైవేట్ ఆసుపత్రులలో 2/3 వంతు ప్రసవాలు సి-సెక్షన్ (సిజేరియన్) కాగా, ఇవి ప్రభుత్వ ఆస్పత్రులలో కేవలం 30% మాత్రమే. వైద్య నియమావళి ప్రకారం, ఇది 15%మాత్రమే. కొంతమంది మహిళలు తక్కువ నొప్పి కారణంగా ఇష్టపడుతున్నప్పటికీ సగటున సి-సెక్షన్ ప్రైవేట్ ఆసుపత్రులలో వ్యాపారీకరణకు అద్దం పడుతుంది.

కొన్నిసార్లు ఆర్థికాభివృద్ధి లింగ సమానత్వానికి దారితీస్తుంది, అయితే ఇతర సమయాల్లో, సాధికారత (ముఖ్యంగా నిర్ణయం తీసుకోవడంలో) కూడా లింగ సమానత్వానికి దారితీస్తుంది, అందువల్ల రెండూ అవసరం. అయితే, నోబెల్ బహుమతి గ్రహీత ఎస్తేర్ డుఫ్లో సరిగ్గా పేర్కొన్నట్లుగా, సమానత్వానికి నిరంతర విధాన నిబద్ధత ఉండాలి, అందువల్ల, బహుముఖ ప్రయత్నాలు అవసరం. సామర్థ్య విస్తరణ ద్వారా సంపూర్ణ సాధికారత యొక్క వివిధ కోణాలను పట్టికలో చూడవచ్చు.

మహిళల సమకాలీన స్థితిని తెలుసుకోవడం ద్వారా ఏ దేశ పురోగతి నైనా, ప్రజాస్వామ్యం నాణ్యతనైనా అంచనా వేయవచ్చు, ఎందుకంటే పునఃపంపిణీ న్యాయం, భాగస్వామ్య పాలన లింగ న్యాయాన్ని గణనీయంగా నిర్ధారించాలి. వ్యవస్థీకృత రంగంలోని 18 లక్షల మంది మహిళా కార్మికులకు ప్రయోజనం చేకూర్చడానికి భారత ప్రభుత్వం ప్రసూతి కాలాన్ని 26 వారాలకు సరిగ్గా పెంచింది- ఇది ప్రాథమికంగా కనీసం ఆరు నెలల పాటు తల్లిపాలు ఇచ్చేలా చూస్తుంది, అదేవిధంగా ఈ కాలానికి వేతనం, పోషకాహారాన్ని నిర్ధారిస్తుంది.

ప్రజాస్వామ్యం అనేది సంపూర్ణ జీవన విధానం, లింగ బేధం లేకుండా అన్ని విధాలుగా వైవిధ్యాన్ని, బహుళత్వాన్ని ధృవీకరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 'నేను కూడా' ('మీ టూ') ఉద్యమం మహిళలపై లైంగిక నేరాలను ఆవిష్కరిస్తుంది.. స్త్రీవాదుల అనంతర వారు సరిగ్గా చెప్పినట్లుగా, మహిళల కోసం, 'వ్యక్తిగతం రాజకీయమైనది', అందువల్ల, నిజమైన అభివృద్ధితో పాటు ప్రజా, వ్యక్తిగత రంగాలలో మహిళలను శక్తివంతులను చేద్దాం. ■



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# బాలికల సంరక్షణ

దీప్‌శిఖ సింగ్

**బాలల రక్షణ మానవ హక్కుల సమస్య మాత్రమేగాక చట్టపరిధిలో కి కూడా వస్తుంది. 'బాలల హక్కులపై ఐక్యరాజ్య సమితి సదస్సు (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్ - యూఎన్సీఆర్సీ) 54 ఆర్టికల్స్ (అంశాల)తో 1989లో అంతర్జాతీయ ఒప్పందాన్ని ఆమోదించింది. ప్రతిబిడ్డకు పౌర, రాజకీయ, ఆర్థిక,సామాజిక సాంస్కృతిక హక్కులను చట్టబద్ధంగా నిర్దేశించడానికి 196 దేశాల ప్రభుత్వాలు కట్టుబడివుండేవిధంగా సూచనలుచేసింది. కిడ్నాప్, హింస, హానికరమైన పరిస్థితులలో పని చేయించడం, లైంగిక వేధింపులు, దోపిడీ, అక్రమ రవాణాల నుండి పిల్లలందరినీ రక్షించాలని యూఎన్సీఆర్సీ ప్రకటించింది. భారతదేశం 1992 డిసెంబర్ 11న యూఎన్సీఆర్సీని ఆమోదించింది. ఇది భారత ప్రభుత్వం బాలల హక్కులను కాపాడటానికి ప్రగతిశీల చట్టాన్ని రూపొందించడంలో మైలురాయిగా నిలిచింది.**

యూఎన్సీఆర్సీ రూపొందించిన ముసాయిదా ఆధారంగా భారతదేశంలో పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వరకు బాలల హక్కుల విభిన్న కోణాలను స్పృశిస్తూ న్యాయమైన విధానాలతో సమగ్ర చట్టం చేసింది. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం (2012) పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక వేధింపులు లైంగిక నేరాల కోసం అశ్లీల వస్తుసామాగ్రిగా ఉపయోగపడడం నుండి పిల్లలను రక్షించే క్రమంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ చట్టం ప్రకారం, నేరాల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశారు. ఇదే కోవలో మరో ముఖ్యమైనది జువెనైల్ జస్టిస్ (బాలల న్యాయ పరిరక్షణ, బాలల సంరక్షణ) చట్టం 2000. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన పిల్లల సంరక్షణతోపాటు, వారి హక్కుల పరిరక్షణకు కూడా ఈ చట్టం తోడ్పడుతుంది . ఈ చట్టాన్ని 2015లో సవరించగా 2016 జనవరి15న అమలులోకి వచ్చింది. పిల్లలకు వ్యతిరేకంగా జరిగే కొత్తనేరాలు, శిక్ష, పునరావాసం, సామాజిక సఖ్య త, పిల్లల సంరక్షణ సంస్థల నియంత్రణ, దత్తత ప్రక్రియలు, ప్రభుత్వ జవాబుదారీతనం వంటి పలు అంశాలపై కీలక నిబంధనలు ఇందులో ఉన్నాయి. ప్రభుత్వ, పౌర సమాజ భాగస్వామ్యంద్వారా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు రక్షణ వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం 2009లో కీలకమైన బాలల సమగ్ర సంరక్షణ పథకాన్ని (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ - ఐసీపీఎస్) ప్రారంభించింది. ఐసీపీఎస్ మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, బాలల సామర్థ్యాల పెంపుదలకు అవసరమైన సేవలను సంస్థాగతీకరించడం, నిర్మాణాలను బలోపేతం చేయడం ద్వారా బాలల హక్కుల ఉల్లంఘనలను నివారించడానికి కృషి చేస్తుంది. అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో తప్పిపోయిన పిల్లలు, సున్నిత మనస్కులైన బాలలను గుర్తించేందుకు జాతీయ ట్రాకింగ్ వ్యవస్థ, రాష్ట్ర బాలల రక్షణ సంఘాలు, జిల్లా బాలల రక్షణ యూనిట్లు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, ప్రత్యేక కోర్టులు, బాలల సంరక్షణ సంస్థలు (చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ - సీసీఐలు) ఏర్పాటయ్యాయి.

బాలలకు సంబంధించిన విధానాలు, ఇతర ముఖ్యమైన చట్టాలు బాల కార్మికులు (నిషేధం, నియంత్రణ) చట్టం 1986 (సవరణ చట్టం 2016); బాల్య వివాహ నిషేధ చట్టం 2006బీ జువెనైల్ జస్టిస్ సిస్టమ్ 2019; ప్రీ-కన్సెప్షన్, ప్రీ-నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ 1994. **పుట్టుకతోనే క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని పరిష్కరించడానికి, విద్య ద్వారా బాలికలకు సాధికారత కల్పించడానికి 22 జనవరి 2015న, బేటీ బచావో బేటీ పఢావో పథకం ప్రారంభమైంది వీధిబాలల సంరక్షణ జాతీయ కమిషన్ (నేషనల్ కమిషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఇన్ స్ట్రీట్ సిచ్యువేషన్స్) 2020లో, పిల్లల రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం ప్రామాణికమైన విధానాలను అమలు చేయడం ప్రారంభించారు.**

## బాలికలపై నేరాలు

చట్టపరిధిలో ఎన్నివాగ్దానాలు చేసినప్పటికీ పిల్లలపై హింస ప్రబలుతోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో 2019 సంవత్సరంలో మొత్తం

రచయిత : మొబైల్ క్రెషేస్ సంస్థ నిర్వహాకురాలు. ఈ - మెయిల్: Deepshikha.s@mobilecreches.org



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

నేరాల్లో భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ -ఐపీసీ) ప్రత్యేక స్థానిక చట్టాలు (స్పెషల్ లోకల్ లాస్ - ఎస్ఎల్ఎల్) దాదాపు 33.2 శాతం పిల్లలపై వ్యతిరేకంగా జరిగినట్టు నివేదించింది. అన్ని నేరాల శీర్షికలలో, పోక్సో (POCSO)చట్టం కింద నేరాల రేటు అత్యధికంగా ఉంది, 95% కంటే ఎక్కువమంది బాధితులు (లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, అశ్లీలత) బాలికలే. కిడ్నాప్, అపహరణలకు గురైన మొత్తం బాలబాధితులలో 78 శాతం మంది బాలికలే అని గణాంకాలు వెల్లడిస్తున్నాయి 2019 లో, వివాహం చేసుకునేలా బలవంతం చేయడానికి మైనర్ బాలికలను కిడ్నాప్ చేసి, అపహరించిన సంఘటనలలో దాదాపు 15,649 కేసులు నమోదయ్యాయి. మైనర్ బాలికల సేకరణకు సంబంధించి 3117 కేసులు, 4,977 పిల్లల అత్యాచార కేసులు నమోదు కాగా, 1,113 మంది పిల్లలు మానవ అక్రమ రవాణా బాధితులని నివేదించారు. తక్కువ కేసుల నమోదు కారణంగా అధికారిక గణాంకాలకంటే పిల్లలపై నేరాల పరిమాణం, తీవ్రత చాలా ఎక్కువగా ఉందన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర/కేంద్రపాలిత రాష్ట్రాలనుంచి వెలువడుతున్న గణాంకాలే మైనర్ బాలికలపై లైంగిక హింస పెరిగిపోతున్నదన టానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తున్నాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ - ఎస్డీజీ) సూచికలో అగ్రగామిగా ఉన్న కేరళలో, సాంఘిక సంక్షేమ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం 2021 జనవరి 1 నుండి మే 31 వరకు 627 మంది బాలికలపై అత్యాచారాలు జరిగినట్టు కేసులు నమోదయ్యాయి. చాలా మంది మైనర్ బాలికలపై చిన్నతనంలోనే ఘోరమైన నేరాలు జరగుతున్నాయనేది చాలా కలవరపెట్టే వాస్తవం. పరిపాలనాపరమైన సంకల్పం లేకపోవడం, రాజకీయ ప్రయోజనాలు, సరైన నివారణ చర్యలు, మానవ వనరుల పేలవమైన సామర్థ్యాలు, ప్రజా అవగాహన, జవాబుదారీతనం.లేకపోవడం, చట్టాల అమలుకు నోచుకోకపోవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తాయి.

**దౌర్బల్యాల విభజన**

**అమ్మాయిల జీవితానుభవాలు చాలా భిన్నంగా ఉంటాయి. జీవిత దశ,వయస్సు, కులం, జాతి, మైనారిటీ స్థితి, సామర్థ్యం, ఆరోగ్యం, ఆర్థికస్థితి వంటి అనేక అంశాల కలయికవల్ల బాలికల సామాజిక అనుభవాలు సజాతీయంగా విభిన్నంగా, సంక్లిష్టంగా ఉంటాయి. ఈ కారణాలు బాలికలపై హింస చుట్టూ సమస్యలను పెంచుతాయి.**

**పేదరికం బాలికలకు బహుముఖమైన ప్రత్యక్ష హాని కలిగిస్తుంది. పోషకాహార లోపం, ఆరోగ్య సంరక్షణ ఫలితంగా వివక్షత వైఖరులు, ఇంటి పని, గృహసంరక్షణ భారం; హింసకు గురికావడం వంటి మూడు ప్రధాన రూపాల్లో బాలికల భద్రతకు విఘాతం కలిగిస్తుంది.** ఈ పరిస్థితిలో లింగశక్తి సంబంధాలు మహిళలపై గృహ హింసను, లైంగిక దాడులను ఆమోదిస్తాయి. ఇది తరచుగా దీర్ఘకాలిక తీవ్రమైన రూపాన్ని సంతరించుకుని అవసరమైన సంరక్షణను కూడా అడ్డుకుంటుంది. అమ్మాయిలకంటే అబ్బాయిలకే పోషకాహారంతో సహా శారీరకమైన, మేధోపరమైన, సామాజిక శ్రేయస్సును కల్పించడానికి ఇష్టపడటం అంటే పుత్ర ప్రాధాన్యత విస్తృతంగా కనిపిస్తుంది. ఇలా పుత్ర ప్రాధాన్యత కలిగిన కుటుంబాలలోని బాలికలు సాపేక్షంగా నిర్లక్ష్యానికి గురవుతారని, ఇంటిపని కోసం బాలికలు గంటల కొద్దీ శ్రమిస్తారని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి (లిన్, & అడ్సెర్, 2013). జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ (నేషనల్ కమిషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ ఛైల్డ్ రైట్స్) అధ్యయనం 2018 ప్రకారం, 15-18 సంవత్సరాల వయస్సు గల బాలికలలో దాదాపు 40 శాతం మంది చదువుకు దూరం కాగా 65 శాతం మంది బాలికలు ఇంటి పనిలో నిమగ్నమయ్యారు. పేదరికంలో మగ్గుతున్న బాలికలలో ఎక్కువ మంది బాల్యవివాహాలకు, అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

వీధినపడే పరిస్థితులలో ఉన్న బాలికలు, అనాథలు, అందరూ వదలివేసినవారు, బాల కార్మికులు దోపిడీకి, లైంగిక వేధింపులకు అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉంది. వాణిజ్యపరమైన సెక్స్ వర్కర్లు, ఖైదీలు, ఆశ్రయ గృహాలలో ఉన్న బాలికలు భయానకమైన వాతావరణంలో హింసను ఎదుర్కొంటున్న మరొక సమూహంగా పేర్కొనవచ్చు. వికలాంగ బాలికలు, ప్రత్యేకించి వారు దృష్టి లోపం లేదా ఆందోళనకరమైన మానసిక పరిస్థితులు కలిగి ఉన్న బాలికల లైంగిక వేధింపులను ఎదుర్కొనే అవకాశం ఉంది. బాలికలు అనుభవించే వివిధ రకాల హింసల స్వభావం వారి జీవిత దశపై ఆధారపడి ఉంటుంది. మానవ అభివృద్ధిలో శిశుప్రాయం అత్యంత సున్నితమైన కాలం కాగా బాల్య దశలోనే మానవులు చాలా హాని ఎదుర్కోవలసి ఉంటుంది అందువల్ల ఈ దశలో వారికి తగిన జాగ్రత్తలు, రక్షణ అవసరమవుతుంది. **ప్రారంభదశలో ప్రమాదకరమైన వాతావరణానికి గురైతే పిల్లల శారీరక మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు పడతాయి. వలసవచ్చిన లేదా తాత్కాలిక కార్మికులకు చెందిన బాలికలు తీవ్ర నిర్లక్ష్యానికి, దుర్వినియోగానికి గురికావడం వల్ల వారికి జరిగే హాని ద్విగుణీకృతమైనది. స్థానిక సమాజంతో వలసదారుల కలయిక నామమాత్రమే కావడంవల్ల నాణ్యమైన శిశు సంరక్షణ, తగిన ప్రజారోగ్య సేవలు లేకపోవడం వంటివి ఆ పిల్లలపైన, వారి సంరక్షకులపైనా పలురకాలైన ఒత్తిడులను సృష్టిస్తాయి.**

Downloaded at : www.ourstudycircle.in



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

**కోవిడ్-19 పరిస్థితుల్లో బాలికలు**

ప్రపంచవ్యాప్తంగా పిల్లలు కోవిడ్ -19 వినాశకరమైన ప్రభావాలను చవిచూశారు, ఈ ప్రభావాలు కూడా లైంగిక బేధాలనుబట్టి మారుతూ కనిపించాయి. కోవిడ్ -19 కల్పించిన సామాజిక ఆర్థిక ప్రభావాలు లింగపరంగా మరింత తీవ్రమైనవి. ఇవి విద్యా అసమానతలు, లైంగిక హింస, బాల్య వివాహం, కౌమార దశలో గర్భధారణ, పెరిగిన గృహ భారం రూపంలో స్పష్టంగా కనిపిస్తాయి.

ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం అంచనాల ప్రకారం, లాక్‌డౌన్, స్టే-హోమ్ ఆర్డర్లు, ఇతర కోవిడ్ సంబంధిత ఆంక్షల కారణంగా లింగ ఆధారిత హింసా ఛాయ మహమ్మారిలా బయటపడింది. (యూఎన్.మహిళలు, 2020). కోవిడ్ -19 మహమ్మారి వేగవంతం కావడంతో మహిళలు, బాలికలకు సకాలంలో అందవలసిన సున్నితమైన, సంభావ్య ప్రాణాలను కాపాడే సేవలతో పాటు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ, పోలీసు, న్యాయం, సామాజిక సహాయక సేవలను పొందడానికి అనేక పరిమితులు అవరోధాలు ఎదురయ్యాయని లాన్సెట్ అధ్యయనంలో పేర్కొన్నారు. (కజిన్స్, 2020). దేశవ్యాప్తంగా లాక్డౌన్ ప్రారంభ నెలల్లో భారతదేశంలో గృహహింస 2.5 రెట్లు పెరిగిందని జాతీయ మహిళా కమిషన్ నివేదించింది. చైల్డ్‌లైన్ ఇండియా హెల్ప్‌లైన్ గణాంకాలు లైంగిక వేధింపులకు గురవుతున్న పిల్లల సంఖ్యా పెరుగుదలను సూచిస్తున్నాయి.

లైంగిక దోపిడీ కోసం బాలికలను రవాణా చేసే ప్రమాదాన్ని కోవిడ్ -19 మరింత దిగజార్చింది. మాదక ద్రవ్యాలు, నేరాలపై ఐక్యరాజ్యసమితి కార్యాలయం వారు నిర్వహించిన పరిశోధన సారాంశం ప్రకారం, కోవిఢ్ -19 అనంతర సామాజిక ఆర్థిక పరిణామాలు వలసదారుల అక్రమ రవాణాను, సరిహద్దులలో అక్రమ రవాణాను పెంచాయి. ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ నివేదిక (2020) ప్రకారం, కోవిడ్ -19 సమయంలో, భారత దేశంలో పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించి కేసులు 95 శాతం పెరగగా, పిల్లలపై అత్యాచారం, పిల్లల అక్రమ రవాణా ప్రమాదాన్ని పెంచింది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో డిజిటల్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించడం వల్ల బాలికలు ఆన్‌లైన్ లైంగిక దోపిడీకి, ఇతర సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది.

యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్ (2021) కోవిడ్ సంక్షోభ సమయంలో కౌమార బాలబాలికల మధ్య పెరిగిన విద్యా అసమానతలను వెల్లడిస్తోంది. యునెస్కో అంచనా ప్రకారం సుమారు 11 మిలియన్ల మంది బాలికలు పాఠశాలకు తిరిగి రాకపోవచ్చు. అంతేగాక 12-17 సంవత్సరాల వయస్సు ఉన్న వారు పాఠశాల నుండి తప్పుకునే ప్రమాదం కూడా ఉంది. పాఠశాలల మూసివేత వల్ల పిల్లల సంరక్షణ, పెరిగిన గృహనిర్వహణ బాధ్యతల పెరుగుదలకు దారితీసింది, ముఖ్యంగా పేదరికంలో మగ్గుతున్న ఇళ్లలోని బాలికలు దీనివల్ల మరింత నష్టపడే అవకాశం ఉంది. డిజిటల్ విద్యలో లైంగికపరమైన అంతరం బాలికలకు దూరవిద్య, సమాచార ప్రాప్యతను నిరోధిస్తోంది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలలో (లో టు-మిడిల్ ఇన్కమ్ కంట్రీస్ - ఎల్ఎంఐసీ) చరవాణి వినియోగంపై వెలువడిన మొబైల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ (2020) ప్రకారం, ఎల్ఎంఐసీలలో ఎక్కువమంది అబ్బాయిలు మొబైల్ ఫోన్లు కలిగి ఉండగా అమ్మాయిలలో చాలా తక్కువమంది మొబైల్ ఫోన్లు వినియోగిస్తున్నారు. అంతేగాక ఇంటర్నెట్ వాడటంలో కూడా అమ్మాయిలు చాలా వెనుకబడే ఉన్నారు (జీఎస్ఎంఏ- 2020 iv).

**వాతావరణ మార్పు ప్రభావం**

ఇటీవల, వాతావరణ పరిస్థితులపై ఏర్పాటైన అంతర్జాతీయ ప్రభుత్వాల కమిటీ(ఇంటర్-గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ - ఐపీసీసీ) నివేదిక క్లైమేట్ చేంజ్ 2021: ది ఫిజికల్ సైన్స్'లో, భారతదేశంతోపాటు దక్షిణ ఆసియా అంతటా రుతుపవనాల అవపాతం పెరుగుదల, కరవు పరిస్థితులపై శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇటువంటి వాతావరణ మార్పు సంఘటనలు మహిళలను, బాలికలను అసమానంగా ప్రభావితం చేస్తాయి, పేదరికం, ఆకలి, ఆరోగ్యం, శ్రేయస్సు, నీరు, పరిశుభ్రతకు సంబంధించిన అంశాలలో భారతదేశ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనకు ఆటంకం కలిగిస్తాయి. భారతదేశంలో ఇటీవల సంభవించిన తీవ్ర వర్షపాతం, కొండచరియలు విరిగిపడడం, వరదలు, తుఫానులు ఇప్పటికే చాలా మంది మహిళలు మరియు బాలికల జీవితాలను నాశనం చేశాయి. పర్యావరణ వ్యవస్థ ఆధారితమైన జీవనోపాధి, ఆహార అభద్రత, నగరాలకు వలసలు, శిథిలమైన గృహాలు, ఆరోగ్యం, వాష్ (నీరు, పారిశుద్ధ్య) సంక్షోభ పరిస్థితులలో అత్యవసర ఆరోగ్య సంరక్షణ, మానసిక స్థైర్యం కల్పించడం, హింస నివారణ వంటి అంశాలలో మహిళలకు, బాలికలకు సామాజిక మద్దతు తక్కువగా లభిస్తున్నది.

**ప్రగతి మార్గం:**

సంక్షోభ పరిస్థితులమధ్య లింగ ప్రతిస్పందన కలిగిన పిల్లల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయడం చాలా ముఖ్యం. ఇలాంటి సందర్భాల్లో నిర్ణయం తీసుకోవడంలోను, పరిపాలనా వ్యవహారాలు, సమాజ చర్యల ప్రక్రియలలో తప్పనిసరిగా ఆడపిల్లల రక్షణకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలి.

- **యువతులపై గృహ భారం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి**



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

**కుటుంబాలకు అవగాహన కల్పించాలి.** విద్యతో బాటు ఇతర గృహ నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కుటుంబాలలో తమ కుమార్తెలను శక్తివంతం చేయడానికి అనుమతించాలి.

- **విద్యలో లింగ వివక్షతను అధిగమించడానికి** లింగ-తటస్థ పాఠశాలలు, పాఠ్యాంశాలు, బోధన శాస్త్రం, పర్యావరణాన్ని ఏర్పాటుచేయాలి. విద్యార్థుల లింగ వివక్ష వైఖరిని సవాలుచేయడానికి ప్రస్తుతం ఉన్న పాత్రల నమూనాలను మార్చాలి. అట్టడుగున ఉన్న బాలికల అవసరాలను తీర్చడానికి, సురక్షితంగాను, లింగ ప్రతిస్పందనకు అనుకూలంగా ఉండేవిధంగా పాఠశాలలను తిరిగి తెరవాలి.
- **కోవిడ్ సందర్భంగా బాల్యవివాహాల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని వాటిని అరికట్టడానికి కఠిన చర్యలను ప్రారంభించాలి.** సమాజంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తి తగిన చర్యలు తీసుకోవడానికి వీలుగా ఎక్కువ మంది అబ్బాయిలు బాలికలను నిమగ్నం చేయాలి.
- **బాలికల భద్రత సమిష్టి బాధ్యతగా నిర్ధారించుకోవాలి.** సమాజంలోను, వరినరాల్లోను, కుటుంబంలోను, పాఠశాలలోనూ హింసను నిరోధించాలి. పిల్లల రక్షణ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా బాలికలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించే మెరుగైన వ్యవస్థలలో నిర్మించాలి. మార్గదర్శకులుగా సమాజాన్ని హెచ్చరించగా విజిల్ బ్లోయర్‌లతో సామాజిక నెట్‌వర్క్‌లను రూపొందించాలి.
- **బాల్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.** 0-8 ఏళ్ల వయస్సుగల బాలికల కోసం నాణ్యమైన పిల్లల సంరక్షణ, సంపూర్ణమైన లేబాల్య అభివృద్ధిపై (ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ - ఈసీడీ) దృష్టి పెట్టాలి. పూర్తి రోగనిరోధకత, ఆరోగ్య తనిఖీ, తల్లిపాలు, తగినంత పోషకాహారం, పరిసరాల పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, అనారోగ్యాల చికిత్స, ప్రతిస్పందించే సంరక్షణ, తొలి అభ్యాస ప్రేరణ, రక్షణ కల్పించాలి.
- బాలికల రక్షణను అవసరాలను ప్రతిధ్వనించడానికి న్యాయవాద, ప్రచారాలు, క్రియాశీల దిశగా నడిపించాలి.
- మైనర్ బాలికలపై ఘోరమైన నేరాలను సహించలేనంతగా (జీరో టాలరెన్స్) బలమైన స్పష్టమైన ప్రభుత్వ రక్షణ వలయాలు, భద్రతా వ్యవస్థలను ఏర్పాటుచేయడమేగాక వేగవంతమైన ప్రతిస్పందనతో వ్యవహరించే విధంగా చేయడం, ప్రజా అవగాహన కల్పించి, బాధితులను నిందించే వైఖరిని కఠినంగా అణచివేయాలి. నేర నివారణకు చట్టపరమైన చట్రాలలో ప్రాధాన్యత కల్పించాలి. కేవలం ఉపశమనం పరిహారం ఇందులో ముఖ్యం కాదు.
- **అత్యంత సున్నితమైన వారికి బలమైన రక్షణ వలయం ఏర్పాటు చేయడం** - అనాథలు వీధినపడిన బాలికలు, సంస్థల ఆశ్రయంలో ఉన్నవారు, ఖైదీల బాలికలు, వాణిజ్యపరమైన సెక్స్ వర్కర్లకు తగిన భద్రత కల్పించాలి. కోవిడ్ సంక్షోభం మధ్య సురక్షితమైన దత్తత పద్ధతులను ప్రోత్సహించాలి. నకిలీ దత్తత కార్యకలాపాలు, దుర్వినియోగాలను సమర్థవంతంగా అరికట్టడమేగాక కోవిడ్ -19 సమయంలో ధృవీకరించిన దత్తత ప్రక్రియను నిర్ధారించడం చాల అవసరం.
- **పిల్లల రక్షణ, సంరక్షణ కోసం తగిన విధంగా మానవ వనరులను, వివిధ వ్యవస్థల సామర్థ్యాలను అభివృద్ధి చేయాలి.** నిషేధం, నివారణ, నియంత్రణ, పునరావాసం, పునరుద్ధరణ సేవలపై దృష్టి పెట్టాలి. విధి నిర్వహణలో పోలీసులు తదితరులకు లింగ ప్రతిస్పందన అంశాలలో తగిన శిక్షణ ఇవ్వాలి.
- **బాలికలకు, ముఖ్యంగా కౌమార బాలికలకు, సైబర్ భద్రత గురించిన అవగాహన కల్పించాలి.** సామాజిక మాధ్యమాల వేదికలపై సురక్షితంగా ఉండటానికి, సంభావ్య బెదిరింపుల గురించి సత్వర నివేదనలపై చర్యలపై అవగాహన కల్పించండి.
- విపత్తుల ప్రమాదాన్ని తగ్గించడానికి లింగ విధానం అమలు చేయాలి. విపత్తులు, అత్యవసర పరిస్థితులు, మానవతా సంక్షోభాల సంఘటనలలో లింగపరమైన హాని, లింగ ప్రతిస్పందన, ఉపశమన వ్యూహాలను అమలు చేయాలి.
- వాతావరణ మార్పులపై చర్య తీసుకోవడానికి యువతులకు అధికారం ఇవ్వండి. బాల్ పంచాయితీలు, ఇతర వేదికలపైకి పర్యావరణ సమస్యలను తీసుకెళ్లడానికి యువతులను ప్రోత్సహించాలి. 13వ ఎస్‌డీజీ లక్ష్యమైన వాతావరణ చర్యలపై నొక్కిచెప్పడం, వాతావరణ చర్యలపై సమాజ స్థితిస్థాపకత కోసం రేపటి నాయకులుగా బాలికలను ప్రోత్సహించడానికి పాఠశాలలో పాఠ్యాంశాలుగా చేర్చి బోధనా విధానంలో కూడా వాతావరణ మార్పులకు ప్రాధాన్యతనివ్వాలి. ■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# బాలికల రక్షణ

డా॥ బొల్లేపల్లి సుదక్షణ


**భారతదేశంలో ఇప్పటికీ ఆచారాలు, సాంప్రదాయాలు అమ్మాయి యొక్క తలరాతను నిర్దేశిస్తాయి. ప్రపంచం ఎంతో పురోగతి చెందినా సాంకేతికంగా ఎంతో ముందంజలో ఉన్నా, ఎన్నో అంశాలు మారినా, అమ్మాయిల పరిస్థితి మాత్రం మారడం లేదు. 21వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాలలో పోటీ పడే సామర్థ్యం ఉన్నా, కట్టుబాట్లు, సాంప్రదాయాలు, మూఢనమ్మకాలు, పేదరికం ఇలా అనేక అంశాల వలన అబ్బాయిలతో సమానంగా పోటీపడలేకపోతున్నారు.**

ఆడపిల్లలు భగవంతుని అద్భుతసృష్టిలోని భాగాలు. వారు లేకుండా మానవ మనుగడ ఊహాతీతం. అయితే ఈనాటికి ఆడపిల్లల ఉనికి సమాజంలో ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. 'అపుత్రస్య గతిర్నాస్తి' అనే భావన ఈనాటికీ సమాజంలో బలంగా ఉంది. అందుకే అందరూ పుత్ర సంతానాన్ని కోరుకుంటున్నారు. ఫలితంగా అమ్మాయిల పుట్టుక కుటుంబానికి, సమాజానికి అవాంఛితంగా ఉంది. చాలామంది అమ్మాయిలు ఇంటికే పరిమితమౌతున్నారు. భారతదేశంలో ఇప్పటికీ ఆచారాలు, సాంప్రదాయాలు అమ్మాయి యొక్క తలరాతను నిర్దేశిస్తాయి. ప్రపంచం ఎంతో పురోగతి చెందినా సాంకేతికంగా ఎంతో ముందంజలో ఉన్నా, ఎన్నో అంశాలు మారినా, అమ్మాయిల పరిస్థితి మాత్రం మారడం లేదు. 21వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాలలో పోటీ పడే సామర్థ్యం ఉన్నా, కట్టుబాట్లు, సాంప్రదాయాలు, మూఢనమ్మకాలు, పేదరికం ఇలా అనేక అంశాల వలన అబ్బాయిలతో సమానంగా పోటీవడలేకపోతున్నారు. అందుకే వారికంటే తక్కువగా భావించబడుతుంది.

బాలికలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు మూల స్తంభాల వంటివారు. వారి హక్కులు, అభివృద్ధి, బాధ్యత అభివృద్ధి చెందుతున్న దేశాలకు చాలా ముఖ్యమైన అంశం. అయినా ఈ అంశం పరిగణనలోనికి తీసుకోబడడం లేదు. అనేక సమస్యలు సుడిగుండాలుగా వారిని పైకి రానీయకుండా అడ్డుకుంటున్నాయి.

**బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు:**

**లింగ వివక్షత:** సమాజం, కుటుంబము ఈనాటికీ బాలికల పట్ల రెండవ స్థాయి





దృష్టినే కలిగి ఉన్నారు. పితృస్వామ్య వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలు, కట్టుబాట్లు, అధికార పంపిణీ, సామాజిక సంస్థలు లింగ వివక్షతకు కారణాలు. భారతదేశంలో ప్రతీ సంవత్సరం సుమారు 1 కోటి 20 లక్షల మంది బాలికలు జన్మిస్తారు, కానీ వారిలో 15 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి సుమారు 30 లక్షల మంది బాలికలు చనిపోతున్నారు. దీనికి కారణం బాలికల మీద ఉన్న చిన్నచూపే. ప్రేమలో, విద్యలో, ఆస్తిలో, రాజకీయాలలో, ఉద్యోగాలలో ప్రతీచోట బాలికలు / మహిళలు లింగ వివక్షతను ఎదుర్కొంటున్నారు. లింగ సమానత్వం లేనిదే దేశంలో అభివృద్ధి, సామాజిక మార్పు సాధ్యం కాదు. పురుషులతో సమానంగా అన్ని హక్కులు కలిగివున్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా బాలికల పట్ల వివక్షత ఎదురౌతూనే ఉంది. లింగ వివక్షత వలన భారత్‌లో గత 5 సంవత్సరాల వయస్సు వర్గంలోని బాలికలు 2 లక్షల 39వేల మంది మరణించారు. లింగ సంబంధిత సూచీలో 2019లో మొత్తం 129 దేశాలకు గాను భారత్‌కు 95వ స్థానం దక్కింది.

**భ్రూణ హత్యలు :** పుట్టిన 30 రోజులలో బాలికల మనుగడ బాలుర మనుగడలో 50% మాత్రమే. మగపిల్లలకు ఎక్కువ

రచయిత: అసిస్టెంట్ ప్రొఫెసర్, సిటీ కళాశాల, హైదరాబాద్. ఈ-మెయిల్: sudhakshanabollepally@gmail.com



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

విలువ ఇవ్వడం వలన ఆడపిల్లలను పుట్టకుండానే చంపేస్తున్నారు. ఇటీవల ఒక వార్తానివేదిక ప్రకారం ఉత్తరా ఖండ్‌లోని ఉత్తర కాశీలో గత 3 నెలలుగా ఒక్క అమ్మాయి జన్మించలేదు. యూనిసెఫ్ నివేదిక ప్రకారం భారతదేశంలో లింగ వివక్షత ఫలితంగా 50వేల మంది బాలికలు పుట్టక ముందే మరణిస్తున్నారు. బాలికల భ్రూణ హత్యలు పెరగడంతో జనాభా సంక్షోభంలో పడుతుంది. సమాజంలో స్త్రీలు తగ్గిపోవడం వలన లైంగిక హింసలు, పిల్లలపై అపప్రయోగాలు పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తుంది. దీనివలన సాంఘిక విలువల వ్యవస్థ క్షీణించి, సామాజిక పరిస్థితులు సంక్షోభానికి గురౌతాయి. భారతదేశంలో ప్రతి 1000 మంది మగవారికి సుమారు 940 మంది స్త్రీలు ఉన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ చట్టవిరుద్ధంగా 2 వేల మంది శిశు గర్భస్రావాలు జరుగుతున్నట్లు తెలుస్తుందని ఐక్యరాజ్యసమితి దేశాలు తెలుపుతున్నాయి.

**బాల్యవివాహాలు** : ప్రపంచంలో ఏటా 18 సం॥లలోపు 10 మిలియన్లమంది బాలికలకు వివాహాలు అవుతున్నాయి. భారతదేశంలో ఏటా 12.15 మిలియన్ల బాల్యవివాహాలు జరుగుతున్నాయి. అందులో 8.9 మిలియన్ల బాలికలు. భారతదేశంలో ప్రతిరోజు 25వేల మంది బాలికలు బలవంతంగా వివాహ బంధంలోకి నెట్టబడుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 3 మిలియన్ల బాలికలకు 13 సం॥ల లోపునే వివాహాలు జరుగుతున్నాయి. అందులో 55% మంది బాలికలు గ్రామీణప్రాంతానికి చెందినవారు. చిన్నవయస్సులో పెండ్లి వలన చిన్నతనంలోనే గర్భం దాల్చడం, బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుంది. ఫలితంగా 15-19 వయస్సు ఉన్న బాలికలు 50% మంది మరణానికి గురౌతున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 7వేల మంది బాలికలు ఈ కారణంగా మరణిస్తున్నారు.

**లైంగిక వేధింపులు - పీడన** : శారీరక వేధింపులు, మానసిక, లైంగిక వేధింపులు బాలికలపై రోజురోజుకు ఎక్కువౌతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో 50% దాడులు 16 సం॥ల లోపు బాలికలపైనే జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్ మరియు ఢిల్లీలలో బాలికలు ఎక్కువ శాతం లైంగిక దోపిడీకి గురౌతున్నారు. 50% లైంగిక అత్యాచారాలు బాగా తెలిసినవారు, నమ్మకమున్న వారే చేస్తున్నారు. మానసిక వేధింపులలో ప్రతి ఇద్దరిలో ఒకరు ఇట్టి వేధింపులకు గురౌతున్నారు.

**అపహరణ** : జాతీయ నేర రికార్డుల బ్యూరో ప్రకారం బాలికల అపహరణ దేశవ్యాప్తంగా జరుగుతున్న నేరం. అపహరణకు గురైన బాలికలలో 28% మంది బాలికలు 18సం॥ల లోపు వారే. కనపడకుండా పోతున్న బాలికల సంఖ్య ఏటా పెరుగుతుంది. గత 2 దశాబ్దాల నుండి దేశంలో 5 కోట్ల మంది బాలికలు కనబడకుండా పోయారు. అపహరించిన బాలికలను అమ్ముకోవడం, కొనడం, వేశ్యాగృహాలకు తరలించడం, విదేశాలకు తరలించడం, బిక్షాటన చేయించడం, చట్టవ్యతిరేక దత్తతలకు ఇవ్వడం, మాదకద్రవ్యాల రవాణాలో వాడుకోవడం, ఇతర దేశాలలో క్రీడలలో ఉపయోగించుకొనేందుకు తరలించడం, బలవంతపు వివాహాలు చేయించడం, అవయవాలను అమ్ముకోవడం చేస్తున్నారు.

**పౌష్టికాహార లోపం** : ప్రపంచంలో 3వ వంతు మంది బాలికల మరణాలు పౌష్టికాహార లోపం వల్లనే జరుగుతున్నది. ఒక సర్వే ప్రకారం దేశంలో పౌష్టికాహార లోపం వల్ల 48% మంది 5 సం॥ల లోపు బాలికలు మానసిక ఎదుగుల లేకుండా ఉన్నారు. 43% తక్కువ బరువుతో ఉన్నారు. 23% మంది పోషణ కరువైనవారు, 16% అధిక తక్కువ బరువున్నవారు ఉన్నారు. దేశవ్యాప్తంగా 5 సం॥ల లోపు వున్న బాలికల జనాభాలో 36% మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు.

**నిర్లక్ష్యము, వివక్షత** : ఇది చాలా ముఖ్యమైన విషయము. వారి హక్కులను హరించి వేసే విషయం. వారిపై సాంఘికంగా, సూత్రప్రాయంగా అనుసరింపబడుతున్న విషయం. ఇది వారి వ్యక్తిగత స్వేచ్ఛను, స్వయంప్రతిపత్తిని, వారి అర్హతను, సంతులన పౌష్టికాహారానికి, విద్య, వైద్య సంరక్షణకు ఇతర అవకాశాలకు దూరం చేస్తున్నాయి. దురదృష్టవశాత్తు ఈ అన్ని విషయాలు బాలికల పట్లనే జరుగుతున్నాయి. బాలురతో పోలిస్తే బాలికలు తక్కువ ఆదరణను పొందుతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముగ్గురిలో ఒక్కరు కనీసం ప్రాథమిక విద్యను కూడా పూర్తిచేయడం లేదు. కారణం వారు బాలుర కంటే 8 రెట్లు అధిక సమయం గృహ సంబంధ పనులలో నిమగ్నమౌతున్నారు. దేశంలో ప్రస్తుతం 15-24 వయస్సు గల బాలికలు 96 మిలియన్ల మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. వివక్షత, నిర్లక్ష్యం వారి జీవితానికి శాపంగా మారుతున్నాయి. చెల్లెళ్ళను చూసుకోవడానికి, పేదరికం వలన బడి మాన్పించి ఇండ్లల్లో, ఫ్యాక్టరీలలో పనిచేయించడం చేయిస్తున్నారు. వారి వయస్సుకు మించిన పని ఒత్తిడి వలన అకాల మరణానికి గురి అవుతున్నారు. ఇదేగాక ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల బాలికలకు బాల్య వివాహం జరుగుతోంది. 6 మిలియన్ల 6-13 వయస్సున్న బాలికలు చదువు మానేస్తున్నారు. 20 మందిలో ఒక బాలిక 5వ పుట్టినరోజు చూడకుండానే మరణిస్తుంది. దేశంలోని 5 సం॥లలోపు బాలికలు 38% వివిధ కారణాల వలన మనోవైకల్యం కలిగివున్నారు. 21% పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారు. 36% పౌష్టికాహారలోపంతో ఉన్నారు. 5-14 సం॥ల వయస్సున్న పిల్లలలో 10.1 మిలియన్ల బాలబాలికలు బాలకార్మికులుగా ఉన్నారు.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అందులో 56% బాలికలు.

**బాలికల కోసం రాజ్యాంగం కల్పిస్తున్న రక్షణలు** : లింగ వివక్షతను నిరోధించి, సామాజిక, ఆర్థిక సమానత్వం, స్వయం నిర్ణయాధికారం, సరైన, సమానమైన విద్యాహక్కు, ఉద్యోగహక్కు కోసం రాజ్యాంగం కొన్ని రక్షణలను కల్పించింది.

**అధికరణలు :** 14, 15, 16 – జాతి, మత, కుల, లింగ, జన్మస్థలం మొదలైన వాటికి సంబంధించిన వివక్షత నుండి నిషేధం, 21ఎ – 6-14 సం॥ల వయస్సు ఉన్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్య, 23 – మానవ అక్రమ రవాణా, బలవంతపు శ్రామికత్వాన్ని నిషేధిస్తుంది, 24- 14సం॥ల లోపు పిల్లలు బాలకార్మికులుగా ఉండడాన్ని నిషేధిస్తుంది, 39 – శ్రమ దోపిడీని, పనికి తగిన వేతనాన్ని పొందకపోవడాన్ని, పిల్లలను నిందించడాన్ని, పిల్లలను వయస్సుకు మించిన పనుల్లో పెట్టుకోవడాన్ని నిషేధిస్తుంది, 39(ఇ)-1 – ఆర్థిక అవసరాల కోసం పిల్లలకు వారికి చేతకాని పనులను చేయించుటను నిషేధిస్తుంది. 39(ఎఫ్)-1 – లింగ వివక్షత లేకుండా సమాన, ఆరోగ్యకరమైన వాతావరణంలో, పద్ధతిలో వారి స్వేచ్ఛకు, గౌరవానికి అడ్డురాకుండా వారి బాల్యాన్ని రక్షిస్తూ వారికి సమాన అవకాశాలను కల్పిస్తుంది. 45-6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తుంది. 51 – స్త్రీలు / బాలికల పట్ల అమర్యాదకరమైన పద్ధతులను నిషేధిస్తుంది. 325-326 లింగ వివక్షతను నిషేధిస్తుంది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్లు ఒక దేశం సాధికారత దిశలో పయనించాలంటే బాలికలు అభివృద్ధి చెందాలి. ఆమె పుట్టుక ఆనందం కావాలి. ఆమెకు పూర్తి భద్రత, ప్రేమ దొరకాలి. ఆమెకు తన శక్తిని నిరూపించుకునే ప్రతి అవకాశం కల్పించాలి. దానికోసం రాజ్యాంగం రచించిన పై రక్షణలు వారికి కల్పించబడతాయి.

రాజ్యాంగము, మానవహక్కులు అమ్మాయిల అభివృద్ధికి ఎన్నో నిబంధనలను, హక్కులను ఏర్పాటుచేసినప్పటికీ ఇంకా బాలికల పట్ల వివక్షత, అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు బాలికల అభివృద్ధిని సవాలుగా తీసుకొని ముందుకు వెళుతున్నాయి. వారికి అభివృద్ధి, సాధికారత, సరైన జీవన ప్రమాణాలు కల్పించడానికి అనేక చట్టాలు చేస్తున్నాయి. గత దశాబ్దంలో ప్రపంచం బాలికల ఆరోగ్యం, విద్య, సంతులన ఆహారం మొదలైన విషయాలలో పురోగతి సాధించింది. బాలికల అభివృద్ధి సూచీలో భారతదేశం 112వ స్థానంలో ఉంది. బాలికల రక్షణకు రాజ్యాంగం, మానవహక్కులు రక్షణ కల్పిస్తున్నప్పటికీ వారి హక్కుల ఉల్లంఘన జరుగుతుంది. వారి హక్కుల భద్రత కోసం అనేక చట్టాలను చేసింది.

**బాలికల రక్షణ – చట్టాలు :**

**ఎన్.సి.పి.సి.ఆర్. (నేషనల్ కమీషన్ ఫర్ ఆపరేషన్ & చైల్డ్ వెల్ఫేర్) బాలికల సంరక్షణ కోసం అనేక చట్టాలను చేసింది.**

- బాల్యవివాహ నిషేధ చట్టం 2012
- జువనైల్ చట్టం 1986 (ఈ చట్టం వేశ్యాగృహాలలో చిక్కుకున్న బాలికలకు రక్షణ, భద్రత, పునరావాస చర్యలను చేపడుతుంది. మాదకద్రవ్యాలకు, మద్యానికి అలవాటుపడి నైతికంగా హీనమైన జీవితం గడుపుతున్న, నిర్లక్ష్యానికి, వివక్షతకు గురైన బాలికలను రక్షించి వారిని భద్రతా గృహాలలో ఉంచి అధికారులచే పర్యవేక్షణ చేపడుతుంది).
- ప్రీనాటాల్ డయాగ్నాస్టిక్ (జనన పూర్వక లింగ నిర్ధారణ పరీక్షలు) నిషేధ చట్టం, 1994
- పోక్సో చట్టం 2016 (మైనర్ బాలికల పట్ల అసభ్య ప్రవర్తన నుంచి అసభ్య రీతిలో వారి ముందు శరీరాన్ని ప్రదర్శించడం నుండి ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది)
- బాలకార్మిక (నిర్మూలన, నియంత్రణ) చట్టం 1986, 1983. (ఈ చట్టం బాలికలను కొన్ని ప్రత్యేకమైన ఉపాధి పనులలో నియమించుటను, అపాయకరమైన, ప్రమాదకరమైన పనులలో నియమించుటను నిషేధిస్తుంది).
- ఉచిత నిర్బంధ విద్య 2009 (ఈ చట్టం 6-14 వయస్సున్న బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందిస్తుంది.
- లైంగిక నేరాల నుండి బాలబాలికలను రక్షించే చట్టం 2012 ( బాలికలు లైంగిక నేరాలకు గురి కాకుండా, లైంగిక వేధింపులకు, లైంగికపరమైన ప్రదర్శనలకు వ్యతిరేకంగా రక్షిస్తుంది).
- ఇన్‌ఫర్మేషన్ మరియు టెక్నాలజీ చట్టం 2000, ఇండీసెంట్ రెప్రజెంటేషన్ ఆఫ్ ఉమెన్ / గర్ల్ చట్టం 1983 ( ఇవి బాలికలతో అశ్లీల చిత్రాలు చేయించుట, లైంగికపర ప్రదర్శనల నుండి రక్షిస్తుంది).
- మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (గర్భస్రావం) చట్టం 1971 లేదా ఎమ్‌టిపిఎ సెక్షన్ 3(4)(బి) కింద గర్భవతి అనుమతి లేకుండా గర్భస్రావం చేయిట నుండి రక్షణ కల్పిస్తుంది.
- వెట్టిచాకిరి (నిర్మూలన) చట్టం 1976 (ఋణాన్ని తీర్చలేక పిల్లల్ని వెట్టిచాకిరి క్రింద ఉంచే విధానాన్ని నుండి రక్షిస్తుంది).
- బాల కార్మికుల రవాణా చట్టం 1961 (బాలబాలికలను అక్రమంగా రవాణా చేయడం నుండి రక్షిస్తుంది)
- మానవ అవయవాల అక్రమ రవాణా నిషేధ చట్టం 1994.
- శారీరక దండనను నిషేధించడానికి



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఏరకమైన కేంద్ర చట్టం / శాసనము లేదు. అయితే వివధ రాష్ట్రాలు శారీరక దండనను నిషేధిస్తూ చట్టాలు చేసాయి.

☞ జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు భద్రత) చట్టం 2015 (బాలబాలికల రక్షణ పరమైన అంశాలను మరియు న్యాయపరమైన ఇబ్బందులలో ఉన్న పిల్లల అవసరాలను తీర్చే నిబంధనలను బలోపేతం చేస్తుంది అనగా అనాధలు, వదిలివేయబడినవారు, లొంగిపోయిన పిల్లలు, అల్పమైన, తీవ్రమైన, క్రూరమైన నేరాలు చేసిన పిల్లలు ఇందులో చేర్చబడ్డారు.

☞ అక్రమ మాదకద్రవ్యాల రవాణా మరియు మత్తుపదార్థాల చట్టం 1981 (ఈ చట్టం క్రింద బాలికలకు మాదకద్రవ్యాలను అలవాటు చేయడం, వాటికి వారిని బానిసలుగా మార్చడం, వాటి రవాణా కోసం వారిని వాడట, విద్యాలయాలలో వాడటం, మత్తుపదార్థాల విషయాలలో బాలికలను ఉపయోగించిన, వారిచే అమ్మించడాన్ని నిషేధిస్తుంది.

☞ మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నన్సీ చట్టం 1971 (చిన్నతనంలో బలవంతంగా గర్భం దాల్చినా,లైంగిక వేధింపుల వలన గర్భం దాల్చినా అట్టి గర్భాన్ని తొలగించే వీలు కల్పిస్తుంది)

**బాలికల రక్షణలో న్యాయనిబంధనలు :** 1860 భారత శిక్షా స్మృతి బాలికలపై జరిగే అరాచకాలను అడ్డుకోవడానికి కొన్ని న్యాయ నిబంధనలను ఏర్పాటుచేసింది. అవి బాలికలకు చట్టపరమైన రక్షణను కల్పిస్తాయి. అవి

- సెక్షన్ 66, 67, 67(ఎ), 67(బి) గృహ హింస.
- సెక్షన్ 302 హత్య
- సెక్షన్ 312 గర్భవతి స్వచ్ఛంధంగా గర్భస్రావానికి పాల్పడితే.
- సెక్షన్ 315 భ్రూణహత్యలు
- సెక్షన్ 317 12 సం॥లలోపు బాలిక శరీరాన్ని బహిరంగపర్చడం.
- సెక్షన్ 318 బాలికల పుట్టుకను దాచిపెట్టి రహస్యంగా వారిని పారవేయడానికి ప్రయత్నించడం.
- సెక్షన్ 354 బాలికలపై వేధింపులు.
- సెక్షన్ 363 బిక్షాటన కోసం అపహరణ.
- సెక్షన్ 363 (ఎ) 10సం॥ల లోపు బాలికలను అపహరించటం.
- సెక్షన్ 364 అక్రమ సంభోగం కోసం బాలికలను సేకరించడం.
- సెక్షన్ 366 (ఎ) బాలికల ఎగుమతి.
- సెక్షన్ 366 (బి) బాలికల దిగుమతి.
- సెక్షన్ 369 వ్యక్తుల నుండి అమ్మాయిలను అపహరించడం.
- సెక్షన్ 370, 370 (ఎ) మానవ రవాణా
- సెక్షన్ 372 వేశ్యావృత్తి కోసం బాలికలను కొనడం.
- సెక్షన్ 373 వేశ్యావృత్తి కోసం బాలికలను అమ్మడం.
- సెక్షన్ 376 మానభంగం.
- సెక్షన్ 498 హింస
- సెక్షన్ 509 లైంగిక వేధింపులు

పై నిబంధనలు బాలికలను ఆయా అంశాల నుండి రక్షిస్తాయి.

**బాలికలపై జరుగుతున్న నేరాలకు చట్టం వేసే శిక్షలు :**

- ❑ మానభంగం-7 సం॥లకు తక్కువ కాకుండా జైలుశిక్ష మరియు జరిమానా.
- ❑ బాలికల అపహరణ - 20 సం॥లు జైలు శిక్ష. (చంపితే జీవితఖైదు)
- ❑ బాలికల రవాణా - 7 - 10 సం॥ల వరకు జైలుశిక్ష.
- ❑ బాల్యవివాహాలు - 2 సం॥లు కఠిన జైలుశిక్ష మరియు ఒక లక్ష వరకు జరిమానా.
- ❑ బాలికల పట్ల హింస - 1 సం॥వరకు కఠిన జైలుశిక్ష మరియు జరిమానా.
- ❑ లైంగిక వేధింపులు, హింస - 1 నుండి 3 సం॥లు వరకు కఠిన జైలుశిక్ష మరియు జరిమానా. మళ్ళీ వేధిస్తే 3-7 సం॥ల వరకు కఠిన జైలుశిక్ష మరియు జరిమానా.
- ❑ బాలికల అసభ్య మరియు అశ్లీల చిత్రాలు తీయుట - కేసు తీవ్రతను బట్టి 3 నెలలు అంతకంటే ఎక్కువ జైలుశిక్ష.
- ❑ గృహ హింస - 3 సం॥లు అంతకంటే ఎక్కువ జైలుశిక్ష మరియు జరిమానా.
- ❑ లైంగిక దాడి - 3 -5 సం॥ల వరకు కఠిన జైలుశిక్ష.

భారతదేశంలో బాలికల సంరక్షణ విధానం (యాక్షన్ ఎయిడ్ అసోసియేషన్) చర్య, చికిత్స, సాంత్యం అనే నూతన పద్ధతిని యు.ఎన్.సి. ఆర్.ఎల్. సూత్రాల క్రింద కల్పించింది. మరియు అన్నిస్థాయిలలో వారి విషయంలో జోక్యాన్ని చేసుకొని వారికి సంరక్షణను కల్పిస్తుంది. అంతేకాక వారికి శిక్షణ తరగతులు, నైపుణ్య అభివృద్ధి వేదికల ద్వారా వారి హక్కులపై జరిగే ఏవిధమైన ఉల్లంఘనలకు వ్యతిరేకంగా సవాలు చేయడానికి సాధికారత కలిగించే విధంగా మరియు బాల్య వివాహాలు, బాలికల హక్కులు అభివృద్ధికి వ్యతిరేకంగా ఉన్న సాంఘిక ఆచారాలు, బాలనేరస్థులు, బాలికల అక్రమరవాణాలకు వ్యతిరేకంగా సవాలు చేసే విధంగా యాక్షన్ ఎయిడ్ అసోసియేషన్ బృందం వారు బాలబాలికల కోసం పనిచేస్తూ సురక్షిత స్నేహపూర్వక వాతావరణం కల్పించే విధంగా పనిచేస్తారు. ఎన్.సి.పి.సి.ఆర్. (నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్) బాలబాలికలకు సంబంధించి, వారిపై జరిగే నేరాలు, అకృత్యాలను నిరోధించి వారికి రక్షణ కల్పించే విధంగా చట్టాలను చేస్తుంది.

■



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# దళిత బంధు

తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల వారి సహకారం కూడా తోడవ్వాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి 'దళిత బంధు' పథకాన్ని ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, ఆ కుటుంబానికి నేరుగా రూ. 10 లక్షల నగదును బ్యాంకులో జమ చేస్తున్నారు.

మొదటి దశలో తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 100 కుటుంబాల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 11,900 మంది అర్హులైన దళిత కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నారు.




"ఈ బడ్జెట్లో 'సీఎం దళిత్ ఎంపవర్మెంట్' పథకం కోసం రూ. 1200 కోట్లు కేటాయించడం జరిగింది. రాబోయే మూడు నాలుగేండ్లలో రూ.35 నుంచి 40 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఇది ఎస్సీ సబ్ ప్లాన్‌కు అదనం" అని ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం, ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని పరిపూర్ణ స్థాయిలో(సాచురేషన్ మోడ్లో) వర్తింప చేస్తారు.

ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి దత్తత గ్రామం వాసాలమర్రిలో ఈ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. వాసాలమర్రిలో దళిత బంధు పథకం అమలు చేస్తూ జీవో జారీ చేసింది తెలంగాణ సర్కార్. 76 దళిత కుటుంబాలకు 7కోట్ల 60 లక్షల నిధులను కూడా విడుదల చేశారు.

హుజూరాబాద్ నియోజక వర్గంలో ఎంపిక చేసిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి 10 లక్షల చెక్కులను అందజేశారు. ఈ పథకం కింద హుజూరాబాద్ నియోజకవర్గంలోని 20,929 దళిత కుటుంబాల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఇందుకోసం మొదటి విడతగా రూ. 500 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం. రెండవ విడతలో మరో రూ. 500 కోట్లను విడుదల చేశారు. ఇందుకోసం కోసం అదనంగా మరో రూ.1000 కోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

తెలంగాణలో 17 లక్షల దళిత కుటుంబాలకు ఈ స్కీమ్ కింద 1.70 లక్షల కోట్లను కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్కీమ్ కింద లబ్ధిపొందడానికి దళితులందరూ అర్హులే.

ఈ పథకం కింద ఏటా రూ.30-40వేల కోట్లు కేటాయిస్తారు. మూడేళ్లలో రాష్ట్రంలోని దళితులందరికీ లబ్ధి చేకూరుతుంది. లబ్ధిదారుడికి ఇచ్చే రూ.10 లక్షల నుంచి రూ.10వేలు దళిత రక్షణ నిధికి జమ చేస్తారు. దీనికి సమానంగా ప్రభుత్వం ఈ నిధికి డబ్బు జమ చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు కమిటీల్లో 25 వేల సభ్యులు ఉంటారు. బ్యాంకులు పాత బాకీలు తీసుకోకుండా కొత్తగా దళిత బంధు బ్యాంక్ ఖాతాలు తెరుస్తారు.

నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో దళిత బంధు అమలు కమిటీలు ఏర్పాటు చేస్తారు. దళిత బంధు పథకం ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు సైతం వర్తిస్తుంది. దళిత బంధు పథకం అందుకున్న వారికి పెన్షన్, రైతుబంధు, రేషన్ కార్డు... ఇలా గతంలో అందుకున్న అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతాయి. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం ఆ డబ్బును సొంత వ్యాపారానికి ఖర్చు పెట్టుకోవచ్చంటూ 47 రకాల వ్యాపారాలను కూడా సూచించింది.

డెయిరీ ఫామ్, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, మెడికల్ షాపులు, ఫర్టిలైజర్ షాపులు, బార్లు, వైన్ షాపులు కూడా నిర్వహించవచ్చు. ఇవి కాకుండా వేరే వృత్తి ఏదైనా ఎంచుకోవాలని అనుకున్నా దళిత కుటుంబాలు తమ ఆలోచనల ప్రకారం నడుచుకోవచ్చు. కలసి పెట్టుబడులు పెట్టుకొని పెద్ద వ్యాపారానికి శ్రీకారం చుట్టాలనుకున్నా వాటిని స్వాగతిస్తామని ప్రభుత్వం తెలిపింది.

### లైసెన్సుల జారీలో రిజర్వేషన్లు:

దళితుల్లో వ్యాపార అవకాశాలు కల్పించడానికి లైసెన్సుల్లో కూడా వారికి రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వైన్‌షాపులు, మెడికల్ షాపులు, ఫర్టిలైజర్ షాపులు, రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా వారికి లైసెన్సులలో రిజర్వేషన్లు కల్పిస్తుంది. ■

తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో...



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



## వైఎస్ఆర్ కడప జిల్లాలోని రంగసముద్రం వాటర్ షెడ్ ప్రాజెక్ట్

వైఎస్ఆర్ కడప జిల్లాలోని పిఎమ్‌కెఎస్‌వై రంగసముద్రం వాటర్ షెడ్ ప్రాజెక్ట్ 1864 హెక్టార్లలో ఉన్నది. అంచనా విలువ రూ. 2.24 లక్షలు. ఇది రెండు గ్రామ పంచాయితీలలో & మైక్రో వాటర్ షెడ్లను కలిగి ఉన్నది. రంగసముద్రం ప్రాజెక్టులో, టేకురు పేట, మైక్రోవాటర్ షెడ్‌లోని చాలామంది రైతులు వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.

ఇక్కడి ప్రాంత రైతులు వర్షాధార పంటలను మాత్రమే సాగుచేసేవారు. నీటి ఎద్దడి సమస్య వల్ల వ్యవసాయం అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదు. వర్షం పడినపుడు ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు ఎండిపోయి, సరైన నీటి సంరక్షణ నిర్మాణాలు లేకపోవడంతో ఆ ప్రాంతంలో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొనేవారు. వేసవి కాలంలో ముఖ్యంగా త్రాగునీటి సమస్య మరియు పశువులకు పశుగ్రాస కొరతతో అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. ఇటువంటి పరిస్థితులలో ఈ ప్రాంతంలో వాటర్ షెడ్ పథకాన్ని అమలు చేశారు. వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యం భూగర్భ జలాలను పెంచడం మరియు వర్షపు నీటిని నిల్వచేసి పంట పొలాలకు మళ్ళించడం. ఈ కార్యక్రమాల్లో భాగంగా, సహజ వనరుల పరిరక్షణ ఇతర పనులను కమిటీ సమావేశంలో రైతులకు వివరించారు. ఈ సమావేశంలో ముసల్‌రెడ్డి ముతాల చెన్రాయుడు, బాలకృష్ణయ్య మరియు ఇతర పొలాల చుట్టూ రైతులు తమ పొలాల దగ్గర చెక్‌డ్యామ్ నిర్మించాలని కోరారు. ఇందులో భాగంగా ముసల్‌రెడ్డి కుంట వాగు దగ్గర చెక్ డ్యామ్ పనులకు అనుమతి పొందారు. కురిసిన వర్షాలకు చెక్ డ్యామ్ పూర్తిగా నిండిపోయింది. చెక్ డ్యామ్ సుమారు 20 మీటర్ల పొడవు మరియు 4 అడుగుల ఎత్తులో ఉంది. వంపులో 250 మీటర్ల నీటి మట్టం ఉంది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణం కారణంగా సుమారు 3,000 క్యూబిక్ మీటర్ల నీటి నిల్వల కారణంగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయి. వర్షపు నీరు వృథా కాకుండా వాటర్‌షెడ్ తరఫున నిర్మించిన చెక్‌డ్యామ్ రైతులకు ఉపయోగపడుతోంది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణం టేకురు పేట గ్రామంలోని రైతులకు వ్యవసాయానికి చిన్న, సన్నకారు రైతులు నీటి పారుదల కింద పంటలు సాగుచేస్తున్నారు.




చెక్‌డ్యామ్‌లోని నీటిని పంటకోత సమయంలో క్లిష్టమైన సమయంలో త్రాగునీటికి మరియు పురుగుల మందు పిచికారి చేయుటకు ఉపయోగిస్తున్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణం కారణంగా చుట్టూ వ్యవసాయ బోర్‌వెల్స్‌లో నీటిమట్టం పెరిగినందుకు వాటర్‌షెడ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రంగసముద్రం ప్రాజెక్టులో గ్రామస్థులందరూ వాట్ షెడ్ రాకతో వారి ఆర్థిక పరిస్థితి మెరుపడింది. వారికి జీవనోపాధులు కూడా మెరుగయ్యాయి.

## దౌల్తాపురంలో రైతులకు అదనపు ఆదాయం కొరకు ఫాంపాండ్ తోడ్పడింది

కర్నూలు జిల్లాలోని పిఎమ్‌కెఎస్‌వై వాటర్‌షెడ్ ప్రాజెక్టులో చిప్పగిరి మండలానికి చెందిన దౌల్తాపురం గ్రామపంచాయితీలో దౌల్తాపురం మైక్రోవాటర్‌షెడ్ ఏర్పాటు చేశారు. ఈ మైక్రోవాటర్ షెడ్ యొక్క మొత్తం భౌగోళిక విస్తీర్ణం 700 హెక్టార్లు ఉంది. ఈ ప్రాంతంలో సగటు వార్షిక వర్షపాతం (5 సంవత్సరాలు) 586 మి.మీ. ప్రస్తుతం ఈ గ్రామంలో 612 జనాభా ఉంది.

దౌల్తాపురం గ్రామం అనంతపురం జిల్లాకు ఆనుకొని తక్కువ వర్షపాతం కలిగి ఉంది. ఈ ప్రాంతంలో శాశ్వత కరువు కనిపిస్తోంటుంది.

ఈ గ్రామానికి ఐడబ్ల్యూఎమ్‌పి ద్వారా వాటర్ షెడ్ కార్యక్రమం మంజూరు చేశారు. సహజ వనరుల యాజమాన్యం పనుల్లో భాగంగా మిషన్లద్వారా ఫారమ్ పాండ్లను తవ్వారు. ఈ గ్రామంలో తక్కువ వర్షపాతం వున్నందున ఫారం పాండులలో గల నీళ్లను రైతుల పొలాలకు మళ్ళించుకొని వ్యవసాయం చేసుకొని తద్వారా మంచి దిగుబడిని సాధిస్తున్నారు. ఈ క్రమంలో మస్తానయ్య అనే రైతు 20×18×3 (పొడవు × వెడల్పు × ఎత్తు) సైజుగల ఫారం పాండును త్రవ్వించాడు. వర్షాకాలంలో తొలకరి వర్షాల వల్ల ఫారమ్ పాండ్‌లోని నీళ్ళతో మస్తానయ్య సాగుకోసం ఉపయోగించుకున్నాడు. అందుబాటులో వున్న నీటితో పంటసాగు చేసాడు. పంట బాగా పెరిగింది. ఈ తరుణంలో 25 క్వింటాళ్ళ పత్తి, యాభై క్వింటాళ్ళ పంట దిగుబడి వచ్చింది అన్ని ఖర్చులు పోగా మస్తానయ్యకు ఒక లక్ష రూపాయల ఆదాయం వచ్చింది. దీనిని చూసి మిగతా రైతులు కూడా తమ తమ పొలాల్లో ఫారంపాండ్లను నిర్మించుకున్నారు. ■

రచయిత: ఝాన్సీ రాణి, ఫ్రీలాన్స్ రచయిత.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

(2వ పేజీ తరువాయి..)

స్వయం సహాయక బృందాలకిచ్చే హామీలేని రుణాలను ఇప్పుడు రెట్టింపు చేసి రూ. 20 లక్షలకు పెంచినట్టు కూడా ప్రధాని ప్రకటించారు. సేవింగ్స్ ఖాతాలతో అప్పు ఖాతాలను అనుసంధానం చేయటానికి కూడా స్పష్టి పలికామన్నారు.



వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమలలో మహిళా స్వయం సహాయక బృందాలకు అపరిమితమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని అన్నారు. స్వయం సహాయక బృందాలు వ్యవసాయాధారిత యూనిట్ల ఏర్పాటుకు చొరవ తీసుకునేలా ఒక నిధి ఏర్పాటు చేశామని, దాన్ని వాడుకోవాలని కోరారు. ఇలాంటి సౌకర్యాలకు సరసమైన ధరలు నిర్ణయించుకొని సభ్యులందరూ వినియోగించుకోవాలని, ఇతరులకు అద్దెకు కూడా ఇచ్చుకోవచ్చునని చెప్పారు.



స్వయం సహాయక బృందాలు ఇప్పుడు రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయవచ్చునని, పప్పుధాన్యాల వంటివి నేరుగా ఇళ్లకు కూడా అందించవచ్చునని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలోనే అమ్మటమా, లేదా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కి తరలించి అందంగా ప్యాక్ చేసి అమ్మటమా అనేది నిర్ణయించుకోవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్ కంపెనీలతో అనుసంధానం కావటం ద్వారా స్వయం సహాయక బృందాలు తమ ఉత్పత్తులను అనేక నగరాలకు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో అందించ వచ్చు అన్నారు.



భారతదేశంలో తయారైన ఆట వస్తువులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, అవసరమైన సాయం చేస్తున్నదని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాలకు చాలా అవకాశాలున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకం మీద అవగాహన పెంచాలనీ, ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని స్వయం సహాయక బృందాలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆన్‌లైన్ సౌకర్యమైన ఈ-మార్కెట్ ప్లేస్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.




అమృత మహోత్సవ్‌తో జాతి నిర్మాణంలో కూడా స్వయం సహాయక బృందాలు అనుసంధానం కావాలని ప్రధాని కోరారు. సేవా స్ఫూర్తితో ఎలా సహకరించగలరో ఆలోచించాలన్నారు. మహిళల పోషకాహారం మీద, కోవిడ్ టీకాల పంపిణీ మీద, పరిశుభ్రత, జల సంరక్షణ లాంటి అంశాల మీద తమ తమ గ్రామాల్లో అవగాహన పెంచాలని సూచించారు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad






Publications Divi...
Ministry of Information and Bro...
Government of India
ISBN: 978-93-5409-10...
REF-ENG-OP-093-202...

ప్రచురణల విభాగం
సమాచార - ప్రసార మంత్రిత్వ శా...

విక్రయ కేంద్రం : రూ. నెం. 204,
సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ,
హైదరాబాద్ - 500 080
ఆన్‌లైన్‌లో కొనుగోలుకు:
www.bharatkosh.gov.in
ఈ-పుస్తకాలు అమెజాన్, గూగుల్ ప్లేలల...
కూడా దొరుకుతాయి.
వెబ్‌సైట్ :
www.publicationsdivisions.nic.in

Price: Rs. 300/-

Printed & Published by Smt. Monideepa Mukherjee, Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of I...
Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kawadiguda, Hyderabad - 500 080. Senior Editor : P. Krishna Vandana, Tel : 040 - 2955...
Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lakdikapool, Hyd-500 004, Ph: 9030260381, 9866607088

Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in